RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



18 ఫిబ్రవరి 2025 మంగళవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:222

# రాబోయే మూడు నెలలు

## అప్రమత్తంగా ఉండాలి:రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** రాష్ట్రంలోని వివిధ ప్రాజెక్టుల కింద సాగవుతున్న పంటలకు ప్రణాళిక ప్రకారం నీటిని విడుదల చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎండలు పెరిగిన కొద్దీ తలెత్తే గడ్డు పరిస్థితులను ముందస్తు అంచనా వేసుకొని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాబోయే మూడు నెలలు అప్రమత్తంగా ఉండాలని నీటి పారుదల శాఖ ఉన్నత అధికారులను అప్రమత్తం చేశారు. అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయికి వెళ్లి పరిస్థితులను పరిశీలించాలని, వాటికి అనుగుణంగా పరిష్కార మార్గాలు అనుసరించాలని ఆదేశించారు. రైతులు ఇబ్బంది పడకుండా, పంటలు ఎండిపోకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు.

రాష్ట్రంలో ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు, పంటలకు సాగు నీటి విడుదలపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్? రెడ్డి సోమవారం కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.

శ్రీశైలం, నాగార్జునసాగర్, ఎస్సారెస్పీతో పాటు ప్రధాన ప్రాజెక్టుల్లో ఉన్న నీటి నిల్వలు, నీటి వినియోగం వివరాలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు.

ప్రస్తుతం ప్రాజెక్టుల్లో ఉన్న నీటిని సమర్థంగా వినియోగించుకోవాలని, సాగు నీటికి తాగునీటికి ఎక్కడా ఇబ్బంది రాకుండా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులను అప్రమత్తం చేశారు. రాబోయే మూడు నెలలు అత్యంత కీలకమని, రాష్ట్రమంతటా అన్ని ప్రాంతాల్లో సాగు తాగు నీరు. విద్యుత్తు డిమాండ్ గణనీయంగా పెరుగుతుందని సీఎం అన్నారు.

ప్రజలకు ఇబ్బంది లేకుండా తాగు నీరు, సాగునీటిని అందించేందుకు జిల్లా కలెక్టర్లు ప్రత్యేక చొరవ చూపాలని సీఎం ఆదేశించారు. వెంటనే సంబంధిత అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసుకొని జిల్లాల వారిగా ప్రణాళికలు తయారు చేసుకోవాలని చెప్పారు.

నాగార్జున సాగర్, ఎస్సారెస్పీ ప్రాజెక్టుల పరిధిలోని ఆయకట్టు పంటలు, నీటి విడుదల పై ఆయా జిల్లాల కలెక్టర్లు సంబంధిత ఇరిగేషన్ ఇంజనీర్ల తో వెంటనే సమీక్ష లు నిర్వహించాలని ఆదేశించారు. ప్రాజెక్టులు, కాల్వలు, ఆయకట్టులో పంటలు, నీటి విడుదల తీరును కలెక్టర్ల స్వయంగా పరిశీలించాలని సూచించారు. నిర్ణీత ఎజెండాను ఖరారు చేసుకొని అన్ని జిల్లాల కలెక్టర్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి, తగిన ఆదేశాలు జారీ చేయాలని ముఖ్యమంత్రి సీఎస్ శాంతికుమారిని ఆదేశించారు.

శ్రీశైలం, నాగార్జునసాగర్ నుంచి కృష్ణజలాలను వినియోగించుకునే విషయంలో అప్రమత్తంగా ఉండాలని సీఎం ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. నిర్ణీత కోటా కంటే ఏపీ ఎక్కువ నీటిని తరలించకుండా అడ్డుకట్ట వేసేందుకు టెలిమెట్రీ విధానమే పరిష్కారమని సీఎం స్పష్టం చేశారు. టెలీమెట్రీ విధానం అమలుకు అయ్యే ఖర్చులో సగం నిధులను చెల్లించేందుకు ఏపీ ప్రభుత్వం ముందుకు రావటం లేదని అధికారులు సీఎం దృష్టికి తీసుకు వచ్చారు.

టెలీ మెట్రీ విధానం అమలుకు అవసరమైన నిధులన్నీ ముందుగా మన ప్రభుత్వమే చెల్లిస్తుందని, వెంటనే టెలీమెట్రీ అమలుకు అవసరమైన చర్యలు చేపట్టాలని వెంటనే కేఆర్ఎంబీకి లేఖ రాయాలని సీఎం ఇరిగేషన్ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాను ఆదేశించారు. నీటి వాటాల పంపిణీ, నీటి వాటాల వినియోగాన్ని లెక్కించే బాధ్యత కేంద్ర జల సంఘంపైనే ఉందని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. నిర్ణీత వాటా కంటే ఏపీ ఎక్కువ నీటిని తరలించకుండా కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని, ఏపీ ఏకపక్షంగా నీటిని తరలించే విషయంపై వెంటనే కేంద్రానికి ఫిర్యాదు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు.

## కొత్త రేషన్ కార్డుల జారీకి వెంటనే ఏర్పాట్లు చేయాలి రేవంత్‌రెడ్డి

వార్తా 2 లో






## అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు

## జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి

### ఎవరి పనులు వారు బాధ్యతగా చేయాలి

### జీహెచ్ఎంసీ వ్యాప్తంగా ప్రజావాణికి 139 అర్జీలు



**నాంపల్లి ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్, ఫిబ్రవరి 17:గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహించరాదని జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కమీషనర్ ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి, సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేశారు.

ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ... టౌన్ ప్లానింగ్ నకు సంబంధించి అక్రమ నిర్మాణాలపై సర్కిళ్లలో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం జరగడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యతారహితంగా ప్రవర్తించడం సరికాదని, ఎవరి పనులు వారు బాధ్యత గా చేయాలన్నారు. నిబంధనల మేరకు అధికారులు పనిచేస్తూ ముందుకు వెళ్లాలని సూచించారు.



టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులుస్పీకింగ్ ఆర్డర్స్ జారీ అయిన తర్వాత వెంటనే అనుసరించాల్సిన తదుపరి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. “నిబంధనల మేరకు అక్రమ నిర్మాణాలు తొలగించడంలో వెనకడుగు వేయరాదని ఆయన స్పష్టం చేసారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, సకాలంలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులకు ఆదేశించారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 57 విన్నపాలు రాగా, అందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించి 25, ట్యాక్స్ సెక్షన్ 12, ఇంజనీరింగ్ మెయింటెనెన్స్, ఫైనాన్స్ విభాగాలకు 3 చొప్పున, యు.బి.డి. ల్యాండ్ అక్విజేషన్ విభాగాలకు2 చొప్పున, శానిటేషన్, యు.సి.డి, ఎలక్ట్రికల్, అడ్మినిస్ట్రేషన్ విభాగాలకు ఒకటి చొప్పున ఫిర్యాదులు అందగా, ఫోన్ ఇన్ ద్వారా 6 ఫిర్యాదులు అందాయని తెలిపారు.

జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 82 అర్జీలు అందాయని, అందులో కూకట్ పల్లి జోన్ లో 29,ఎల్బీనగర్, సికింద్రాబాద్ జోన్ లలో19 చొప్పున, శేరిలింగంపల్లి జోన్ లో 10, చార్మినార్ జోన్ లో 4, ఖైరతాబాద్ జోన్ లో ఒక్క ఫిర్యాదు అందిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు శివ కుమార్ నాయుడు,సీపీ పి శ్రీనివాస్ గీతా రాధిక, పంకజ, సుభద్ర దేవి, వేణుగోపాల్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, యాదగిరి రావు సి ఏం అండ్ హెచ్ ఓ డాక్టర్ పద్మజ , యు.బి.డి డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు, అడిషనల్ సి.సి.పి గంగాధర్, ఎస్టేట్ అధికారి ఉమా ప్రకాష్, డిప్యూటీ సీఈ పనసారెడ్డి,హౌసింగ్ ఈ ఈ లు పీవీ రమణ, రాజేశ్వర్ రావు.వాటర్ వర్క్స్ సాయి రమణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాబలం

**18 ఫిబ్రవరి 2025 మంగళవారం**

# అంగన్వాడీలకు సమ్మె కాలపు ఒప్పంద హామీలు అమలు చేయాలి

ఆళ్లగడ్డ అంగన్వాడీలకు సమ్మె కాలపు ఒప్పంద హామీలు అమలు చేయాలని కోరుతూ అంగన్వాడీలు ధర్నా నిర్వహించారు. జిల్లా నాయకురాలు నిర్మలమ్మ, ఆళ్లగడ్డ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, ఆళ్లగడ్డ సిఐటియు కార్యదర్శి తాళ్ల రమేష్ బాబు ఆధ్వర్యంలో ఐసిడిఎస్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ర్యాలీ నిర్వహించారు. సిడిపిఓ ఆఫీస్ నుంచి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి మానవహారంగా ఏర్పడి నిరసన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి లకు నెలకి కనీస వేతనం రూ. 26,000 ఇవ్వడంతోపాటు గ్రాట్యుటీ సౌకర్యం కల్పించాలన్నారు. రాష్ట్రంలో ఉన్న మొత్తం మినీ సెంటర్ లను మెయిన్ సెంటర్లుగా మార్పు చేస్తూ వెంటనే జీవో ఇవ్వాలన్నారు. హెల్పర్ల ప్రమోషన్లకు నిర్దిష్టమైన గైడ్లైన్స్ రూపొందించి అమలు చేయాలన్నారు. అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. గ్యాస్ గవర్నమెంట్ ఫ్రీగా ఇవ్వాలని, టీఏ,డీఏలు ఇవ్వాలని పెండింగ్ లో ఉన్న ప్రస్తుత బిల్లులన్నీ ఇవ్వాలన్నారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తాళ్ల శ్రీనివాసులు మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, సర్వీసులో ఉండి చనిపోయిన వారికి మట్టి ఖర్చులకు రూ .20 వేలు డబ్బు ఇవ్వాలని, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిడిపిఓ ఆఫీస్ వెనక భాగంలో మీటింగ్ సమయాల్లో టీచర్లను కింద కూర్చోబెట్టకునీడా, కుర్చీలు వేసి కూర్చున్న బెట్టి వారికి గౌరవం ఇవ్వాలన్నారు. అంతేకాకుండా స్టాండర్డ్ గా అరుగులు బండలు వేయించి రేకుల షెడ్డు వేయించి ఫ్యాన్లు సౌకర్యం కల్పిస్తూ మీటింగులు నియమిస్తే బాగుంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాబోయే కాలంలో అంగన్వాడీలకు ఇచ్చిన వాగ్దానాలు నిలబెట్టుకోకుంటే పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఐసిడిఎస్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి నాయకురాలు శైలజ, పెద్దక్క, నరసమ్మ, సుధామణి, భారతి తో పాటు పెద్ద ఎత్తున అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# మతఛాందసానికి బలైన సహజ మేధావి

అభూత కల్పనలకు అలవాటుపడ్డ జనం వాస్తవాల్ని వాస్తవాలుగా స్వీకరించరు. సహజత్వాన్ని సహజత్వంగా అంగీకరించరు. అందులో కూడా వారికేవో అనుమానాలు, భయాలు తలెత్తుతూ ఉంటాయి. మంత్రాలేస్తారనో, చేతబడి చేస్తారనో కొందరిని కొట్టి చంపడం అప్పుడప్పుడు చూస్తుంటాం. మంత్రాలకు చింతకాయలు రాలవని తెలిసి కూడా మంత్ర కళలున్నాయంటే జనం భయపడుతున్నారు. ఈ పరిస్థితి మారాలి. ఇది ఇప్పటి పరిస్థితే కాదు, వందల యేళ్ల నుండి ఈ ధోరణి సమాజంలో ఉంది. ఉదాహరణకు ఖగోళ సిద్ధాంత కర్త, గణిత శాస్త్రజ్ఞుడు అయిన గియార్డనో బ్రూనో (1548 1600) విషయం చూద్దాం. ఆయన బుద్ధికుశలతని, మేధాశక్తిని మతఛాందసవాదులు భరించలేకపోయారు. ఆయనలో సైతాను ప్రవేశించిందని రక్తం చిమ్మకుండా సజీవంగా నిప్పంటించి కాల్చారు. బ్రూనో తండ్రి జియోవన్ని బ్రూనో ఒక సైనికుడు. ఆయన తన కొడుకును విద్యా భ్యాసంకోసం నాప్లస్‌కు పంపాడు. అక్కడ ఆగస్టియన్ మొనస్ట్రీ (సన్యాసుల ఆశ్రమం)లో ఉంటూ బ్రూనో ప్రైవేటుగా విద్యనభ్యసించేవాడు. అక్కడికి దగ్గరలో ఉన్న స్టేడియంలో అప్పుడప్పుడు సాగే ఉపన్యాస కార్యక్రమాలకు వెళుతుండేవాడు. మొనస్ట్రీలో ఈయనకు గియార్డనో క్రిస్‌పో అనే ట్యూటర్ మెటాఫిజిక్స్ బోధిస్తుండేవాడు. ఆ ట్యూటర్ ప్రభావంలో బ్రూనో ఎంతగా పడిపోయాడంటే, తన పేరులోని ‘ఫిలిప్పో’ను వదిలేసి ‘గియార్డనో’ పేరు తగిలించుకున్నాడు. అక్కడ పదిహేడో యేట మొనస్ట్రీలో డొమినికన్ ఆర్డర్‌లో ప్రవేశించాడు. అంటే ప్రభు విశ్వాసకుల్లో ఒకడిగా గుర్తింపు వచ్చిందన్నమాట! శిక్షణ పూర్తి చేసుకుని 1572 నాటికి అంటే తన ఇరవై నాలుగవ యేట మత బోధకుడి (ప్రీస్ట్)గా అయ్యాడు. అప్పటికే అతని అమోఘమైన జ్ఞాపకశక్తి, గణితం మీద పట్టు అందరూ గుర్తించసాగారు. ఓసారి రోమ్ నగరానికి వెళ్లి ఏదో పోప్ పయస్, అలాగే కార్డినల్ రిబిబాల ముందు తన ప్రజ్ఞాపాటవాల్ని ప్రదర్శించి వచ్చాడు. “ఆన్ ద ఆర్క్ ఆఫ్ నోహ్” అనే తన సూత్రీకరణల్ని మత పెద్దలు అంగీకరించారని చెప్పుకున్నాడు. 1576 1592 మధ్య కాలంలో పుస్తకాలు రాస్తూ, కొంత కాలం ఉపన్యాసకుడిగా పని చేస్తూ, దేశ విదేశాల్లో విస్తృతంగా పర్యటించాడు. బ్రూనో ఖగోళ సిద్ధాంత కర్త మాత్రమే కాక, కవి, తత్వవేత్త కూడా కాబట్టి అనేకానేక, విభిన్నమైన రచనలు చేశాడు. వెన్నిస్‌లో ఉన్నప్పుడు ‘కాలపు చిహ్నలు’ ప్రచురించాడు. యూనివర్శిటీ ఆఫ్ జెనీవాలో కొంత కాలం, ఫ్రాన్స్‌లోని పారిస్‌లో కొంత కాలం గడిపాడు. ఫ్రాన్స్ లయాన్‌లో ఉన్నప్పుడు డాక్టరేట్ తీసుకున్నాడు. ఆయన ఉపన్యాసాలకు ఆకర్షితులైన విద్యార్థులు ఆయనే తమకు అధ్యాపకుడిగా కావాలన్నారు. పారిస్‌లో ఓ ముప్పయి ఉపన్యాసాలిచ్చాడు. వాటి వల్ల గొప్ప కీర్తి గడించాడు. ఆయన ఉపన్యాసాలన్నీ క్రైస్తవానికి వ్యతిరేకంగా ఉండడం వల్ల, ఆయన వృత్తి రీత్యా మత బోధకుడన్న విషయం మరుగునపడింది.బ్రూనో పేరు ప్రఖ్యాతుల గూర్చి తెలుసుకున్న రాజు మూడవ హెన్రీ ఒకసారి బ్రూనోను పిలిపించుకుని “నీ తెలివితేటలు సహజమైనవా లేక ఏవైనా మంత్రకళల వల్ల అబ్బినవా?” అని ప్రశ్నించాడు. అందుకు బ్రూనో “తనకు మంత్ర కళలేవీ తెలియవని, తనది సహజమైన మేధస్సేనని” విన్నవించుకున్నాడు. అంతేకాదు, “ఆలోచన ఛాయలు” (1582) పేరుతో పుస్తకం రాసి ఆయనకు అంకితమిచ్చాడు. రాజు మూడవ హెన్రీ సంతోషించి వెంటనే ఉపన్యాసకుడిగా నియమించి, మంచి జీతం ఏర్పాటు చేశాడు. వైజ్ఞానికుడు, తత్వవేత్త, కవి అయిన బ్రూనో ఉపన్యాసకుడిగానే కాదు, రచయితగా కూడా ప్రసిద్ధుడయ్యాడు. ఆ కాలంలోనే ‘జ్ఞాపక కళ’ (1582), ‘వృత్త గీతం’ (1582) వంటి సాహిత్య గ్రంథాలు ప్రకటించాడు. ముఖ్యంగా అవి అనుభవాలకు, జ్ఞాపకాలకు సంబంధించినవి. అదే సంవత్సరం ప్రకటించిన ‘దివిటీ ధారుడు’ హాస్యరస ప్రధానమైన తాత్విక గ్రంథం. ఆ మరుసటి సంవత్సరం రాజు మూడవ హెన్రీ సిఫారసుతో బ్రూనో ఇంగ్లాండు చేరాడు. అక్కడ కవులు ఫిలిఫ్ సిడ్నీ, జాన్. డి వంటి వారి స్నేహం లభించింది. ఆక్స్‌ఫర్డ్‌లో ఉపన్యసించే అవకాశమూ లభించింది. అక్కడ ఒక సంవత్సర కాలంలోనే నాలుగు పుస్తకాలు ప్రచురించ గలిగాడు. అంటే ఆయన మేధో సంపద, రచనా కౌశలంఎంత గొప్పదో బేరీజు వేసుకోవచ్చు. “ఇటాలిన్ డైలాగ్స్” “కారణం: సూత్రీకరణల ఐక్యత” “అనంత విశ్వం: ప్రపంచాలు” వంటివన్నీ వెంట వెంట ప్రచురించాడు. అయితే “ద ఏష్ వెన్స్ డే సప్పర్ మాత్రం చాలా వివాదాస్పదమైంది. విషయం కుండబద్దలు కొట్టినట్టు చెప్పడం వల్ల కొందరు మిత్రులే నొచ్చుకుని ఆయనకు దూరమయ్యారు. క్యాథలిక్ కుట్రదారుల కుట్రల్ని క్వీన్ ఎలిజబెత్ సెక్రటరీకి ‘హెన్రీ షాగెట్’ అనే మారుపేరుతో చేరవేస్తుండేవాడు. అక్టోబర్ 1585 లో లండన్‌లోని ఫ్రెంచ్ రాయబారి కార్యాలయంపై కొందరు దాడి చేశారు. అందులోనే ఉన్న బ్రూనో, ఇక అక్కడ ఉండడం క్షేమకరం కాదని, ఉద్రిక్తమైన రాజకీయ పరిణామాల వల్ల పారిస్‌కు వెళ్లిపోయాడు. తర్వాత జర్మనీకి చేరుకున్నాడు. జర్మనీలో అనుకున్నంతగా మంచి బోధనావకాశాలు రాలేదు గాని, విట్టెన్‌బర్గ్‌లో చిన్న అవకాశం లభించింది. అక్కడ రెండేళ్లు అరిస్టాటిల్ కృషి గురించి బోధించాడు. ప్రాగ్‌లోనూ, ఫ్రాంక్ ఫర్ట్‌లోనూ గడిపాడు. ఆ కాలంలో లాటిన్ పుస్తకాలు వెలువరించాడు. అయితే బ్రూనో నేరుగా లాటిన్‌లో రాయలేదు. ఆయన చెపుతుండగా బిసిలర్ అనే అతను లాటిన్‌లోకి అనువదిస్తూ రాసేవాడు. అలా బ్రూనో ఏ దేశంలోనూ ఉండిపోతే బావుండేది. తిరిగి మళ్లీ ఇటలీకి వెళ్లడం పెద్ద పొరపాటు అయిపోయింది. మతం మత్తులో జోగుతున్న అక్కడ వారికి బ్రూనో అభిప్రాయాలు నచ్చేవి కావు. పాడువాలో కొన్ని నెలల బోధన తర్వాత, వెన్నిస్‌లో హౌస్ ట్యూటర్‌గా చేరాడు. అక్కడ దాని నిర్వాహకుడు బ్రూనో దైవ వ్యతిరేకి అని గ్రహించి, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశాడు. దైవదూషణ కారణం కింది వారు 22 మే 1592న బ్రూనోను అరెస్టు చేసి, రోమ్‌కు పంపారు. అప్పటి నుండి రోమ్‌లో మత న్యాయస్థాన అధికారుల ఆగడాలు ప్రారంభమయ్యాయి. సహజమైన మేధాశక్తి మంత్ర కళల వల్ల వచ్చిందని అనుమానపడడం.. ఆయన చెప్పే వైజ్ఞానిక అంశాల గూర్చి ఆలోచించకుండా, ఆయనలో సైతాను ప్రవేశించిందని ఆ సైతానే క్రైస్తవ మతానికి వ్యతిరేకంగా మాట్లాడుతూ వుందని.. భావించడం ఎంతో విచారించవల్సిన విషయం! ఆ విధంగా ఆయనను సజీవంగా దహనం చేయడం మత కిరాతకుల దారుణ చర్య! వైజ్ఞానిక మేధస్సు ముందు మతం తలదించుకోవాల్సిన పరిస్థితి. వందల యేళ్లు గడిచినా ఇప్పటికీ మతాలు అదే మూర?త్వంతో వ్యవహరిస్తున్నాయి. పునరుద్ధరణ ప్రసక్తే లేదు. బ్రూనో వ్యక్తిత్వ ప్రభావం, ఆయన వైజ్ఞానిక సిద్ధాంతాల ప్రభావం కవులు, రచయితలు, కళాకారులపై విపరీతంగా పడింది. ఆయన సమకాలికులు, ఆయన తర్వాతి తరం వారూ ఆయన త్యాగాన్ని, గొప్పదనాన్ని అక్షరబద్ధం చేస్తూ వచ్చారు. బ్రూనో సజీవ దహనాన్ని నిరసిస్తూ ‘స్విన్ బర్న్, క్రిస్‌లా మిలోజ్, మాక్ హ్యూగ్ మొదలైన కవులంతా గాఢమైన కవిత్వం రాసి ప్రపంచ పాఠకులకు అందించారు. జేమ్స్ జాయ్, బెర్తెల్డ్ బ్రెష్ట్‌బీ ఎస్.జె. పారిస్‌బీ మెర్రిస్ వెస్ట్ మొదలైన వారి రచనల్లో బ్రూనో స్ఫూర్తి కనిపిస్తుంది. “కాస్ మోస్, ఎ స్పేస్ టైం ఒడిస్సీ” (2014) అనే టెలివిజన్ సీరియల్‌లో బ్రూనో పాత్ర చిత్రితమై ఉంది. అలాగే సినిమాలు కూడా వచ్చాయి. బ్రూనో ప్రతిపాదించిన ఖగోళ సిద్ధాంతాలు వృథా కాలేదు. ఆయన ఏ సత్యస్థాపన కోసం త్యాగం చేశాడో, ఆ త్యాగాన్ని ప్రపంచ మానవాళి తమ గుండెల్లో భద్రపరుచుకుంది. బ్రూనో మరణం తర్వాత 270 సంవత్సరాలకు ఇటలీలో పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. క్రైస్తవ మతాధికారుల పెత్తనం చాలా వరకు అంతరించింది. కొత్త ఇటలీ రాజ్యం ఏర్పడింది. బ్రూనో ఎక్కడ సజీవంగా దహనం చేయబడ్డాడో అక్కడే కాంపో డి ఫియోరి కూడలిలో 1889 లో రోమ్ మున్సిపాలిటీ బ్రూనో నిలువెత్తు విగ్రహం ప్రతిష్టాపించింది. ఆ తర్వాత మళ్లీ 119 సంవత్సరాలకు అంటే 2008 లో బెర్లిన్‌లోని పాట్స్ డామర్ ప్లాట్స్ స్టేషన్‌లో తలకిందులుగా కాలిపోయిన బ్రూనో విగ్రహం ప్రతిష్టించారు. తరువాత తరం ఖగోళ శాస్త్రవేత్తలు కూడా ఆయనను గౌరవించుకున్నారు. అంతరిక్షంలో చంద్రునికి ఇరవై రెండు కి.మీ దూరంలో ఉన్న ఒక ఖగోళ పదార్థాన్ని (ఇంపాక్ట్ క్రాటర్) కి ‘గియార్డనో బ్రూనో’ గా నామకరణం చేశారు.

## పన్నుల వసూళ్లలో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలుపుదాము

### జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి ఫిబ్రవరి 17** తెలంగాణ రాష్ట్రంలో మున్సిపాలిటీల ఆస్తి పన్నులలో రాష్ట్ర స్థాయిలో మొదటి వరుస సాధించి,నిలకడగా మొదటి స్థానాన్ని ఉంచేందుకు సహకరిస్తున్న ప్రజా ప్రతినిధులకు, పాత్రికేయ మిత్రులకు, జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ముహమ్మద్ అయాజ్ ధన్యవాదాలు తెలిపారు. సోమవారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో ఆస్తి పన్ను వసూళ్లలో స్వయంగా మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మొహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి చెందిన పన్నుల వసూళ్లలో రాష్ట్రంలో ముందు వరుస స్థానాన్ని నిలకడ ఉంచుతున్నామని ఆయన అన్నారు.జమ్మికుంట మున్సిపాలిటీలో ఇంకా పన్నులు చెల్లించె వారు ఉన్నారని ఈ నెల చివరి వరకు పూర్తిస్థాయిలో పన్నుల వసూళ్లు చేయాలని కమిషనర్ ఆయాజ్ అన్నారు. డిమాండ్ 315.50 లక్షలు, వసులు 258.70 లక్షలు 82% ఈరోజు వరకు వసులు ఆయనవి. మార్చ్ నెల చివరి వరకు వంద శాతం వసులు చేయాలని తెలిపారు.పన్నుల వసూళ్లకు సహకరిస్తున్న తాజా మాజీ మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్, పాలక వర్గానికి,మున్సిపల్ అధికారులకు,మున్సిపల్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, రెవెన్యూ ఇన్ స్పెక్టర్,భాస్కర్, వార్డు ఆఫీసర్లు,వాణి,సి స,బిల్ కలెక్టర్లు పలువురు పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డుల జారీకి వెంటనే ఏర్పాట్లు చేయాలి రేవంత్‌రెడ్డి

**సికింద్రాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల జారీకి వెంటనే ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన అర్జీలు, కుల గణనతో పాటు గ్రామ సభల్లో వచ్చిన దరఖాస్తులు, మీ సేవా కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తులన్నింటినీ పరిశీలించే ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని చెప్పారు.

ఇప్పటికే పలుమార్లు దరఖాస్తులకు అవకాశం ఇచ్చినప్పటికీ, మీ సేవా కేంద్రాల వద్ద రేషన్ కార్డులకు ఎందుకు రద్దీ ఉంటుందని ముఖ్యమంత్రి ఆరా తీశారు. దరఖాస్తు చేసిన కుటుంబాలే మళ్లీ మళ్లీ చేస్తున్నాయని, అందుకే రద్దీ ఉంటుందని అధికారులు వివరణ ఇచ్చారు. వెంటనే కార్డులు జారీ చేస్తే ఈ పరిస్థితి తలెత్తేది కాదని, ఆలస్యం చేయకుండా వెంటనే కొత్త కార్డులు జారీ చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాల్సిందేనని, అయితే ఇప్పటికే కార్డుల కోసం దరఖాస్తు చేసిన కుటుంబాలు మళ్లీ మళ్లీ దరఖాస్తులు చేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి సూచించారు.

రాష్ట్రంలో పలు జిల్లాల్లో ఎన్నికల నియమావళి అమలులో ఉందని, నియమావళి అమలులో లేని జిల్లాల్లో ముందుగా కార్డులను జారీ చేయాలని చెప్పారు. కోడ్ ముగిసిన తర్వాత అన్ని జిల్లాల్లో కొత్త కార్డులు ఇవ్వాలని సూచించారు. కొత్త కార్డులకు సంబంధించి పౌర సరఫరాల విభాగం తయారు చేసిన పలు డిజైన్లను ముఖ్యమంత్రిఈ సందర్భంగా పరిశీలించారు.

ఈ సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తో పాటు ఆ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సింగరేణి ఉన్నతికి అహర్నిశలు కృషి చేసే వాళ్లకే కంపెనీలో చోటు

-పదేళ్ల కోసం భవిష్యత్ ప్రణాళికలు సిద్ధం చేయాలి

-ముఖాముఖి సమీక్షలో

సీఎండీ ఎన్.బలరామ్ స్పష్టీకరణ







**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఫిబ్రవరి 17:**సింగరేణి కాలరీస్ సుస్థిర భవిష్యత్తే ప్రతీ ఒక్క అధికారి, ఉద్యోగికి ప్రథమ కర్తవ్యం కావాలని ఇందుకోసం అందరూ తమకు కేటాయించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాల్సిందేనని.. అలసత్వం ప్రదర్శించే వాళ్లకు కంపెనీలో స్థానం ఉండదని సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ స్పష్టం చేశారు. పోటీ మార్కెట్లో నిలదొక్కుకోవడానికి వీలుగా సంస్థ భవిష్యత్ కోసం వచ్చే పదేళ్లకు అవసరమైన ప్రణాళికలను ప్రతీ విభాగం అధిపతులు సిద్ధం చేయాలని ఆదేశించారు. సింగరేణిలో పని చేస్తున్న అందరికీ కంపెనీ అభివృద్ధికి మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని పునరుద్ఘాటించారు.

సింగరేణి వ్యాప్తంగా ఉన్న 11 ఏరియాల జీఎంలు, 39 గనులకు సంబంధించిన ప్రాజెక్టు అధికారులు, ఏజెంట్లతో తొలిసారిగా సింగరేణి భవన్ లో సోమవారం ఒక్కొక్క ఏరియా జీఎంతో ముఖాముఖి సమీక్ష నిర్వహించారు. ఇందులో ఆయా ఏరియాలకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలు.. ఇప్పటి వరకు సాధించిన పురోగతిని తెలుసుకొని.. రానున్న 43 రోజుల్లో మిగిలిన లక్ష్యాలను ప్రణాళికాబద్ధంగా సాధించాలని ఆదేశించారు. రోజుకు 2.6 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా జరగాలన్నారు. అలాగే 17 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలని స్పష్టం చేశారు. బొగ్గు ఉత్పత్తిలో రక్షణ, నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని, అదే సమయంలో రవాణా విషయంలోనూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బొగ్గు రవాణా సాఫీగా జరిగేలా రైల్వే, వినియోగదారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ ఉండాలన్నారు. నూతన గనుల విషయంలో అపరిష్కృతంగా ఉన్న భూ సేకరణ, పర్యావరణ అనుమతులపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సంబంధిత కార్పోరేట్ జీఎంలకు ఆదేశాలు జారీ చేశారు.

ఇటీవల తాను బెల్లంపల్లి, రామగుండం రీజియన్లలోని 20 గనుల్లో చేపట్టిన పర్యటనలో కార్మికుల నుంచి తెలుసుకున్న సమస్యలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. క్షేత్ర స్థాయిలో పరిష్కారం చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల్లో నైపుణ్యాల పెంపుదల, గనుల్లో మ్యాన్ రైడింగ్ వ్యవస్థలను అందుబాటులోకి తీసుకురావడం, మౌలిక సదుపాయాల కల్పన తదితర అన్ని అంశాలను వీలైనంత త్వరగా పరిష్కరించాలన్నారు.

సంస్థ నిర్దేశించుకున్న ఉత్పత్తి లక్ష్యాల సాధనకు కార్పోరేట్ జీఎంలు తోడ్పాటు అందించాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఉత్పత్తి, ఉత్పాదకత, రక్షణ, నాణ్యత పెంపుదలతోపాటు, భూ గర్భ గనులకు సంబంధించి టబ్బులను అందుబాటులో ఉంచేలా చూడటం, ప్రాసెస్డ్ ఓవర్ బర్డెన్ నిల్వలను ఉంచుకోవడం, మానవ వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడం, గైర్హాజరీలను నివారించేలా కౌన్సిలింగ్ నిర్వహించడం తదితర అన్ని చర్యలను చేపట్టడం ద్వారా ఉత్పత్తికి దోహదపడవచ్చన్నారు.

ప్రతీ ఉద్యోగి, అధికారి ఒక జట్టుగా పనిచేస్తూ సంస్థ ను అగ్రస్థానంలో నిలబెట్టాలన్నారు. ఉద్యోగులు, అధికారులు ప్రతీ ఒక్కరూ రోజుకు 8 గంటల పాటు కచ్చితంగా పనిచేస్తూ బాధ్యతలు నిర్వర్తించాల్సిందేనని స్పష్టం చేశారు. మస్టర్ పడి బయటకు వెళ్లే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రతీ ఉద్యోగి విధులకు సకాలంలో వచ్చేలా చూడాలని, గ్రేస్ టైమ్ వరకు మస్టర్ నమోదుకు అనుమతించొద్దన్నారు. సంస్థ అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ పనిచేస్తున్నామా? లేదా అన్నది ఆత్మ పరిశీలన చేసుకోవాలని స్పష్టం చేశారు.

సమావేశంలో డైరెక్టర్లు డి.సత్యనారాయణ(ఈ అండ్ ఎం),ఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్), కె.వేంకటేశ్వర్లు ( పీ అండ్ పీ), అడ్వైజర్(ఫారెస్ట్రీ) మోహన్ పర్గేన్, జీఎం(కో ఆర్డినేషన్) ఎస్ డీ ఎం. సుభానీ, జీఎం(సీపీపీ) మనోహర్, జీఎం(మార్కెటింగ్) డి.రవి ప్రసాద్, అన్ని ఏరియాల జీఎంలు, ప్రాజెక్టు అధికారులు, ఏజెంట్లు పాల్గొన్నారు.

# ఉక్రెయిన్ మారణహోమానికి మూడేళ్లు

24 ఫిబ్రవరి 2022న ప్రారంభమైన ఉక్రెయిన్‌పై రష్యా దాడులు పూర్తి యుద్ధంగా మారి మూడేళ్లు దాటుతున్న వేళ, ఈ యుద్ధ మారణహోమానికి ముగింపే కనిపించడం లేదు. గత 15 మాసాలుగా జరిగిన ఇజ్రాయిల్-పాలస్తీనా యుద్ధం కాల్పుల విరమణ, యుద్ధ ముగింపుకు అంగీకారం కుదరడం హర్షదాయకం. ఉక్రెయిన్- రష్యా యుద్ధంలో ఇరు పక్షాలకు చెందిన లక్షల మంది సైనికులు, సాధారణ పౌరులు ప్రాణాలు కోల్పోగా, మిలియన్ల కొద్దీ గాయపడడం, పది మిలియన్లకు పైగా ఉక్రెనియన్లు నిర్వాసితులుగా మారడంతో శరణార్థి శిబిరాల్లో అమానవీయ దుస్థితుల్లో బలవంతంగా ఊపిరి పీల్చుకుంటున్నారు. వివిధ అంచనాల ప్రకారం ఇప్పటి వరకు లక్ష వరకు ఉక్రెనియన్ బలగాలు చనిపోగా, 4 లక్షలకు పైగా గాయపడ్డారు. అదే విధంగా కనీసం 1.5 లక్షల రష్యా బలగాలు ప్రాణాలను కోల్పోయారని తెలుస్తున్నది. రష్యా ఆక్రమించిన భూభాగాన్ని వెనక్కి తీసుకోవడానికి ఉక్రెయిన్, ఉక్రెయిన్‌ను ఆక్రమించాలని రష్యా తమ తమ పోరాటాలను ఉధృతంగా చేస్తున్నాయి. నేడు డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత యుద్ధ అంతానికి ప్రయత్నాలు చేస్తామని ప్రకటించడం చూస్తున్నాం. 1700ల్లో రష్యా సామ్రాజ్య పాలనలో ఉన్న ఉక్రెయిన్ 1917లో రష్యా ఉద్యమంతోరష్యా సామ్రాజ్య పాలన నుంచి విముక్తమై 1922లో సోవియట్ యూనియన్‌లో భాగమై పోయింది.1930ల్లో మిలియన్ల ఉక్రెయిన్లకు కరువుకాటకాలతో ప్రాణాలను కూడా కోల్పోవడం జరిగింది. 1991లో సోవియట్ యూనియన్ విచ్ఛిన్నం కావడంతో ఉక్రెయిన్ స్వతంత్ర దేశంగా నిలబడింది. రష్యాలోని మెజారిటీ ప్రజలే కాకుండా పుతిన్ లాంటి నాయకులు కూడా ఉక్రెయిన్ తమ దేశంలో భాగమే అని భావించడంతో రెండు దేశాల మధ్య విభేదాలు రోజు రోజుకు పెరగడం, చివరకు 24 ఫిబ్రవరి 2022న రష్యా పూర్తి స్థాయి దాడి చేయడంతో యుద్ధం అనివార్యం అయ్యింది. 2019లో ఉక్రెయిన్ అధ్యక్షుడిగా ఎన్నిక కావడంతో పాటు అమెరికా, యూరోప్ దేశాల సహకారంతో యుద్ధం మారణహోమంగా మారింది. రష్యా పక్షాన చైనా, ఇరాన్, ఉత్తర కొరియాలు నిలవడంతో నువ్వా నేనా అనే రీతిలో మారణహోమం కొనసాగుతున్నది. నేడు ఉక్రెయిన్-రష్యా యుద్ధం కాల్పుల విరమణ లేదా ముగింపుకు రావాలంటే ఇరు పక్షాలను ఒక టేబుల్‌పై చర్చలకు కూర్చోబెట్టాల్సి ఉంది. ఇది చాలా కష్టసాధ్యమని ప్రస్తుత పరిస్థితులు స్పష్టం చేస్తున్నాయి. ఈ యుద్ధానికి చరమగీతం పాడడానికి నాలుగు మార్గాలు కనిపిస్తున్నట్లు విశ్లేషిస్తున్నారు. వీటిలో యుద్ధం దీర్ఘకాలం కొనసాగడం, యుద్ధ తీవ్రత తగ్గడం, యూఎస్ యూరోప్‌ల సహకారంతో ఉక్రెయిన్ గెలవడం, లేదా రష్యా గెలుపు బాటన నిలవడం లాంటి పరిష్కార మార్గాలు కనిపిస్తున్నాయి. డొనాల్డ్ ట్రంప్ కూడా యుద్ధ ముగింపును కోరుతున్నప్పటికీ రష్యా ఆధిపత్యాన్ని అంగీకరించడం అసాధ్యమే. యూఎస్, యూరోప్‌ల మిలటరీ, ఆర్థిక సహకారంతో మాత్రమే ఉక్రెయిన్ పై చేయి సాధించగలదు.కాల్పుల విరమణ లేదా యుద్ధ విరమణ చర్చలకు ఉక్రెయిన్ అంగీకరిస్తున్నప్పటికీ ఈ ప్రతిపాదనలను రష్యా వ్యతిరేకిస్తున్నది. ఎవరు పట్టు వారిది. యుద్ధ భూమిలోపోతున్న ప్రాణాలు ఇరువురివి. ఇరు దేశాలు పౌర సంక్షోభాలను ఎదుర్కొంటున్నాయి. దౌత్య పరమైన ప్రతిపాదనలు ఆదిలోనే తుంచబడుతున్నాయి. జెలెన్‌స్కీ, పుతిన్‌లు మంకుపట్టు పట్టుకొని మారణహోమం చూస్తున్నారు. మరణాల లెక్కలను సవరించుకుంటున్నారు. ఆకలి కేకలను మించి యుద్ధ మోతలు మోగిస్తున్నారు. రష్యా గెలుపు పశ్చిమ దేశాలకు ఓటమితో సమానం.ఉక్రెయిన్ గెలుపు రష్యా-చైనాలకు తల వంపులు అవుతున్నది. యుద్ధం దీర్ఘకాలం కొనసాగితే మారణహోమ మరుభూమి తప్ప అభివృద్ధి ఆనందాలు కనిపించవు. యుద్ధం కొనసాగితే ఇరు దేశాల ప్రజలే కాకుండా ప్రపంచవ్యాప్త 840 కోట్ల ప్రజలు దాని దుష్ప్రభావ వేడికి ప్రభావితం అయ్యారు, అవుతూనే ఉంటారు. గాజా మారణోమ అంతానికి మార్గం దొరికినట్లు, రష్యా దండయాత్రకు కూడా ఓ పరిష్కారం సత్వరమే దొరకాలని కోరుకుందాం.

# సాంప్రదాయ రీతిలో వెంకన్న బ్రహ్మోత్సవాలు

శ్రీనివాస మంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఫిబ్రవరి 17వ తేదీ సాయంత్రం అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమై, ఫిబ్రవరి 18 నుండి 26వ తేదీ వరకు జరగనున్నాయి. ఉదయం 8 నుండి 9 గంటల వరకు, రాత్రి 7 నుండి 8 గంటల వరకు వాహనసేవలు నిర్వహిస్తారు. ఆలయ స్థలపురాణం ప్రకారం శ్రీనివాసుడు పద్మావతిని నారాయణవనంలో పరిణయం చేసుకున్న తర్వాత వెంకటేశ్వర స్వామి పద్మావతి సమేతుడై తిరుమల కొండకు బయలుదేరగా.. శాస్త్ర ప్రకారం పెళ్లయిన దంపతులు ఆరు నెలల వరకు కొండ ఎక్క కూడదని పుణ్యక్షేత్రాలకు కూడా వెళ్ళకూడదని అగస్త్య మహర్షి చెప్పారట. దీంతో స్వామివారు దేవేరితో కలిసి అగస్త్య ఆశ్రమంలోనే 6నెలలపాటు విడిది చేశారట. ఆరునెలల తర్వాత తిరుమల కొండకు పయనమైన స్వామివారు భక్తులకు రెండు వరాలను ప్రసరించారని పురాణాల కథనం. ఇక్కడ వేంకటేశ్వరుని ఆలయం చాల పెద్దది. విశాలమైనది. శ్రీ వారి ప్రధాన మూర్తి తిరుమలలో ఉన్న దాని కంటే పెద్దది. తిరుమలలో జరిగే అన్ని పూజాదికాలు ఇక్కడ కూడా జరుగుతాయి. ఇక్కడ భక్తుల తాకిడి అంతగా లేనందున ప్రశాంతంగా దర్శనం చేసు కోవచ్చు. శ్రీ వారి మెట్టు ఇక్కడికి దగ్గరే. అక్కడి నుండే తిరుమల కొండ పైకి మెట్లదారి ఉంది. ఇది చాలా దగ్గర దారి. తిరుపతి అలిపిరి నుండే ఉండే మెట్ల దారి కంటే ఇది చాలా దగ్గర. సుమారు గంట లోపలే తిరుమల కొండ పైకి వెళ్లవచ్చు.

ఫిబ్రవరి 17వ తేదీ సోమ వారం సాయంత్రం సేనాపతి ఉత్సవం అంకురార్పణ జరిగి, ఫిబ్రవరి 18వ తేదీ ఉదయం ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. ఫిబ్రవరి 18న ధ్వజారో శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలకు ఫిబ్రవరి 18న ఉదయం 8.15 నుండి 8.40 గంటల మధ్య మీన లగ్నంలో ధ్వజారోహణం జరుగనుంది. అంతకుముందు తిరుచ్చి ఉత్సవం నిర్వహిస్తారు. రాత్రి 7 నుండి 8 గంటల వరకు పెద్దశేష వాహనసేవ జరుగనుంది. 19న ఉదయం చిన శేష వాహనం, సాయంత్రం హంస వాహనంబీ 20న సింహ వాహనం, ముత్యపు పందిరి వాహనంబీ 21న కల్ప వృక్ష వాహనం, సర్వభూపాల వాహనం, 22న పల్లకీలో మోహినీ అవతారోత్సవం, సాయంత్రం గరుడ వాహనంబీ 23న హనుమద్ వాహనం, సాలకట్ల వసంతోత్సవం, సాయంత్రం గజ వాహనంబీ 24న ఉదయం సూర్య ప్రభ వాహనం, సాయంత్రం చంద్ర ప్రభ వాహనంబీ 25న ఉదయం రథోత్సవం, సాయంత్రం అశ్వ వాహనంబీ 26న ఉదయం పల్లకీ ఉత్సవం, తిరుచ్చి ఉత్సవం, అవభృతం, చక్ర స్నానం, సాయంత్రం తిరుచ్చి ఉత్సవం, ధ్వజావరోహణం నిర్వహించ నున్నారు. ప్రతి రోజు ఉదయం 8 నుంచి 9 గంటల వరకు, రాత్రి 7 నుంచి 8 గంటల వరకు వాహన సేవలు జరుగుతాయి.

# తెలంగాణ బిల్లు పూర్వాపరాలు

2014 ఫిబ్రవరి 18వ తేదీ. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టిన రోజు. హోం మంత్రి సుశీల్ కుమార్ షిండే ఈ బిల్లును లోక్‌సభలో ప్రవేశ పెట్ట బోతున్నారని ఉదయాన్నే ఎంపీలకు, మీడియాకు స్పష్టమైన అవగాహన ఉంది. ఆ రోజు ఉదయం 10 గంటల నుంచే పార్లమెంటు ఆవరణ ఉత్కంఠ భరితంగా మారింది.

తెలంగాణ ఏర్పాటు అంశం క్షణ క్షణానికి టెన్షన్ పెంచుతోంది. నిముష నిమిషానికీ ఆందోళన అధికం అవుతోంది. ఊహించని ఒక మలుపు తిరుగుతోంది. తెలంగాణ ప్రాంత ఎంపీలు ఆ రోజు తాడో పేడో తేల్చుకోవాలని, ఎలాగైనా తెలంగాణను సాధించుకోవాలన్న పట్టుదలతో ఉన్నారు. ఈ బిల్లు ఆమోదం పొందకుండా ఎలాగైనా అడ్డుకుంటామని ఆంధ్రా ప్రాంతానికి చెందిన ఎంపీలంతా అప్పటికే పలు వేదికల ద్వారా ప్రకటించు కున్నారు. ఉత్కంఠ వాతావరణంలో ఉదయం 11 గంటలకు సభ ప్రారంభమైంది. కేంద్ర మంత్రులుగా ఉన్న చిరంజీవి, పురంధేశ్వరి, కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డిలతో పాటు ఎంపీలు కనుమూరి బాపిరాజు, హర్షకుమార్ తదితరులు స్పీకర్ పోడియం వద్దకు వెళ్ళి తమ నిరసన తెలిపారు. తప్పని స్థితిలో స్పీకర్ మీరాకుమార్ సభను 12 గంటలకు వాయిదా వేశారు. ఈలోగా ప్రతిపక్ష నేత సుష్మా స్వరాజ్‌తో కేంద్ర మంత్రి కావూరు సాంబశివరావు చర్చలు జరిపారు. అప్పటికే తెలంగాణ బిల్లుకు బీజేపీ పలు సవరణలను ప్రతిపాదించింది. అయితే, అవి రాజకీయ లబ్ధి కోసం చేసిన సవరణలని, వాటిని పరిగణనలోకి తీసుకోవాల్సిన పనిలేదని హోం శాఖ సహాయ మంత్రి ఆర్పీ సింగ్ విలేకరులతో అన్నారు. తెలంగాణ బిల్లు నిలిచి పోతుందనే భావన అప్పటికి ప్రబలమవుతోంది. ఎందుకంటే కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని యుపీఏ 2 ప్రభుత్వానికి అవే ఆఖరి పార్లమెంటు సమావేశాలు. ఆ సమావేశాలు మరో మూడు రోజుల్లో ముగిసి పోనున్నాయి. లోక్‌సభ లోను, ఆ తర్వాత రాజ్యసభ లోనూ తెలంగాణ బిల్లు ఆమోదం పొందాల్సి ఉంది. తెలంగాణ బిల్లును సభలో ప్రవేశపెట్టాలంటే.. నిబంధనల ప్రకారం దాని కంటే ముందు ఆంధ్రా ఎంపీలు ప్రభుత్వంపై ఇచ్చిన అవిశ్వాస తీర్మానాన్ని స్పీకర్ పరిష్కరించాల్సి ఉంటుంది. తెలంగాణ విషయంలో అప్పటి వరకూ ప్రభుత్వం వ్యవహరించిన తీరు, ఆ రోజు సభలో జరుగుతున్న పరిణామాలను గమనించిన లాల్ కృష్ణ అద్వానీ బీజేపీ పార్లమెంటరీ పార్టీ కార్యాలయం లోనే ఉండి పోయారు. ఆరోజు సభ వాతావరణాన్ని బట్టి తెలంగాణ బిల్లు ఆమోదం పొందదని అద్వానీ భావించారని అందరూ అనుకున్నారు. 15వ లోక్‌సభకు అవే చివరి సమావేశాలు, అవీ మూడు రోజుల్లో ముగిసి పోనున్న సమయంలో రాష్ట్ర విభజన వంటి బిల్లుల్ని లోక్‌సభ ఆమోదించదని అద్వానీ అభిప్రాయ పడడం అత్యంత సహజం. అయితే తనను కలిసిన తెలంగాణ కాంగ్రెస్ ఎంపీల విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన సుష్మా స్వరాజ్ 'ఎవరేమనుకున్నా సరే.. నేను తెలంగాణకు మద్దతు ఇస్తాను' అని ఆమె హామీ ఇచ్చారు. అయితే, 'మీ కమల్‌నాథ్ (పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి) అటూ.. ఇటూగా ఉన్నారు. చూసుకోండి' అని ఆమె ఎంపీ లకు తెలిపిన సందర్భంలో.. జైపాల్ రెడ్డిని వెంటబెట్టుకుని వారు స్పీకర్ కార్యాలయానికి వెళ్లగా, అక్కడికి సుష్మా స్వరాజ్‌ను కూడా పిలిపించారు. తెలంగాణ ఏర్పాటుపై మీకు చిత్తశు ద్ధి లేదంటే మీకు చిత్తశుద్ధి లేదంటూ ఇరువర్గాలు పరస్పరం ఆరోపించు కున్నాయి. సుష్మా స్వరాజ్ మాత్రం . 'మీరు బిల్లు పెట్టండి. మేం సహకరిస్తాం' అని స్పష్టంగా చెప్పారు. దీంతో జైపాల్ రెడ్డి స్పందిస్తూ.. స్పీకర్ స్థానానికి ముందు భాగంలో ఎంపీలు నిలబడి ఆందోళనలు చేస్తుంటే తెలంగాణ బిల్లును ఎలా ఆమోదిస్తారు? (నిబంధనలు అంగీకరిస్తాయా?) అని అడిగారు. ఎందుకంటే.. తెలంగాణ బిల్లు ఆమోదానికి సభలో మూడింట రెండు వంతుల మెజార్టీ అవసరం. దీనికి ఓటింగ్ కూడా జరపాల్సి ఉంటుంది. సెక్రటరీ జనరల్ నిబంధనలు వివరిస్తూ..367 %-%3 నిబంధన ప్రకారం డివిజన్ లేకుండా "హెడ్ కౌంట్"తో బిల్లును ఆమోదించ వచ్చని చెప్పగా స్పీకర్ పాత రికార్డులను పరిశీలించారు. సభకు నిరాటంకంగా అంతరాయాలు కలుగుతున్నప్పుడు, అధికార, ప్రతిపక్ష పార్టీలు అంగీకరిస్తే హెడ్ కౌంట్ (ఎంపీలను నిలబెట్టి, లెక్కించడం) సరిపోతుందని తేల్చి చెప్పారు. దీంతో సుష్మా స్వరాజ్ నిర్ణయం కీలకమైంది. ఆమె అంగీకరిస్తేనే స్పీకర్ మీరాకుమార్ హెడ్ కౌంట్ పద్ధతికి ఒప్పుకునే అవకాశం ఉంది. సుష్మా స్వరాజ్ దానికి అంగీకరించారు. 'మీరు బిల్లు పెట్టండి. నేను లేచి నిలబడి మాట్లాడతాను. తర్వాత హోం మంత్రిని ఒక్కొక్క క్లాజు చదువుకుంటూ వెళ్లమనండి. అలాగే ఓటింగ్ కూడా పెట్టండి' అని సూచించారు. దీనికి అంతా అంగీకరించారు". నిజానికి అప్పటికి బీజేపీలో తెలంగాణ ఏర్పాటును అంతర్గతంగా వ్యతిరేకిస్తున్న వర్గం కూడా ఉంది. అయితే, నిజానికి బిల్లును పెట్టడానికంటే ముందే సోనియాగాంధీ... ప్రధాని మన్మోహన్ నివాసంలో అద్వానీ, సుష్మా స్వరాజ్‌లను లంచ్‌కు పిలిచి, తెలంగాణకు సహకరించాలని కోరారు. సుష్మా స్వరాజ్ పలుమార్లు పార్లమెంటు లోపల, బయట తెలంగాణకు మద్దతు ఇస్తామని హామీలు ఇచ్చారు. ఆ హామీలకు కట్టుబడి ఉండాలని, మాట తప్పకూడదన్న ఒకే ఒక విచక్షణతో తెలంగాణ బిల్లు లోక్‌సభలో ఆమోదం పొందడంలో ఆమె కీలకపాత్ర పోషించారు. లోక్‌సభలో తెలంగాణ బిల్లుపై చర్చ సందర్భంగా ప్రతిపక్ష నాయకురాలి హోదాలో సుష్మా స్వరాజ్ ప్రసంగించగా, కాంగ్రెస్ పార్టీ తరపున జైపాల్ రెడ్డి ప్రసంగించారు.

బిల్లును ప్రవేశపెట్టిన హోం మంత్రి సుశీల్ కుమార్ షిండేతో కలిపి చర్చలో ప్రసంగించింది మొత్తం ముగ్గురు మాత్రమే కావడం గమనార్హం. బిల్లుపై ఓటింగ్ జరిగేప్పుడు హెడ్ కౌంట్ పద్ధతిని పాటించాలని స్పీకరే నిర్ణయం తీసుకున్నారని, దాన్ని తాము అంగీకరించామని బిల్లు ఆమోదం పొందిన తర్వాత పార్లమెంటు భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో సుష్మా స్వరాజ్ వివరించారు.

అలా ఈ క్రమంలో 2014, ఫిబ్రవరి 18న తెలంగాణ ఏర్పాటు బిల్లుకు భారతీయ జనతా పార్టీ మద్దతుతో లోకసభలో, ఫిబ్రవరి 20న రాజ్యసభ ఆమోదం పొందింది. తెలంగాణ బిల్లు ఆమోదం కోసం సంపూర్ణ మద్దతును ఇస్తామని హామీ ఇచ్చి, ఆచరించి ఆమోదం పొందింప చేసినందుకే సుష్మా స్వరాజ్ ను తెలంగాణ చిన్నమ్మగా తెలంగాణ ప్రజలు చిరకాలం గుర్తుంచు కుంటారు.

## అదానీపై అమెరికా దర్యాప్తు లేనట్టే!

అదానీ గ్రూపు కంపెనీ గ్రీన్ ఎనర్జీలో అక్రమంగా 3 బిలియన్ డాలర్లకు పైగా రుణాలు, బాండ్లను సేకరించిందని గత ఏడాది నవంబరులో వచ్చిన ఆరోపణలు తీవ్ర సంచలనం కలిగించిన సంగతి తెలిసిందే. సౌర విద్యుత్ కాంట్రాక్టుల కోసం ఆంధ్రా, ఒడిశా, తమిళనాడు, చత్తీస్‌గఢ్, జమ్మూకశ్మీర్ రాష్ట్రాల అధికారులకు అదానీ గ్రీన్ ఎనర్జీ సంస్థ రూ. 2100 కోట్లు లంచాలుగా ఇచ్చిందని ఈ అక్రమాలను గత ఏడాది నవంబరులో జో బైడెన్ అధ్యక్షుడుగా ఉన్నప్పుడు అమెరికా న్యాయశాఖ గుర్తించింది. న్యూయార్క్ ఫెడరల్ ప్రాసిక్యూటర్లు ఈమేరకు అభియోగాలు మోపడంతో గౌతమ్ అదానీ, ఆయన బంధువు సాగర్ అదానీ, మరో ఏడుగురిపై కేసులు కూడా నమోదయ్యాయి. ఈ వ్యవహారంలో అమెరికాలోని ఫారెన్ కరెప్ట్ ప్రాక్టీసెస్ యాక్ట్ (ఎఫ్‌సిపిఎ) ఉల్లంఘన జరిగినట్టు అమెరికా ఏజెన్సీలు ప్రకటించాయి. ఈ ఆరోపణలు రుజువైతే అదానీ గ్రూపులోని సంబంధిత నిందితులు శిక్షను అనుభవించాల్సి ఉంటుం ది. కానీ డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టాక ఏ చట్టం కింద అదానీని ప్రాసిక్యూట్ చేయాల్సి ఉందో ఆ చట్టం అమలునే డొనాల్డ్ ట్రంప్ నిలిపివేశారు. దీని వెనుక ట్రంప్‌తో మోడీకి ఉన్న మైత్రి కారణం కావచ్చని ఆరోపణలు కూడా వస్తున్నాయి. సరిగ్గా ప్రధాని మోడీ అమెరికా పర్యటనకు బయలుదేరే ముందే ఈ పరిణామాలు చోటు చేసుకోవడం మరిన్ని అనుమానాలకు దారితీస్తోంది. ట్రంప్‌తో భేటీ సందర్భంగా అదానీ వ్యవహారం ప్రస్తావనకు వచ్చిందా? అన్న ప్రశ్నకు భారత ప్రధాని నరేంద్ర మోడీ ఇలాంటి వ్యక్తిగత స్థాయి అంశాలు చర్చించబోరని కూడా సమాధానం ఇచ్చారు. 'భారత్ ఓ ప్రజాస్వామ్య దేశం, వసుధైక కుటుంబం అనేది మా సంస్కృతి. ప్రపంచం మొత్తం మా కుటుంబం అనుకొంటాం. ప్రతి భారతీయుడిని మా వాడిగానే భావిస్తాం. ఇద్దరు దేశాధినేతలు ఎప్పుడూ వ్యక్తిగత స్థాయి అంశాలను చర్చించరు' అని అదానీ వ్యవహారంపై ఎటూ తేల్చకుండా తెలివిగా దాట వేశారు. దీనిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్, ప్రధాని తన స్నేహితుడిని కాపాడుకుంటున్నారని ఆరోపించారు. మిత్రుడి జేబు నింపడం మోడీకి జాతి నిర్మాణం అవుతుంది. అప్పుడు లంచాలు ఇవ్వడం, జాతి సంపదను దోచుకోవడం, వ్యక్తిగత అంశాలుగా మారిపోతాయి' అని రాహుల్ ఎద్దేవా చేయడం ఈ సందర్భంగా గమనార్హం. మరోవైపు అదానీ స్కామ్ జో బైడెన్ అధికారంలో ఉన్నప్పుడు బయటపడింది కాబట్టి, జో బైడెన్ పాలనంటే ఎప్పుడూ అగ్గిమీద గుగ్గిలం అయ్యే ట్రంప్ ఈ వ్యవహారాన్ని పక్కనపెట్టే అవకాశం ఉంది. మరోవైపు అదానీపై జో బైడెన్ కార్యవర్గ వైఖరిని తప్పుపడుతూ ఆరుగురు చట్టసభ్యులు అటార్నీ జనరల్ పామ్‌బోండీకి లేఖలు రాయడం చర్చనీయాంశంగా మారింది. ఇవన్నీ గమనిస్తుంటే అదానీ గ్రూపు ఒక విధంగా దోషత్వం నుంచి పునీతులైనట్టు కనిపిస్తోంది. ఇక చట్టాల సంగతి ఎలా ఉన్నా పాలకుడు మనవాడైతే ఆ చట్టాలు చట్టుబండలుగా మారతాయనడానికి అదానీ వ్యవహారం ఒక ఉదాహరణ. దీనికి సాక్షంగా అమెరికాలో విదేశీ అవినీతి కార్యకలాపాల చట్టం (ఎఫ్‌సిపిఎ 1977) అమలును నిలిపివేయడం చెప్పుకోదగిన అంశం. ఇక భారత ప్రభుత్వం కూడా అదానీపై వల్లమాలిన అవ్యాజ ప్రేమను ఒలకబోస్తోంది. అదానీకి చెందిన సౌరవిద్యుత్ ప్రాజెక్టుకోసం సరిహద్దు భద్రతా నిబంధనలనే మార్చి వేసింది. భారతపాకిస్థాన్ సరిహద్దుకు కేవలం కిలోమీటరు దూరంలో ఉన్న గుజరాత్‌లోని ఖావ్‌డాలో అదానీ సౌరవిద్యుత్ ఉత్పత్తి ప్లాంటునే 2020 లో ప్రధాని మోడీ ఆవిష్కరించడం మరో విశేషం. రక్షణ శాఖ నిబంధనల ప్రకారం దేశసరిహద్దు నుంచి 10 కిలోమీటర్ల పరిధిలో భారీ ప్రాజెక్టులు, నిర్మాణాలు, రోడ్లు నిర్మించరాదు. కానీ అదానీ ప్రాజెక్టు విషయంలో ఈ నిబంధనలన్నీ అటకెక్కిపోయాయి. అదానీపై గతంలో కూడా స్టాక్ మార్కెట్‌ను మోసం చేసి, విదేశాల్లో నెలకొల్పిన డొల్లకంపెనీల ద్వారా తన డబ్బుతో తన షేర్లే కొని వాటి విలువను కృత్రిమంగా పెంచారని, ఆ విధంగా కుబేరుడయ్యారని అదానీ వ్యవహారంపై హిండెన్‌బర్గ్ బయటపెట్టింది. ఈ నివేదిక వెలువడిన వెంటనే అదానీ గ్రూపు షేర్ల విలువ రూ. 19.2 లక్షల కోట్ల నుంచి రూ. 6.8 లక్షల కోట్లకు పడిపోయింది. ఆమేరకు మదుపర్లు భారీగా నష్టపోయినా మార్కెట్ పర్యవేక్షక సంస్థ సెబి అదానీ గ్రూపు ఎలాంటి తప్పు చేయలేదని కితాబిచ్చింది. దీంతో సెబి నిర్ధారణను సుప్రీం కోర్టు ధ్రువపర్చడంతో అదానీ నిర్దోషిగా బయటపడ్డారు. ప్రధాని నరేంద్ర మోడీతో అదానీకి చాలా సన్నిహితం కొనసాగుతుండడం అదానీ వ్యవహారాలకు శ్రీరామరక్ష అన్న ఆరోపణలు బలంగా ఉంటున్నాయి. నరేంద్ర మోడీ మొట్టమొదటిసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేసిన తరువాత అదానీ విమానంలోనే తిరిగి గుజరాత్ వెళ్లారని బలమైన ఆరోపణలు ఉన్నాయి. అంతేకాదు మోడీ స్వయంగా సిఫారసు చేసి శ్రీలంక, బంగ్లాదేశ్‌ల్లో అదానీకి మేలు కలిగించే ప్రయోజనాలు కల్పించారని కూడా కథనాలు వెలువడ్డాయి. అదానీ బొగ్గు స్కామ్‌ను కొన్ని నెలల క్రితం ప్రముఖ బిజినెస్ డైలీ ఫైనాన్షియల్ టైమ్స్ సంచలన వార్తా కథనం బయటపెట్టింది. ఇండోనేషియా నుంచి తక్కువ క్యాలరీలు కలిగిన నాసిరకం బొగ్గును కొనుగోలు చేసి ఎక్కువ క్యాలరీలు కలిగిన బొగ్గుగా నమ్మించి తమిళనాడు జనరేషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ (టాన్‌జెడ్‌కో)కి అమ్మచూపడం ఈ బొగ్గుస్కామ్ అసలు బండారం. దీనిలో అదానీ సంస్థ మధ్యవర్తులకు 300 కోట్ల డాలర్లు ముట్టచెప్పినట్టు ఫైనాన్సియల్ టైమ్స్ ధ్రువీకరించింది. ఇలా ఎన్ని బయటపడినా అదానీకి ఏ దోషాలు అంటకపోవడం, కడిగిన ముత్యంలా బయటపడడం కేంద్రంలోని పెద్దల అండదండలే కారణం అన్న వ్యాఖ్యలు వస్తున్నాయి.

## మార్చిలో జనసేన వర్సెస్ వైసీపీ

విజయవాడ, ఫిబ్రవరి 17, మార్చి సమీపిస్తోంది.. మరో 10 రోజుల వ్యవధి మాత్రమే ఉంది. మార్చి 12న వైసీపీ ఆవిర్భావ దినోత్సవం జరగనుంది. అదే సమయంలో జనసేన ప్లీనరీ సైతం జరగనుంది. దీంతో అంతటా పొలిటికల్ హీట్ ఉంటుంది ఈ నెలలో. ఇప్పుడిప్పుడే వేసవి ప్రారంభమైంది. రాజకీయ వేడి కూడా ఉంది. ఇటువంటి తరుణంలో రెండు పార్టీలకు సంబంధించి కీలక కార్యక్రమాలు మార్చిలోనే ఉండడం విశేషం. దీంతో పోటా పూర్తిగా ప్రకటనలు ఉండనున్నాయి. అదే సమయంలో రాజకీయ విమర్శలు, వ్యూహాలు సైతం కొనసాగనున్నాయి. దీంతో మార్చిలో పొలిటికల్ హైట్ అండ్ సన్ వాతావరణం క్రియేట్ అయ్యే పరిస్థితి కనిపిస్తోంది. అధికార, విపక్షాలకు సంబంధించి ఒకే రోజు కార్యక్రమాల నిర్వహణ ఉండడంతో తప్పకుండా రాజకీయ అంశాలు, సంచలనాలు ఉండనున్నాయి.జనసేన ప్లీనరీని మార్చి 12 నుంచి మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించాలని ఆ పార్టీ నిర్ణయించింది. పిఠాపురంలో ప్లీనరీ నిర్వహిస్తుండడంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం కావడంతో ఏర్పాట్లు ఘనంగా చేస్తున్నారు. లక్షలాదిమంది తరలి వస్తారని అంచనా వేస్తున్నారు. సుదీర్ఘ నిరీక్షణ తర్వాత జనసేనకు ఈ ఎన్నికల్లో మంచి విజయం దక్కింది. కూటమి ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉంది జనసేన. అందుకే ఈ ప్లీనరీ జనసేనకు ప్రత్యేకం. ఇదే వేదికగా జనసేన సంచలన నిర్ణయాలు తీసుకునే అవకాశం కనిపిస్తోంది. అటు రాజకీయంగా కొన్ని రకాల నిర్ణయాలు ప్రకటించే అవకాశం ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది.అయితే ఇదివరకు ఎన్నడూ లేని గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటోంది వైయస్సార్ కాంగ్రెస్పార్టీ. 2012 మార్చి 12న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించింది. పుష్కర కాలం దాటి 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటుంది ఆ పార్టీ. అయితే తొలి ఆరేళ్లు బలమైన ప్రతిపక్షంగా ఉంది వైయస్సార్ కాంగ్రెస్. గత ఐదు సంవత్సరాలుగా అధికారపక్షంగా ఉండేది. అయితే ఈ ఎన్నికల్లో ఘోర పరాజయంతో ఆ పార్టీ పరిస్థితి మారింది. ఇప్పటివరకు ఒక లెక్క.. మొన్నటి ఎన్నికల తర్వాత మరో లెక్క అన్నట్టు ఉంది ఆ పార్టీ పరిస్థితి. చావో రేవో తేల్చుకోవాల్సిన సమయం ఇది. అందుకే అధినేత జగన్మోహన్ రెడ్డి దూకుడుగా అడుగులు వేస్తున్నారు. ఈ ఆవిర్భావ దినోత్సవం నాడు ఆయన కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశాలు ఉన్నాయి.ఉగాది నుంచి ప్రజల్లోకి వెళ్లాలని భావిస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. అదే సమయంలో పార్టీకి చెందిన కీలక నేతలు రాజీనామాలు ప్రకటిస్తున్నారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీలోని సీనియర్లతో పాటు తటస్థ నేతలు వైసిపి వైపు వస్తున్నారు. ఈ క్రమంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం నాడు కీలక నిర్ణయాలు వెల్లడిస్తారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# టెక్నాలజీ సాయంతో గంజాయి పట్టివేత

నెల్లూరు, ఫిబ్రవరి 17, నెల్లూరు గంజాయి రవాణాకు స్టాక్ పాయింట్‌గా మారిందన్న ఆరోపణలు ఇటీవల ఎక్కువయ్యాయి. ఒరిస్సాతోపాటు ఏపీలోని విశాఖ ప్రాంతాల నుంచి తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు నిత్యం గంజాయి అక్రమ రవాణా జరుగుతూనే ఉంది. తరచూ హైవేపై పోలీసుల తనిఖీల్లో విలువల కొద్దీ పట్టుబడుతున్న గంజాయి నిల్వలే అందుకు నిదర్శనం. గంజాయి రవాణా స్టార్టింగ్ పాయింట్ నుంచి డెలివరీ పాయింట్ వరకు నేరుగా ఒకేసారి సరఫరా చేయడం సాధ్యం కాదు. ఎందుకంటే నిత్యం వాటిపై నిఘా ఉండడం. విశాఖ నుంచి నేరుగా ఒక్కసారిగా తమిళనాడు లేదా కర్ణాటక లకు తరలించడం సాధ్యం కాకపోవడంతో నెల్లూరును స్టాక్ పాయింట్‌గా ఏర్పాటు చేసుకుని ఇక్కడి నుంచి అనువైన రోజున ఇతర రాష్ట్రాలకు తరలిస్తోంది గంజాయి మాఫియా. ఈ క్రమంలోనే పక్కా సమాచారం పోలీసులకు అందింది. ఇటీవల నెల్లూరు నగరంలో గంజాయి వాడకం ఎక్కువ కావడంతో నిత్యం ఏదో ఒకచోట అల్లర్లు, ఘర్షణలు, హత్యలకు కూడా దారి తీసిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఇందులో భయానకరమైన విషయం ఏంటంటే ఇటీవల కాలంలో విద్యార్థులు కూడా గంజాయి బానిసలుగా మారుతున్నారు. నెల్లూరు పోలీసులు నిర్వహించిన సెర్చ్ ఆపరేషన్‌లో గంజాయి సేకరిస్తున్నది అధిక సంఖ్యలో విద్యార్థులుగా గుర్తించి పోలీసులే షాక్ అయ్యారు. నిత్యం నిఘా ఉంచిన గంజాయి విక్రయాలు ఎక్కడ జరుగుతున్నాయి. ఎక్కడినుంచి కొనుగోలు చేస్తున్నారు. గంజాయి సేవించడం అనేది ఎక్కడ జరుగుతుంది అన్న విషయంలో పోలీసులు చాలా రోజులుగా సమాచారం రాబట్ట లేకపోయారు. తాజాగా నెల్లూరు నగరంలోని మూతపడ్డ ట్రస్ట్ హాస్పిటల్ ఆవరణలో స్మైలింగ్ సహా గంజాయి సేవించే వారు అధికంగా వస్తూ పోతున్నట్లు గుర్తించారు. నేరుగా అక్కడకు పోలీసులు వెళ్లాలంటే దాడులకు తెగబడే అవకాశం ఉంది. అలాగని ఫార్మర్లను పంపిన కూడా ప్రమాదం. కాబట్టి అక్కడ గంజాయి జాడ నిర్ధారించుకునేందుకు నెల్లూరు పోలీసులు టెక్నాలజీని ఉపయోగించారు. డ్రోన్ల సాయంతో ఆ పరిసరాలన్నీ వీడియో రికార్డ్ చేసి అక్కడ అనుమానిత వ్యక్తులు వస్తూపోతుండడం అలాగే గంజాయి సేవిస్తున్న విషయాన్ని నిర్ధారించుకున్నాక పోలీసులు ఒక్కసారిగా రైడ్ నిర్వహించారు. గంజాయి విక్రయాలకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. ఇందులో ఒకడు.. సజ్జా సాయి. ఆటోడ్రైవర్‌గా ఉన్న సాయి నెల్లూరులో గంజాయి పెడలర్ గా వ్యవహరిస్తున్నాడు. అజీజ్ అనే మరో వ్యక్తి ఒరిస్సా నుంచి భారీగా గంజాయి తీసుకొచ్చి విక్రయిస్తున్నట్లు పోలీసులు విచారణలో తేల్చారు. ఇక తోసిఫ్ అనే వ్యక్తి ఈ ఇద్దరి నుంచి తీసుకుని గంజాయి అమ్ముకుంటున్న వ్యక్తిగా గుర్తించారు. పోలీసులు జరిపిన దాడుల్లో ముగ్గురి నుంచి భారీగా గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అంతేకాదు నిత్యం గంజాయి సేవిస్తున్న వారిలో ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు ఉన్నట్టు గుర్తించారు. వారందరికీ తల్లిదండ్రుల సమావేశంలో కౌన్సిలింగ్ ఇవ్వాలని పోలీసులు నిర్ణయం తీసుకున్నారు. మిగిలిన వారిపై ఎవరెవరు అక్కడికి వచ్చి గంజాయి కొనుగోలు చేస్తున్నారో వారందరిపై కేసులు నమోదు చేసేందుకు సిద్ధమవుతున్నారు నెల్లూరు పోలీసులు

# షర్మిల దెబ్బకు కాంగ్రెస్ క్లీన్ బౌల్డ్

విజయవాడ, ఫిబ్రవరి 17, సహజంగా అధికారపార్టీపై ప్రజల్లో వ్యతిరేకత ఉంటుంది. ప్రతిపక్షపార్టీలను ఎవరూ పట్టించుకోరు. అధికారంలో లేని వారిని విమర్శించి కూడా ప్రయోజనం లేదు. ఎందుకంటే వారు పవర్ లో లేరు కాబట్టి విమర్శలు చేసినా వారు చేసేది శూన్యమే. కానీ విచిత్రంగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల కూటమి ప్రభుత్వం పట్ల సాఫ్ట్ కార్నర్ గా ఉండటం ఇప్పుడు పార్టీలో చర్చనీయాంశమైంది. ఇలా అయితే ఉన్ననాలుగు ఓట్లు కూడా వచ్చే అవకాశం లేదని సొంత పార్టీ నేతలే అంటున్నారు. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత రఘువీరారెడ్డి, సాకే శైలజానాథ్, గిడుగు రుద్రరాజు వంటి వారు నాటి అధికార పార్టీనే లక్ష్యంగా చేసుకుని పోరాడిన విషయాన్ని కాంగ్రెస్ పార్టీ నేతలే గుర్తు చేస్తున్నారు.. కానీ వైఎస్ షర్మిల పీసీసీ చీఫ్ అయిన నాటి నుంచి తన సోదరుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ ను మాత్రమే లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేయడాన్ని తప్పుపడుతున్నారు. జగన్ పై ఎన్ని విమర్శలు చేసినా ఇప్పుడు ప్రయోజనం లేదు. ఎందుకంటే జగన్ అధికారంలో లేరు. ఆయనను విమర్శించినా జనం పెద్దగా పట్టించుకోరు. ఆయన చేతుల్లో ఏమీ లేదు. మొన్నటి ఎన్నికల్లో దారుణంగా ఓటమి పాలయి తన ఇంటికే పరిమితయ్యారు. అలాంటి జగన్ పై రోజూ విమర్శలు చేయడం వల్ల ఏం ప్రయోజనం చెల్లీ అంటూ నేతలు ప్రశ్నిస్తున్నారు. వచ్చే ఎన్నికలకు ఇంకా సమయం ఉంది. ఎన్నికల సమయంలో విమర్శలు చేసినా అర్థముంది. కానీ ఇప్పుడు జగన్ పై చేసే విమర్శలకు, ఆరోపణలకు విలువలేదన్న విషయం షర్మిలమ్మకు తెలియదా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కానీ అవకాశమొచ్చినప్పుడల్లా జగన్ ను వైఎస్ షర్మిల విమర్శించడాన్ని ప్రజలు కూడా పార్టీ పరంగా చూడటం లేదు. ఇది వ్యక్తిగత ద్వేషంతోనే విమర్శలు చేస్తున్నారన్నది బలంగా ముద్రపడిపోయింది. జగన్ గత ఎన్నికలలో ఓటమి పాలయింది తన వల్లనే అనుకునే భ్రమలో షర్మిల ఉందని, దాని నుంచి బయటకు వస్తేనే కొంత పార్టీతో పాటు ఆమెకు కూడా ప్రయోజనం అని నెట్టింట ప్రశ్నిస్తున్నారు. చచ్చిన పామును ఇంకా ఎంతకొట్టినా ప్రయోజనం ఏముంటుందని వారు అంటున్నారు. రాష్ట్ర విభజన తర్వాత కాంగ్రెస్ కు ఏపీలో ఒక్క శాతం ఓటు కూడా పెరగలేదు. ఎందరు పీసీసీ చీఫ్ లుగా మారినా కాంగ్రెస్ ను జనం ఆదరించలేదు. ఒక్క సీటును కూడా కాంగ్రెస్ పార్టీ గత మూడు ఎన్నికల్లో గెలుచుకోలేకపోయింది. పైగా వైఎస్ షర్మిల మిగిలిన పీసీసీ చీఫ్ లకు భిన్నంగా అధికార పార్టీ పట్ల మెతక వైఖరి తగదని సూచిస్తున్నారు. కూటమి ప్రభుత్వాన్ని విమర్శించకపోగా, ప్రతపక్ష పార్టీపై చిందులు తొక్కినందున కాంగ్రెస్ తో పాటు కూటమి పార్టీలకు కూడా నష్టమేనని, అది జగన్ కు లాభిస్తుందన్న విశ్లేషణలు కూడా వెలువడుతున్నాయి. కానీ షర్మిల మాత్రం తన తీరును మార్చుకోవడం లేదు. మీడియా సమావేశం పెట్టినా, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినా అది జగన్ కు వ్యతిరేకంగానే ఉండటంతో పరోక్షంగా వైసీపీకి షర్మిల మేలు చేస్తున్నారన్న కామెంట్స్ కూడా వినిపిస్తున్నాయి. చంద్రబాబు ప్రభుత్వం మెతక వైఖరిని ప్రదర్శించినంత మాత్రాన ఓట్లు పెరుగుతాయా? చెప్పు చెల్లీ అని కాంగ్రెస్ నేతలే ప్రశ్నిస్తున్నారు. మరి షర్మిలమ్మ దీనికి సమాధానం ఏంచెబుతారో చూడాలి.

# ఆచితూచి వ్యవహరిస్తున్న కాపులు

కాకినాడ, ఫిబ్రవరి 17 జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఇప్పుడిప్పుడే పదవిలో కుదురుకుంటున్నారు. ఆయన డిప్యూటీ ముఖ్యమంత్రి బాధ్యతలను చేపట్టి ఎనిమిది నెలలు మాత్రమే అవుతుంది. గత కొన్ని నెలల నుంచి ఆయన తనకు అప్పగించిన గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖల పై ఎక్కువ ఫోకస్ పెట్టారు. ఈ శాఖను ప్రక్షాళన చేయడం మొదలు పెట్టారు. ఉన్నతాధికారుల నుంచి కిందిస్థాయి వరకూ భారీ మార్పులు చేసి, బదిలీలు చేసి కొంత మంచి అధికారులను నియమించారు. ఈ శాఖ ద్వారా ప్రజలకు మరింత, మెరుగైన సేవలు చేయాలన్న లక్ష్యంతో పవన్ కల్యాణ్ ఏరి కోరి గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖను అడిగి తీసుకున్నారు. ప్రజలకు ఏదో చేయాలన్న తపన ఆయన ప్రతి అడుగులో కనిపిస్తుంది. గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖకు న్యాయం చేయాలన్న తపనతో ముందుకు వెళుతున్నారు. ఆయన మరేదీపెద్దగా పట్టించుకోవడం లేదు. కేవలం లడ్డూ వివాదంపై తలదూర్చడం మినహా మిగిలిన రాష్ట్ర రాజకీయాల్లో ఆయన పెద్దగా జోక్యం చేసుకోవడం లేదు. అలాగే నిధుల కోసం ఢిల్లీకి పరుగులు తీయడం, కేంద్ర మంత్రులను కలవడం వంటి వాటికి దూరంగా ఉన్నారు. హంగూ ఆర్భాటాలను ప్రదర్శించడం లేదు. కేవలం తన కార్యాలయం, పార్టీ ఆఫీసు అంత వరకే పవన్ కల్యాణ్ పరిమితమయ్యారు. ఆ ఒక్కటీ తప్ప మరే ఆలోచనను ఆయన చేయడం లేదు. ఆయన లక్ష్యం ఒక్కటే. తాను తీసుకున్న శాఖకు హండ్రెడ్ పర్సెంట్ న్యాయం చేయాలన్నదే. కానీ ఇది కొంత క్యాడర్‌కు, ఆయన పార్టీ జనసేన, కూటమి పార్టీ గెలుపునకు అద్భుతమైన విజయాన్ని అందించడంలో కీలకమైన కాపు సామాజికవర్గంలో మాత్రం కొంత అసంతృప్తి కనిపిస్తుంది. అసహనమూ బయలుదేరిందంటున్నారు. ఆయన వద్దకు వెళ్లిన కొందరు మాత్రమే వ్యక్తిగతంగా ప్రయోజనం, లబ్ది పొందుతున్నా రు కానీ, కాపు సామాజికవర్గం గురించి పవన్ కల్యాణ్ పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్నికల్లో విజయం అందించిన కాపు సామాజికవర్గానికి ఏదో ఒక ప్రయోజనం చేకూరుస్తారని పవన్ కల్యాణ్ పై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు కాపులు. ముఖ్యమంత్రి కాకపోయినా ఉప ముఖ్యమంత్రి అయినా పెద్దగా రెస్పాన్స్ లేదు. ఎనిమిది నెలలు దాటుతున్నా... అయితే కాపు సామాజికవర్గం నుంచి కూడా ఈ విషయంలో పెద్దగా ఎవరూ బయటపడలేదు. అందరూ మౌనంగానే ఉన్నారు. ఎనిమిది నెలలయినా తమ గురించి, తమ కమ్యునిటీ గురించి పట్టించుకోవడం లేదన్న కొంత అసంతృప్తి అయితే ఉభయగోదావరి జిల్లాల్లో కనిపిస్తుంది. గత ఎన్నికల్లో తూర్పు, పశ్చిమ గోదావరి ఉమ్మడి జిల్లాల్లో కూటమి పార్టీలు క్లీన్ స్వీప్ చేశాయి. ఆ జిల్లాలపై కూడా ప్రత్యేకంగా పవన్ కల్యాణ్ ఫోకస్ పెట్టింది లేదు. పర్యటించింది కూడా తక్కువే. మంత్రి వర్గ సమావేశాల్లోనూ తమ కమ్యునిటీ ప్రయోజనాల గురించి ప్రస్తావించిన సందర్భం లేకపోవడం వారిని ఒకరకంగా ఇబ్బంది పెడుతుంది. ప్రస్తుతానికి వారు సైలెంట్ గా ఉన్నప్పటికీ, కొద్దికాలమైన తర్వాత అయినా తమను గురించి పట్టించుకుంటారన్న ఆశతో ఉన్నారు. మరి పవన్ ఏం చేస్తారో అన్నది వేచిచూడాల్సిందే.

# యాదాద్రిలో మహాకుంభాభిషేకం ఏర్పాట్లపై అధికారుల సమీక్ష

**యాదాద్రిప్రజాబలం ప్రతినిధి:** శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఈనెల 19వ తేదీ నుండి 23వ తేదీ వరకు జరిగే మహాకుంభాభిషేకం ఏర్పాట్లను అధికారులతో ఎండోమెంట్ కమిషనర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.. ఆలయంలో జరిగే పనులపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి ఎక్కడినుండి ఎక్కడ వరకు భక్తులను అనుమతించాలి మహా కుంభాభిషేకం సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయడమే కాకుండా కొండపైకి వచ్చే వాహనాలను కూడా నియంత్రించేందుకు దేశ నలుమూలల నుండి చాలామంది భక్తులు యాదాద్రి రానున్నమని అంతేకాకుండా ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులతో సమీక్ష సమావేశంలో మాట్లాడం జరిగింది. సూర్యాపేట జిల్లా కేంద్రము శివారులో.. “పెద్దగట్టు లింగమంతుల స్వామి” జాతర సందర్భంగా.. స్వామి వారిని దర్శించుకుని.. ప్రత్యేక పూజలు చేశారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. ఈ సందర్భంగా.. మంత్రి ఉత్తమ్ కు.. ఆలయ అర్చకులు, అధికారులు స్వామివారికి ఘన స్వాగతం పలికారు. లింగమంతుల జాతరకు ప్రభుత్వం 5 కోట్ల రూపాయలు కేటాయించిందని.. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేసామన్నారు. రాష్ట్రం, రైతులు అంతా సుభిక్షంగా ఉండాలని

# చింతమనేని చిరాకులేల...

ఏలూరు, ఫిబ్రవరి 17, దెందులూరు టీడీపీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఫైర్ బ్రాండ్ లీడర్. ఎప్పుడూ ఏదో ఒక వివాదంలో ఉంటారు. ఆయన వివాదంలో లేకపోతేనే ఆశ్చర్యపోవాలి. అధికారంలో ఉన్నా లేకపోయినా చింతమనేని రూటే వేరు. తనపై అటెన్షన్ ఉండాలని చింతమనేని ఆకాంక్షిస్తారని భావించాలి. అందుకే తరచూ వివాదాలే రాజకీయంగా ఆయన ఎదుగుదలకు అడ్డంకిగా మారాయన్న కామెంట్స్ సొంత పార్టీ నుంచి వినపడుతున్నాయి. చింతమనేని ప్రభాకర్ సీనియర్ రాజకీయ నాయకుడు. 2019 ఎన్నికల్లో చింతమనే ప్రభాకర్ దెందులూరు నుంచి ఓటమి పాలయ్యారు. ఆయనపై వైసీపీ ప్రభుత్వం అనేక కేసులు నమోదు చేసింది. జైలుకు కూడా వెళ్లి వచ్చారు నేతలకు దిశానిర్దేశం నాడు పార్టీని ఇబ్బందుల్లో... 2014 ఎన్నికల్లో గెలిచిన తర్వాత అప్పటి ఎమ్మార్వో వనజాక్షిని బెదిరించిన వైనం చింతమనేని ప్రభాకర్ ను రాజకీయంగా ఇబ్బందులపాలు చేసింది. అంతేకాదు పార్టీ ప్రతిష్టను కూడా దిగజార్చింది. అయినా తగ్గేదేలే అన్నట్లు ఆయన తీరు ఉంటుంది. చింతమనేని ప్రభాకర్ నిత్యం ప్రజల్లో ఉంటారు. అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తూ కొంత మంచిపేరు తెచ్చుకుంటారు. కానీ ఆ మంచి పేరు వివాదాలతోనే తనకు తానే చెరిపేసుకుంటున్నారు. తెలుగుదేశం పార్టీని మాత్రమే నమ్ముకున్న చింతమనేని 2019 ఎన్నికల్లో జనసేన అధినేత పవన్ కల్యాణ్ పై కూడా హాట్ కామెంట్స్ చేసి ఒకవర్గానికి దూరమయ్యారన్న వ్యాఖ్యలు పార్టీలో ఇప్పటికీ వినిపిస్తున్నాయ. మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి సీనియర్ నేతగా ఉన్న ప్పటికీ ఆయనకు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినా పెద్దగా పదవులు దక్కలేదు. 2009, 2014లో వరసగా దెందులూరు నియోజకవర్గం నుంచి గెలిచిన చింతమనేని ప్రభాకర్ 2019 ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. అయినా పార్టీ కోసం జెండా వదలలేదు. కార్యకర్తలకు అండగా నిలబడటంలో ముందున్నారు. అనేక కేసులు తనపై నమోదవుతున్నా చింతమనేని ప్రభాకర్ బెదరలేదు. భయపడలేదు. అలాగే అధికార పార్టీకి తలవంచే నైజం కాదు. అదే చింతమనేని ప్రభాకర్ లో ప్లస్ పాయింట్ అని తెలుగు తమ్ముళ్లు అంటారు? తాజాగా మరో వివాదం... తాజాగా మరో వివాదం ఆయన తన నెత్తిమీదకు తెచ్చుకున్నారు. ఒక వివాహ కార్యక్రమానికి హాజరైన చింతమనేని ప్రభాకర్ తనకారుకు అడ్డంగా నిలిపారని స్వయంగా తానే దిగి డ్రైవర్ ను దుర్భాషలాడిన వీడియో సామాజికమాధ్యమాల్లో వైరల్ గా మారింది. ఆ వాహనం మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరిది కావడంతోనే అసలు సమస్య. దీంతో పార్టీ అధినేత చంద్రబాబును కలసి జరిగిన ఘటనపై ఆయన వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వల్లభనేని వంశీ తర్వాత కొడాలి నాని కూడా జైలుకు వెళతారని వ్యాఖ్యానించారు. ఆ తర్వాత మరికొందరు నేతలు జైలుకు వెళతారన్న చింతమనేని అబ్బయ్య చౌదరి సాఫ్ట్ వేర్ కాదని, హార్డ్ వేర్ అని అన్నారు. మొత్తం మీద మరోసారి చింతమనేని వివాదానికి కేరాఫ్ అడ్రస్ గా మారడంతో పార్టీ నేతలు కూడా కొంత ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా చింతమనేనికి క్లాస్ పీకినట్లు తెలిసింది.

# లోకేష్ కోసం పవన్ తగ్గుతున్నారా...



విజయవాడ, ఫిబ్రవరి 17, ఎం గా ఉంటే ఏ రేంజ్ పరిపాలన అందిస్తాడో అని అందరూ మాట్లాడుకున్నారు. కేవలం గ్రామా పంచాయితీలను అభివృద్ధి చేయడమే కాదు, రాష్ట్రము లో ఏ సమస్య ఎదురైనా పవన్ కళ్యాణ్ తన గళాన్ని వినిపిస్తూ అధికార యంత్రాంగాన్ని పరుగులు తీయించాడు. దీంతో తెలుగు దేశం పార్టీ క్యాడర్ లో, లీడర్స్ లో కాస్త అభద్రతా భావం కలిగింది. ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి గా పవన్ కళ్యాణ పాలన ఏ స్థాయిలో ఉందో మనమంతా చూస్తూనే ఉన్నాము. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల సమయంలోనే ఆయన పాలనలో గ్రామా పంచాయితీలు 70 సంవత్సరాలుగా చూడని అద్భుతమైన పురోగతిని చూసింది. పవన్ కళ్యాణ్ లాంటి లీడర్ అధికారం లో ఉంటే ఇలాంటి అద్భుతాలే జరిగతాయని ప్రజలు మాట్లాడుకున్నారు,ఆయన ఇమేజ్ జనాల్లో విపరీతంగా పెరిగిపోయింది. డిప్యూటీ సీఎం గా ఉంటేనే ఇన్ని చేస్తున్నాడంటే, ఇక సీఎం గా ఉంటే ఏ రేంజ్ పరిపాలన అందిస్తాడో అని అందరూ మాట్లాడుకున్నారు. కేవలం గ్రామా పంచాయితీలను అభివృద్ధి చేయడమే కాదు, రాష్ట్రము లో ఏ సమస్య ఎదురైనా పవన్ కళ్యాణ్ తన గళాన్ని వినిపిస్తూ అధికార యంత్రాంగాన్ని పరుగులు తీయించాడు. దీంతో తెలుగు దేశం పార్టీ క్యాడర్ లో, లీడర్స్ లో కాస్త అభద్రతా భావం కలిగింది. క్రేజ్ మొత్తం కూటమి లో పవన్ కళ్యాణ్ కి మాత్రమే దక్కుతుంది, నారా లోకేష్ ని అసలు ఎవ్వరూ పట్టించుకోవడం లేదు, తండ్రి చాటు బిడ్డగానే ఆయన మిగిలిపోయేలా ఉన్నాడు అంటూ టీడీపీ మీడియా పెద్ద ఎత్తున ప్రచారం చేసింది. దీంతో టీడీపీ క్యాడర్, టీడీపీ ఎమ్మెల్యే లు నారా లోకేష్ ని డిప్యూటీ సీఎం చేయాలనే డిమాండ్ బాగా పెరిగింది. సోషల్ మీడియా లో అటు టీడీపీ అభిమానుల మధ్య, ఇటు జనసేన అభిమానుల మధ్య ఈ అంశంపై పెద్ద ఎత్తున గొడవలు కూడా జరిగాయి. నారా లోకేష్ ని డిప్యూటీ సీఎం చేయడంలో మాకు ఎలాంటి అభ్యంతరం లేదు, కానీ పవన్ కళ్యాణ్ ని మాత్రం సీఎం చేయాలి అనే డిమాండ్ ని తెర మీదకు తీసుకొచ్చారు. ఈ అంశం ఇరు పార్టీల అదిష్టానాల వరకు వెళ్లడంతో వెంటనే స్పందించి ఫుల్ స్టాప్ పెట్టారు. పవన్ కళ్యాణ్ అయితే రిపబ్లిక్ డే రోజున అభిమానులు ఓర్పు వహించాలి అంటూ పెద్ద లేఖనే రాసుకొచ్చాడు. ఆరోజు నుండి వరుసగా 15 రోజుల పాటు పవన్ కళ్యాణ్ అజ్ఞాతంలోకి వెళ్ళిపోయాడు. మళ్ళీ చాలా కాలం తర్వాత ఇప్పుడు మళ్ళీ ప్రభుత్వ కార్యక్రమాలతో బిజీ అయ్యాడు. ఈ 15 రోజులు ఎందుకు ఆయన అంత మౌనం వహించాడు?, నిజంగా ఆరోగ్యం బాగాలేక కనిపించలేదా, లేదా లోకేష్ ని హైలైట్ చేయడానికి, ఈయన లౌ ప్రొఫైల్ ఇక నుండి మైంటైన్ చేయాలనీ ఫిక్స్ అయ్యాడా? అనే సందేహాలు అభిమానుల్లో తలెత్తుతున్నాయి. నిన్న జరిగిన మ్యూజికల్ నైట్ లో పవన్ కళ్యాణ్ నారాలోకేష్ గురించి మాట్లాడుతూ 'ఆంధ్ర ప్రదేశ్ భవిష్యత్తుని తీర్చి దిద్దడంలో కీలకమైన అడుగులు వేస్తున్న లోకేష్ గారికి' అంటూ సంబోదించాడు. ఇది పవన్ కళ్యాణ్ యాదృచ్ఛికంగా అన్న మాటలా?, లేకపోతే భవిష్యత్తులో మనం లోకేష్ ని మోయాలి అంటూ తన అభిమానులను ప్రిపేర్ చేయడానికి ఇప్పటి నుండే రెడీ చేస్తున్నాడా అనే సందేహిస్తున్నారు.

ఓజీ క్రేజీ మాములుగా లేదుగా

పవన్ కళ్యాణ్ నటిస్తున్న చిత్రాలలో ఓజీ క్రేజ్ రోజురోజుకి బౌండరీలు దాటుతుంది. ఆ సినిమా పేరు వినిపిస్తే చాలు, ఏ సభా ప్రాంగణం అయినా ప్రకంపనలతో హోరెత్తిపోతుంది. ఇంత క్రేజ్ ఒక సినిమాకి చూసి మన తెలుగు ఆడియన్స్ చాలా కాలమే అయ్యింది. 'పుష్ప 2?కి కూడా విడుదలకు ముందు ఈ స్థాయి క్రేజ్ ని చూడలేదు. సుజిత్ కి కేవలం రెండు సినిమాల అనుభవం మాత్రమే ఉంది. ఏ స్టార్ హీరో అయినా పెద్ద డైరెక్టర్ తో చేస్తే క్రేజ్ వస్తుంది, అది సహజం. కానీ పవన్ కళ్యాణ్, సుజిత్ తో సినిమాని ప్రకటించినా ఇంత క్రేజ్ రావడానికి ప్రధాన కారణం, నేటి తరం ఆడియన్స్ అభిరుచికి తగ్గట్టుగా పవన్ కళ్యాణ్ సినిమా తీస్తుండడం వల్లే. ఈమధ్య కాలంలో పవన్ కళ్యాణ్ ఏ ప్రభుత్వ కార్యక్రమానికి వెళ్లినా అభిమానులు ఓజీ, ఓజీ అని నినాదాలు చేయడం ఆయన్ని ఎంతగా ఇబ్బంది పెట్టాయో మన అందరికీ తెలిసిందే. విజయవాడ లో సీఎం చంద్రబాబు నాయుడుసతీమణి నారా భువనేశ్వరి గారి ఆద్వర్యం లో తలసేమియా వ్యాధి బాధితులకు సహాయం చేయడం కోసం , ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఒక మ్యూజిక్ నైట్ ని నిర్వహించారు. ప్రముఖ సంగీత దర్శకుడు తమన్ ఒక్క పైసా

# ఆర్టీఐ చట్టంతో బ్లాక్ మెయిల్

కర్నూలు, ఫిబ్రవరి 1, ఆర్టీఐ పిటిషన్‌లు వేస్తూ బ్లాక్ మెయిల్ చేస్తున్న వ్యక్తులను కర్నూలు జిల్లా ఆదోని పోలీసులు పట్టుకున్నారు. ఓ ప్రైవేటు ఆసుపత్రి నిర్వాహకుడిని బెదిరించిన ఈ కేటుగాళ్లు పోలీసులకు చిక్కారు. ఆదోని మండలం బసాపురం వాసులు రఘునాథ్, ఆడివేష్ ఆర్టీఐ పిటిషన్లు వేస్తూ దందాలు సాగిస్తున్నారు. వివిధ ఆసుపత్రులపై పిటిషన్లు వేయడం లోపాలు గుర్తించి వారి నుంచి డబ్బులు వసూలు చేయడం పనిగా పెట్టుకున్నారు. అదే మాదిరిగా ఓ ప్రైవేటు ఆసుపత్రి యాజమాన్యానికి ఫోన్ చేసి దమ్కీ ఇచ్చారు. రూ.50లక్షలు డిమాండ్ చేశారు. దీనిపై ఆ యాజమాన్యం పోలీసులకు చెప్పడంతో విషయం వెలుగులోకి వచ్చింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణకు వెళ్లే సరికి వారిపై కూడా నిందితులు తిరగబడ్డారు. వెంటనే వారిని అరెస్టు చేసిన రిమాండ్‌కు తరలించారు. దొంగ నోట్ల చలామణి ముఠా గుట్టు రట్టు చేశారు ఏపీ పోలీసులు. ఓ మెకానిక్ ఇచ్చిన సమాచారంతో ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి కోటి రూపాయలకుపైగా నకిలీ కరెన్సీ స్వాధీనం చేసుకున్నారు. నోట్ల తయారీకి ఉపయోగించే సామగ్రిని కూడా పోలీసులు సీజ్ చేశారు. గుంటూరు కేంద్రంగా ఈ ముఠా నకిలీ నోట్లు ముద్రిస్తూ వస్తోంది. పదిహేను రోజుల క్రితం హరిబాబు అనే వ్యక్తి తన వ్యాన్‌ను రిపేర్ చేయాలని రాంబాబును కలిశాడు. రాంబాబు తన స్నేహితుడు ఆకుల పవన్‌తో కలిసి వ్యాన్‌ను చెక్ చేశారు. రిపేర్‌కు పదివేలు అవుతుందని చెప్పారు. వెంటనే జేబులో ఉన్న రెండు వేల రూపాయలను హరిబాబు వాళ్లకు ఇచ్చేశాడు. మిగిలిన డబ్బులు రిపేర్ పూర్తి అయిన తర్వాత ఇస్తానని చెప్పాడు. వ్యాన్ రిపేర్‌కు కావాల్సిన స్పేర్ పార్ట్‌లు కొనేందుకు షాప్ వద్దకు వెళ్లాడు రాంబాబు. పార్ట్స్ తీసుకొని డబ్బులు ఇచ్చాడు. అవి ఫేక్ నోట్స్ అని షాపువాళ్లు చెప్పడంతో షాక్ తిన్నాడు. వెంటనే బిక్కవోలు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు అందుకున్న తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ అనపర్తి, బిక్కవోలు, రంగంపేట పోలీసులతో ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసి విచారణ చేపట్టారు. ఇలా పలు ప్రాంతాల్లో ఫేక్ కరెన్సీ చెలామణి చేస్తున్న నలుగురిని పోలీసులు వారం రోజు క్రితం అరెస్టు చేశారు. వారి నుంచి 756 నకిలీ 500 రూపాయలు అంటే మూడు లక్షల 78 వేలు రూపాయల నోట్లు స్వాధీనం చేసుకున్నారు. వాళ్లని రిమాండ్‌కు తరలించారు. వేగం పెంచిన పోలీసులు శుక్రవారం సాయంత్రం అసలు సూత్రధారి అయిన కర్రీ మణికుమార్‌ను గుంటూరులో అరెస్టు చేశారు. అతని వద్ద 39,700 నకిలీ 500, 200, 100 రూపాయల నోట్లు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ 1,02,80,000రూపాయలు. వీటితోపాటు కంప్యూటర్, అఖజ, లామినేటర్, పెన్ డ్రైవ్లు, స్కానర్లు, ూ:ఎ పేపర్ షీట్‌లు జప్తు చేశారు. వివిధ వ్యాపారాలు చేసిన నష్టపోయిన వీళ్లంతా టీంగా ఏర్పడి ఈ నకిలీ నోట్లు చెలామణికి యత్నించినట్టు పోలీసు విచారణలో తేలింది. ఇంకా ఈ ముఠాలు ఎవరెవరు ఉన్నారు ఇంకా మూలాలు ఏంటన్న కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు.

# షర్మిళ వర్సెస్ సునీత...

కడప, ఫిబ్రవరి 17, వైయస్ వివేకానంద రెడ్డి హత్య జరిగి ఆరేళ్లు అవుతోంది. కానీ ఇంతవరకు కేసు కొలిక్కి రాలేదు. దీంతో ఆయన కుమార్తె సునీత తీవ్ర అసహనంతో ఉన్నారు.వైఎస్ షర్మిల, సునీతల మధ్య విభేదాలు తలెత్తయా? ఇద్దరి మధ్య మాటల యుద్ధం నడుస్తోందా? షర్మిల వైఖరిపై సునీత ఆగ్రహంగా ఉన్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. ముఖ్యంగా వివేకానంద రెడ్డి హత్య అంశం మరుగున పడిపోయింది. ఇది సునీతకు మింగుడు పడడం లేదు. అదే సమయంలో వైయస్ షర్మిల సైతం సైలెంట్ అయ్యారు. దీనిపైన ఎక్కువగా ప్రశ్నిస్తున్నారు సునీత. దీంతో అక్కా చెల్లెలు మధ్య మాటల యుద్ధం ప్రారంభమైనట్లు తెలుస్తోంది. రాజకీయ ఎదుగుదలకు వివేకానంద రెడ్డి హత్యను వాడుకున్నారని.. ఇప్పుడు న్యాయం చేయలేకపోతున్నారని సునీత మండిపడుతున్నట్లు సమాచారం. కడప పొలిటికల్ సర్కిల్ ఇదే చర్చ నడుస్తోంది. 2019 మార్చి 15న దారుణ హత్యకు గురయ్యారు వైయస్ వివేకానంద రెడ్డి అప్పట్లో ఇది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రచార అస్త్రంగా మారింది. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వస్తే నిందితులకు కఠిన శిక్ష పడుతుందని వివేక కుమార్తె సునీత ఆశించారు. అయితే జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తి సీన్ మారింది. అప్పటివరకు సిబిఐ దర్యాప్తు కోరిన జగన్ అవసరం లేదని తేల్చి చెప్పారు. అసలు నిందితులను కాపాడే ప్రయత్నం చేస్తున్నట్లు ఆయనపై ఆరోపణలు వినిపించాయి. అప్పటినుంచి వివేక కుమార్తె సునీత న్యాయపోరాటానికి దిగారు. అప్పటి వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కూడా ఆమె పావులు కలిపారు. సుప్రీం కోర్టు వరకు వెళ్లారు. అయితే సోదరుడు జగన్మోహన్ రెడ్డితో రాజకీయంగా విభేదించారు షర్మిల. అటు బాబాయి వివేకానంద రెడ్డి హత్య అంశంలో సోదరి సునీతకు మద్దతు తెలిపారు. 2024 ఎన్నికలకు ముందు వివేకానంద రెడ్డి హత్య అంశాన్ని ప్రచార అస్త్రంగా మార్చుకున్నారు వైయస్ షర్మిల, సునీతలు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎంత డ్యామేజ్ చేయాలో అంతలా చేశారు. వ్యతిరేక ప్రచారంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దారుణ పరాజయానికి ఒక కారణం అయ్యారు. అయితే ఇప్పుడు కూటమి అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతోంది. వివేకానంద రెడ్డి హత్య కేసు ఒక్క అంచు కూడా ముందుకు కదలడం లేదు. వైయస్ సునీత సీఎం చంద్రబాబు తో పాటు హోం శాఖ మంత్రి వంగలపూడి అనితను కూడా కలిశారు. హత్య కేసు విచారణ వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. అయితే నెలలు గడుస్తున్నా కేసు విచారణలో మాత్రం ఎటువంటి పురోగతి లేదు. దీంతో వైఎస్ సునీతలో అసహనం పెరుగుతోంది. ఆమె న్యాయపోరాటం సాగిస్తున్నారు. కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కేసు విషయంలో ఆశించిన స్థాయిలో పావులు కదపడం లేదు.మరోవైపు వైయస్ షర్మిల సైతం వివేకానంద రెడ్డి హత్య అంశాన్ని విడిచిపెట్టారు. గత ఎనిమిది నెలలుగా ఆమె నోటి నుంచి వివేకానంద రెడ్డి హత్య మాటలు రావడం లేదు. దీంతో వైయస్ సునీత షర్మిలపై తీవ్ర ఆగ్రహంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇదే విషయంపై గత రెండు రోజులుగా వాట్సాప్ మెసేజ్ ల రూపంలో ఇద్దరి మధ్య యుద్ధం నడుస్తున్నట్లు అంతర్గతంగా ప్రచారం జరుగుతోంది. వివేకానంద రెడ్డి హత్య విషయంలో ఎందుకు సైలెంట్ అయ్యావు అంటూ సునీత షర్మిలను ప్రశ్నించినట్లు సమాచారం. దీంతో ఇద్దరి మధ్య మాటల యుద్ధం నడుస్తోందని.. మున్ముందు ఇది ఎంతవరకు దారితీస్తుందోనని అనుమానాలు ఉన్నాయి. అయితే మున్ముందు

# మార్చి 22 నుంచి ఐపీఎల్

ముంబై, ఫిబ్రవరి 17, అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న ఐపీఎల్ 2025 షెడ్యూల్ వచ్చేసింది. 2 నెలలకుపైగా జరిగే ఈ మెగాటోర్నీ షెడ్యూల్ ను బీసీసీఐ అధికారికంగా రిలీజ్ చేసింది. మార్చి 22 నుంచి మే 25 వరకు ఈ టోర్నీ మ్యాచ్ లు జరుగుతాయి. ఆరంభ మ్యాచ్ డిఫెండింగ్ చాంపియన్ కోల్ కతా నైట్ రైడర్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య జరుగుతుంది. ఈసారి హైదరాబాద్ లో ఒక క్వాలిఫయర్, ఎలిమేనటర్ మ్యాచ్ జరుగుతుంది. గతేడాది జరిగిన మెగా వేలంలో కనకవర్షం కురిపించి, తమకు నచ్చిన ఆటగాళ్లను జట్టులోకి తీసుకున్నాయి ఫ్రాంచైజీలు. దీంతో ఈ సారి ఎలాగైనా టైటిల్ కొట్టాలని ప్రయత్నిస్తున్నాయి. ఇప్పటికే చెన్నై, గుజరాత్ లాంటి జట్లు ట్రైనింగ్ సెషన్లు కండక్ట్ చేశాయి. మరికొన్ని అదే దారిలో ఉన్నాయి. ఐపీఎల్ సిస్టర్ లీగ్ డబ్ల్యూపీఎల్ స్టార్టైనా క్రమంలో అభిమానులు అంతా టీ20 మూడ్ లోకి వెళ్లిపోయారు. తమ అభిమాన ప్లేయర్లను ఎప్పుడెప్పుడు మైదానంలో చూస్తామా..? అని ఆరాట పడుతున్నారు.తాజాగా షెడ్యూల్ కూడా విడుదల అవడంతో అభిమానులు ఫుల్ యాక్టివ్ మోడ్ లోకి వచ్చారు. తమ టీమ్ కు సంబంధించిన డేట్లను మెమరైజ్ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక ఐపీఎల్ టైటిల్ ను ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ ఐదేసి సార్లు నెగ్గి టోర్నీలో అత్యంత విజయవంతమైన జట్లుగా నిలిచాయి.

ఈడెన్ గార్డెన్స్ లో ఫైనల్..

లీగ్ షెడ్యూల్ తో పాటు నాకౌట్ మ్యాచ్ లను కూడా ఈసారి ప్రకటించారు. మే 20న క్వాలిఫయర్ -1, 21న ఎలిమినేటర్ మ్యాచ్ లు హైదరాబాద్ లో జరుగుతాయి. మే 23న క్వాలిఫయర్-2, మే-25న ఫైనల్ మ్యాచ్ లు ఈడెన్ గార్డెన్స్ జరుగుతాయి. ఇక సన్ రైజర్స్ హైదరాబద్ జట్టు విషయానికొస్తే తొలి మ్యాచ్ ను మార్చి 23న రాజస్థాన్ రాయల్స్ జట్టుతో ఆడనుంది. సొంతగడ్డపై ఏడు, వేరే జట్ల వేదికలపై ఏడు మ్యాచ్ లను ఆడుతుంది. సొంతగడ్డపై రాజస్థాన్ తో పాటు లక్నో సూపర్ జెయింట్స్ (మార్చి 27న), గుజరాత్ టైటాన్స్ (ఏప్రిల్ 6), పంజాబ్ కింగ్స్ (ఏప్రిల్ 12), ముంబై ఇండియన్స్ (ఏప్రిల్ 23), ఢిల్లీ క్యాపిటల్స్ (మే 5), కోల్ కతా నైట్ రైడర్స్ (మే 10న)తో ఆడుతుంది.

పరాయి గడ్డపై..

ఇక సన్ రైజర్స్ హైదరాబాద్ వేరే జట్లతో అవే మ్యాచ్ లను ఆడుతుంది. ఢిల్లీ క్యాపిటల్స్ (మార్చి 30న), కోల్కతా నైట్ రైడర్స్ (ఏప్రిల్ 3), ముంబై ఇండియన్స్ (ఏప్రిల్ 17), చెన్నై సూపర్ కింగ్స్ (ఏప్రిల్ 25), గుజరాత్ టైటాన్స్ (మే 2), రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (మే 13న), లక్నో సూపర్ జెయింట్స్ తో (మే 18న) ఆఖరి లీగ్ మ్యాచ్ ను ఆడనుంది. ఇక ఈసారి లక్నో, గుజరాత్, ముంబై, ఢిల్లీ, కోల్ కతా జట్లతో రెండేసి మ్యాచ్ లను ఆడనుంది. రాజస్థాన్, చెన్నై, పంజాబ్, బెంగళూరుతో ఒక్కో మ్యాచ్ ఆడనుంది. ఇక గతేడాది సీజన్ లో అద్భుత ఆటతీరుతో ఫైనల్ కి చేరిన సన్ రైజర్స్ రన్నరప్ గా నిలిచింది. ఈసారి మాత్రం చాంపియన్ గా నిలవాలని అటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్ లోనూ మరింత పటిష్ట పరుచుకుంది.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావు పీఏ అరెస్ట్

**హైదరాబాద్ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 17**, తెలంగాణలో పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిపక్ష నేతలతోపాటు, తమకు అనుకూలంగా లేనివారి ఫోన్లు ట్యాప్ చేయించింది. 2023 ఎన్నికల్లో అధికారం కోల్పోయిన తర్వాత ఈ విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వంవిచారణకు ఆదేశించింది. పోలీసులు ఇప్పటికే విచారణ జరిపి పలువురిని అరెస్టు చేశారు. ఏడాదికాలంగా వారు జైల్లో ఉంటున్నారు. ఈ క్రమంలో ఇటీవలే రాధాకిషన్రావుకు హైకోర్టు, తిరుపతన్నకు సుప్రీంకోర్టు కండీషన్ బెయిల్ ఇచ్చాయి. ప్రణీత్రావుకు నాంపల్లి కోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది. అయితే ఈ ఫోన్ ట్యాపింగ్ వెనుక ఉన్న పెద్దలు ఎవరన్నది మాత్రం ఇప్పటికీ తేలలేదు. ఈ తరుణంలో కేసు విచారణ నత్తనడకనా సాగుతున్న సమయంలో ఒక ట్విస్ట్ చోటుచేసుంది. రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ ఫోన్ ట్యాపింగ్ చేసి బెదిరింపులు, వేధింపులకు గురిచేసిన ఫిర్యాదుకు సంబంధించి పంజాగుట్ట పోలీసులు వేగం పెంచారు. ఓ రైతుకు తెలియకుండా డ్యాకుమెంట్స్తో హరీశ్రావు పీఏ వంశీకృష్ణ సిమ్కార్డు కొనుగోలు చేసి ఆ సిమ్ వినియోగించి బెదిరింపులకు చక్రధర్గౌడ్ను బెదిరించాడు. విచారణలో నిర్ధారణ కావడంతో హరీశ్రావు పీఏ వంశీకృష్ణతోపాటు మరో ముగ్గురిని అరెస్ట్ చేశారు. వారిని మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చగా ఈనెల 28 వరకు ముగ్గురికి రిమాండ్ విధించారు. సిద్దిపేట జిల్లాలో చక్రధర్ గౌడ్ ఎలాంటి సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనకుండా వంశీకృష్ణ, సంతోశ్ కుమార్, పరశు రాములు కలిసి ఓ రైతు గుర్తింపు కార్డులతో సిమ్ కార్డు కొనుగోలు చేసి బెదిరింపులకు గురిచేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. గతంలో ఆరోగ్యశ్రీ శాఖలో పనిచేస్తూ అవినీతికి పాల్పడినట్లు హరీశ్ రావు పీఏ వంశీకృష్ణపై తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో అతడు కీలక వ్యక్తిగా ఉన్నారు. ఆరోగ్యశాఖ మంత్రిగా హరీశ్ రావు ఉన్నప్పుడు ఆయన పేషీలో వంశీకృష్ణ పనిచేశారు. గతేడాది ఫోన్ ట్యాపింగ్, బెదిరింపులపై చక్రధర్ గౌడ్ పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు మేరకు తాజాగా ఆ ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఫిబ్రవరి 28వ తేదీ వరకు ముగ్గురు నిందితులకు రిమాండ్ విధించారు.డీఎస్పీ ప్రణీత్రావు సహాయంతో సిద్దిపేటలో ప్రత్యేకంగా వార్ రూమ్ ఏర్పాటు చేసి 2023 నుంచి తన ఫోన్తోపాటు, తన భార్య, కుటుంబ సభ్యులు, డ్రైవర్ సహా అందరి ఫోన్లనూ ట్యాప్ చేశారని చక్రధర్గౌడ్ ఆరోపిస్తున్నారు. ఇదే విషయంపై ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. గత ప్రభుత్వ హయాంలో తనపై అక్రమ కేసులు పెట్టి పలు రకాలుగా వేధించారని చక్రధర్గౌడ్ ఆరోపణలు చేశారు. ఈ కేసులో ఏ1గాహరీష్ రావు, ఏ2గా రాధాకృష్ణన్ రావులు ఉన్నారు. ఇదిలా ఉంటే.. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుల్లో ఒకరైన ప్రణీత్రావుకు బెయిల్ లభించింది. నాంపల్లి కోర్టు ఆయనకు ఫిబ్రవరి 14న బెయిల్ ఇచ్చింది. ప్రణీత్రావు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్పై పలుమార్లు విచారణ జరిపిన ధర్మాసనం రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో ప్రణీత్రావు ఏ?2గా ఉన్నారు. ఇదే కేసులో నిందితులగా ఉన్న తిరుపతన్న, ప్రభాకర్రావు, భుజంగరావుకు అనారోగ్య కారణాల దృష్ట్యా మధ్యంతర బెయిల్ మంజూరైంది. రాధాకిషన్రావుకు హైకోర్టు, తిరుపతన్నకు సుప్రీంకోర్టు కండీషన్ బెయిల్ ఇచ్చిందని.. ఈ క్రమంలో సంవత్సర కాలంగా చంచల్గూడా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న ప్రణీత్రావుకు కండీషన్ బెయిల్ ఇవ్వాలని కోరడంతో.. వాదనలను పరిగణనలోకి తీసుకుని కోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది.

# జీవితంలో నిలదొక్కుకొనేందుకు పదవ తరగతి పరీక్షలు టర్నింగ్ పాయింట్

## జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



**సంగారెడ్డి ఫిబ్రవరి 17 ప్రజ బలం ప్రతినిధి:** అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి ఇష్టపడి బాగా చదువుకొని బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని పదవ తరగతి విద్యరులకు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు విద్యార్థులకు హితవు పలికారు .

సోమవారం బి హెచ్ ఈ ఎల్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆకస్మిక తనికీ చేశారు . ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడారు . పదవ తరగతి క్లాస్ రూమ్ ని సందర్శించి పిల్లలతో మాట్లాడి పదవ తరగతి పరీక్షలపై అవగాహనా కల్పించారు. మీరు పది సంవత్సరాల తరువాత ఎటువంటి ఉద్యోగంలో స్థిరపడాలని అనుకుంటున్నారో, ఆ ఆలోచనకు ఇప్పుడే అంకురార్పణ చేసేసుకోవాలని అన్నారు .



జీవితంలో ని లదొక్కుకొనేందుకు పదవ తరగతి పరీక్షలు టర్నింగ్ పాయింట్ అని అన్నారు . ప్రణాళిక బద్ధంగా చదవి ఉత్తమ ఫలితాలు సాదించాలని సూచించారు . విద్యార్థులు చదువును నిర్లక్ష్యం చేయకుండా, లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదల తో బాగా చదివి ఉన్నత స్థానాలలో నిలబడి ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలని అన్నారు. కష్టపడుతూ ,ఇష్టపడి చదువుకోవాలని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలన పాటిస్తూ పదవ తరగతి పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. తరగతి గది లో విద్యార్థులను పలు సబ్జెక్టుల్లో ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు. పదిలో, పదికి పది పాయింట్లు



సాధించాలని అన్నారు. అనంతరం పాఠశాల కిచెన్ రూమ్ ను, మధ్యాన్న భోజనం నాణ్యత ను పారిశీలించారు . పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్ లను పరిశీలించారు . పాఠశాలలో ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. చదువులో వెనుక ఉన్న విద్యార్థుల పై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు . ఈ తనిఖీలో కలెక్టర్ వెంట డి ఈ ఓ వెంకటేశ్వర్లులు ,తహసీల్దార్ సంగ్రామ్ రెడ్డి , ఏం ఈ , ఓ పి పి రాథోడ్ ఉపాధ్యాయులు , సంబంధిత అధికారులు తాదిరారులు పాల్గొన్నారు

# లోక కళ్యాణం కోసం ఆధ్యాత్మిక, భక్తి, ఆలయాల నిర్మాణాలు చేపట్టి పుణ్యం కట్టుకోండి

## శ్రీశ్రీశ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మాహాసంస్థాన పీఠాదీశ్వరులు జగద్గురు శ్రీ అభినవోద్ధండ విద్యాశంకర భారతీ మహాస్వామి.

## మల్కాపూర్ లో ఘనంగా శివ పంచాయతన శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం




మల్కాపూర్, తూప్రాన్, ఫిబ్రవరి, 17. ప్రాజబలం ప్రతినిధి:-లోక కళ్యాణం కోసం ఆధ్యాత్మిక, భక్తి, ఆలయాల నిర్మాణాలు చేపట్టి పుణ్యం కట్టుకోండి అని శ్రీశ్రీశ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మాహాసంస్థాన పీఠాదీశ్వరులు జగద్గురు శ్రీ అభినవోద్ధండ విద్యాశంకర భారతీ మహాస్వామి ఉద్ఘాటించారు. మల్కాపూర్ లో సోమవారం శివ పంచాయతన శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి అన్ని తానై శ శాస్త్రీయ బద్ధంగా హైందవ ధర్మం ప్రకారం మల్కాపూర్ లో శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం శ్రీశ్రీశ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మాహాసంస్థాన పీఠాదీశ్వరులు జగద్గురు శ్రీ అభినవోద్ధండ విద్యాశంకర భారతీ మహాస్వామి పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు అమిరిశెట్టి సతీష్ కుమార్, వీణల అశోక పెయింట్స్ కంపెనిలో నిర్మించిన దేవాలయంలో శివ పంచాయతన శ్రీ మల్లేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం ఉదయం 8 గంటలకు గురువందనం, గణపతి పూజ, పుణ్యాహావచనము, గర్త సంస్కారములు, ఉదయం 10:59 గంటలకు శ్రీశ్రీశ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మాహాసంస్థాన పీఠాదీశ్వరులు జగద్గురు శ్రీ అభినవోద్ధండ విద్యాశంకర భారతీ మహాస్వామి వారి కరకమలములచే యంత్ర ప్రతిష్టా సుముహూర్తం వరుణ కలశ అభిషేకం, ప్రాణ ప్రతిష్ట, కలన్యాసములు, నేత్రోన్మీలీనం, బలిహారణ, దేను, కుంభ, అగ్ని, ధర్పణ దర్శనము, ప్రథమ దర్శనము, మహ పూర్ణాహుతి కలశ ఉద్వాసన, ఆవబృతం, మహదాషిర్వచనం, పండిత సత్కారం, తీర్థ ప్రసాదాలు వితరణ, అనంతరం "మహ అన్నదాన" కార్యక్రమం నిర్వహించారు. ఈ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి మల్కాపూర్ తోపాటు పరిసర ప్రాంతాల భక్తులు తండోప తండాలుగా తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు. ఆలయ ధర్మకర్తలు అమిరిశెట్టి సతీష్ కుమార్, వీణ లు భక్తులకు అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో మల్కాపూర్ తాజా మాజీ ఉప సర్పంచ్ పంజాల ఆంజనేయులు గౌడ్, సంతోష్ రెడ్డి, గుండెబోయిన కృష్ణ, జిన్నా రాజు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలు



**తూప్రాన్ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 17,** ప్రాజబలం న్యూస్:-బిఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 71 వ జన్మదిన వేడుకలు తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో బి.ఆర్.ఎస్ పార్టీ, నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. తూప్రాన్ మండల మాజీ జెడ్పిటిసి రాణి సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మాజీ సీఎం కేసీఆర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం పార్టీ శ్రేణులు ఒకరికొకరు కేకు తినిపించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి 71 వ జన్మదిన పురస్కరించుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ కెసిఆర్ ఆయురారోగ్యాలతో 100 సంవత్సరాలు జీవించాలని పునర్ వైభవంతో ఉండాలని దేవుణ్ణి ప్రార్ధిస్తున్నామని తెలిపారు... అధికారం కోల్పోయిన కేసీఆర్ను మళ్ళీ అధికారంలోకి తీసుకురావడానికి ప్రజలు సమయతమవుతున్నారని పేర్కొన్నారు..తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమం చేసి రాష్ట్రాన్ని సాధించి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టీ రాష్ట్రాన్ని ముందు వరుసలో ఉంచిన ఘనత కేసిఆర్ కు దక్కుతుందన్నారు..

పదేండ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, తూప్రాన్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్, తాజామాజీ జెడ్పిటిసి రాణి సత్యనారాయణ గౌడ్, బిఆర్ఎస్ మండల ప్రెసిడెంట్ బాబుల్ రెడ్డి, నాయకులుబండా నాగరాజు యదవ్,అనీల్,రవీందర్, బజారు చక్రవర్తి, యండి సత్తార్, బీసీ శాగూర్ మల్లికార్జున గౌడ్, బాయికడి అంజి మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# తెరపైకి ఫాల్కన్ స్కామ

**హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 17,** నగరంలో మరో భారీ స్కామ్ వెలుగు చూసింది. ఫాల్కన్ ఇన్వాయిస్ డిస్కౌంటింగ్ పేరుతో కేటుగాళ్లు భారీ మోసానికి తెరతీశారు. అమాయకులకు అధిక లాభాలు ఆశ చూపి ఏకంగా రూ.850 కోట్లు కొట్టేశారు. తక్కువ మొ?త్తంలో పెట్టుబడి పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని అమాయకులను కేటుగాళ్లు నమ్మించారు. ప్రముఖ కంపెనీలతో సంబంధాలు ఉన్నాయంటూ బురిడీ కొట్టించారు. మొ?బైల్ అప్లికేషన్ ప్రారంభించి వసూళ్లకు పాల్పడ్డారు.

హైదరాబాద్‌లో క్యాపిటల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ప్రైవేట్ లిమిటెడ్పేరుతో 2021లో కొంతమంది కంపెనీ పెట్టారు. చిన్న తరహా పెట్టుబడుల పేరుతో ఫోంజి స్కీమ్ ను తీసుకువచ్చారు. ఏజెంట్లను నియమించుకుని అమాయకులకు వల పన్నారు.చిన్న తరహా పెట్టుబడుల పేరుతో ఫాల్కన్ సంస్థ మోసాలకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. ఒక్క హైదరాబాద్?లోనే ఫాల్కన్ సంస్థ రూ.850 కోట్లు వసూలు చేసినట్లు తెలిసింది. ఫాల్కన్ క్యాపిటల్ ప్రొటెక్షన్ డైరెక్టర్ కావ్య నల్లూరితో పాటు సంస్థ వైస్ ప్రెసిడెంట్ పవన్ కుమార్ ఓదెలును పోలీసులు చీటింగ్ కేసులో అరెస్ట్ చేశారు.తక్కువ మొ?త్తంలో పెట్టుబడి పెడితే ఎక్కువ లాభాలు వస్తాయంటూ నమ్మించారు. ప్రముఖ కంపెనీలతో సంబంధాలు ఉన్నాయంటూ ప్రజలను బురిడీ కొట్టించారు. మొ?బైల్ అప్లికేషన్ ప్రారంభించి వసూళ్లకు పాల్పడ్డారు. దేశవ్యాప్తంగా 6,979 మంది బాధితుల నుంచి 17 వేల కోట్లు వసూలు చేసిన ఈ ఘరానా మోసం గురించి తెలిసి పోలీసులే కంగుతిన్నారు. బ్రిటానియా, గోద్రెజ్, అమెజాన్ వంటి సంస్థలో పెట్టుబడుల పేరుతో మోసం చేసినట్లు పోలీసులు తెలిపారు. ఫాల్కన్?కు అనుబంధంగా 14 సంస్థలు ఏర్పాటు చేసి ఈ వసూళ్లకు పాల్పడ్డారు.కేవలం 45 నుంచి 180 రోజుల్లోనే 11 నుంచి 22 శాతం రిటన్స్ వస్తాయని చెప్పడంతో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టారు. ఒక్కొక్కరి వద్ద రూ.25 వేల నుంచి రూ.9 లక్షల వరకూ పెట్టుబడుల పేరుతో వసూలు చేశారు కేటుగాళ్లు. అందినకాడికి దోచుకున్న తర్వాత ఈ ఏడాది జనవరి 15 క్యాపిటల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ బోర్డు తిప్పేసింది. దీంతో బాధితులంతా సైబరాబాద్ పోలీసులను ఫిర్యాదు చేశారు.దీంతో సంస్థ వైస్ ప్రెసిడెండ్ పవన్ కుమార్ ఓదెల, డైరెక్టర్ కావ్య నల్లూరిని అరెస్ట్ చేశారు. పట్టుపడిన ఇద్దరూ అమర్ దీప్ కుమార్, అర్యాన్ సింగ్, యుగంధర్ సింగ్ అనే ప్రధాన నిందితులతో కలిసి వసూళ్లకు పాల్పడినట్లు విచారణలో గుర్తించారు. వీరంతా సేకరించిన రూ.1,700 కోట్లలో రూ.850 కోట్లు తిరిగి చెల్లించారని, మిగతా రూ.850 కోట్లకు కుచ్చుటోపీ పెట్టారని వెల్లడించారు. ఆ నగదును 14 షెల్ కంపెనీలకు దారి మళ్లించారని తెలిపారు. ఇదిలా ఉండగా.. ఫాల్కన్ ఇన్వాయిస్ డిస్కౌంటింగ్ సంస్థకు చెందిన ముగ్గురు కీలక వ్యక్తులు ఇప్పటికే దుబాయ్?కు పారిపోయారు. చైర్మన్ అమర్?దీప్ కుమార్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఆర్యన్ సింగ్, సందీప్ దుబాయ్?కు పారిపోయారు. ఈ ముగ్గురిపై పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేశారు. మొత్తం ఈ సంస్థకు చెందిన 20 మందిపై సైబర్ క్రైం పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ సంస్థకు చెందిన ఆరుగురు ఉద్యోగులు ఇండియాలోనే ఉన్నారని భావిస్తున్న పోలీసులు వీరి కోసం వెతుకులాట సాగిస్తున్నారు. ఈ ఎఫ్ఐడీ సంస్థకు చెందిన బిజినెస్ హెడ్ పవన్?ను సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం పోలీసులు శనివారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. ఈ కంపెనీకి ఇద్దరు డైరెక్టర్లుగా ఉన్నారు. ఒకరు అమర్ దీప్ కుమార్, మరొకరు వి.కావ్య. మిగిలిన వాళ్లంతా కంపెనీలో వివిధ హోదాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు కావడం గమనార్హం. పోలీసులు ఏ1గా అమర్ దీప్ కుమార్ పేరును, ఏ2గా కావ్య పేరును చేర్చారు. ఇన్వెస్టర్ల నుంచి ఒక మొబైల్ యాప్ ద్వారా ఈ ఎఫ్ఐడీ సంస్థ డబ్బులను కలెక్ట్ చేసింది.కనిష్టంగా 15 రోజులు.. గరిష్టంగా ఆరు నెలల కాల పరిమితి వరకూ పెట్టుబడులు పెట్టొచ్చని ఇన్వెస్టర్లను ఈ సంస్థ నమ్మించింది. కొన్ని నెలల పాటు ఇన్వెస్టర్లకు లాభాలను చూపించింది. ఒక పెద్ద మొత్తం కాగానే కుచ్చుటోపీ పెట్టింది. ఈ కంపెనీ ఆఫీస్ హైదరాబాద్ లోని హైటెక్ సిటీలో ఉంది. జనవరి 10 నుంచి ఈ కంపెనీ ఇన్వెస్టర్లకు డబ్బులు ఎగ్గొట్టింది.

# దళిత ఆత్మగౌరవ పతాక భాగ్యరెడ్డి వర్మ

## -నేడు భాగ్యరెడ్డి వర్మ వర్ధంతి



దళితులు పంచములు కాదు.. ఆది హిందువులు అంటూనే జోగిని, దేవదాసి వంటి దురాచారాలను రూపుమాపేందుకు ఉద్యమించారు. మన్యం సంఘాన్ని స్థాపించి దళితుల్లో చైతన్యం తెచ్చారు. జగన్ మిత్ర మండలి పేరిట దళిత బాలబాలికలకు విద్య నేర్పించారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడ్డారు. పలు సేవా కార్యక్రమాలతో దళిత జనోద్ధారకుడిగా, సంఘ సంస్కర్తగా, వైతాళికుడిగా నిలిచారు.. భాగ్యరెడ్డి వర్మ. మాదరి భాగయ్యగా జన్మించి.. సమాజ సేవా కార్యక్రమాలతో భాగ్యరెడ్డి వర్మగా ప్రసిద్ధి చెందిన ఆయన వర్ధంతి ఈ రోజు..

నిజాం పాలిత హైదరాబాద్ రాజ్యంలో అనగారిన వర్గాల గొంతుక భాగ్యరెడ్డి వర్మ.. 1888 సం. మే 22 నాడు మాదిరి వెంకయ్య, రంగమాంబ దంపతులకు జన్మించారాయన.. తొలిపేరు భాగయ్య.. అయితే వారి కుల గురువు భాగ్యరెడ్డి అనే పేరు పెట్టారు.. (రెడ్డి అంటే పాలకుడు అనే అర్థం కూడా ఉంది) చిన్నప్పటి నుండి సామాజిక స్పృహను అలవరచుకున్న భాగ్యరెడ్డిపై ఆర్యసమాజం, బ్రహ్మసమాజం, బౌద్ధం ప్రభావం కూడా ఉంది. అంటరానితనం, దేవదాసీ వ్యవస్థ, మద్యపానం తదితర రుగ్మతలపై పోరాటాలు చేయడమే కాదు, స్వయంగా దళితులకు విద్య, ఉపాధి, సామాజిక హోదాల కోసం తన వంతు కృషి చేశారు. ఆయన సామాజిక సేవా కార్యక్రమాను చూసి ఆర్యసమాజం వర్మ అనే బిరుదును ఇచ్చింది.. అలా బాగ్యరెడ్డి వర్మ పేరు వచ్చింది.

అంబేద్కర్ కన్నా ముందే దేశ వ్యాప్తంగా దళితులకు అనాదిగా జరుగుతున్న అన్యాయాలపై గొంతెత్తిన మహానాయకుడు భాగ్యరెడ్డి వర్మ.. తదనంతర కాలంలో బాబా సాహెబ్ తో కలసి ఉద్యమాల్లో పాల్గొన్నారు ‘ మేము పంచములం కాదు.. ఈ దేశ మూల వాసులం.. ఆది హిందువులం..’ అని సగర్వంగా చాటారు.. అనగారిన కులాలను ఆది హిందువులు అని పిలవాలని పిలుపునిచ్చారు. భాగ్యరెడ్డి వర్మ సూచన మేరకు హైదరాబాద్, మద్రాసు ప్రభుత్వాలు వారిని ఆది హిందువులుగా గుర్తించాయి. ప్రారంభంలో జగన్ మిత్ర మండలి, ఆ తర్వాత కాలంలోఆది హిందూ మహా సభ పేరిట తన సేవా కార్యక్రమాలు నిర్వహించారు.. 1910లో చాదర్ఘాట్ దగ్గర ఆది హిందూ పాఠశాల ప్రారంభించారు. మహాత్మా గాంధీ ఈ పాఠశాలను సందర్శించారు. కాలక్రమంలో ఆది హిందూ పాఠశాలలు 26కు విస్తరించాయి.


భాగ్యరెడ్డి వర్మ సేవలు హైదరాబాద్ (తెలంగాణ) సంస్థానానికే పరిమితం కాలేదు.. 1917లో విజయవాడలో అంటరాని కులాల సదస్సును నిర్వహించారు. ఆంధ్ర జిల్లాల్లో కూడా పర్యటించి అనగారిన వర్గాల్లో చైతన్యం తీసుకు వచ్చారు. లక్నో, అలహాబాద్, కలకత్తా తదితర ప్రాంతాల్లో జరిగిన దళిత చైతన్య మహాసభలకు ముఖ్య అతిధిగా హాజరయ్యారు.. భాగ్యరెడ్డి వర్మ 1939 ఫిబ్రవరి 18న క్షయ వ్యాధితో కన్నుమూశారు. 51 ఏళ్లకే ఆయన అకాల మరణంతో ఆది హిందూ ఉద్యమం, అనగారిన వర్గాల అభివృద్ధి, అభ్యున్నతికి విఘాతం కలిగించింది. భాగ్యరెడ్డి వర్మ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని సేవలను గుర్తు చేసుకుందాం..

# సికింద్రాబాద్ అయిపోయో... ఇక హైదరాబాద్...

**హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 17,** నాంపల్లి రైల్వే స్టేషన్ భవనాలను త్వరలో కూల్చి వేయనున్నారు. అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ కింద ఈ స్టేషన్ ను కూల్చి వేసి కొత్త స్టేషన్ ను నిర్మించనున్నారు. రూ.309 కోట్ల వ్యయంతో అప్‌గ్రేడ్ పనులు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో మరమ్మతుల పనులు కొనసాగుతున్నాయి. భాగ్య నగరానికి తలమానికంగా ఉన్న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ భవనాలను అధికారులు ఇప్పటికే నేలమట్టం చేశారు. ఆధునికీకరణ పనుల్లో భాగంగా.. 1952లో కట్టిన సికింద్రాబాద్ స్టేషన్ ప్రధాన భవనాలను రైల్వే అధికారులు రెండు రోజుల క్రితం కూల్చివేశారు. అలాగే రాబోయే కొద్ది రోజుల్లో నాంపల్లిలోని చారిత్రాత్మకమైన హైదరాబాద్ దక్కన్ స్టేషన్ ను కూడా త్వరలో మరమ్మతుల చేపట్టనున్నారు.అమృత్ భారత్ స్టేషన్ స్కీం కింద నాంపల్లి రైల్వే స్టేషన్ ఎంపికైంది. దాదాపు రూ.309 కోట్ల వ్యయంతో అప్ గ్రేడ్ పనులు ప్రారంభించనున్నారు. నాంపల్లి రైల్వే స్టేషన్ భవనంపై ఓ రైల్వే సీనియర్ అధికారి మాట్లాడారు. స్టేషన్ ప్రధాన భవనం అధ్వాన్నంగా ఉందన్నారు. పైన స్లాబ్ నుంచి పెచ్చులు కింద ఊడి పడుతున్నాయని తెలిపారు. ‘దీంతో రైల్వే సిబ్బంది ప్రమాదం జరిగే అవకాశం ఉంది. రైల్వే స్టేషన్ కు ప్రతి రోజు దాదాపు 40 వేల మంది వరకు రాకపోకలు కొనసాగిస్తుంటారు. హైదరాబాద్ స్టేషన్ మరమ్మతులు పనులు త్వరగ చేపట్టి.. ప్రయాణికులు సౌకర్యవంతంగా స్టేషన్ కు వచ్చేలా చూడాలి’ అని అధికారి తెలిపారు.నాంపల్లి రైల్వే స్టేషన్ ను 1907లో ఉస్మాన్ అలీ ఖాన్ కాలంలో నిర్మించారు. అయితే నాంపల్లి రైల్వే స్టేషన్ ను కూల్చి వేయాలనే నిర్ణయం కొందరిని నిరూత్సాహపరుస్తుంది. ప్రసిద్ధి చెందిన నాంపల్లి దక్కన్ రైల్వే స్టేషన్ వారి జ్ఞాపకాలను బాధకు గురిచేస్తుంది.2022 జూలైలో జరిగిన ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ వేడుకల సందర్భంగా నాంపల్లి రైల్వే స్టేషన్ లో ఫోటో ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేశారు. స్వాతంత్ర సమరయోధుల చిత్రాలు ఈ ఎగ్జిబిషన్ లో ప్రదర్శించారు. అలాగే స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో ఈ స్టేషన్ నుంచి రైళ్లలో ప్రయాణించిన రోజులను ప్రజలు

# స్వామి వివేకానంద గురువర్యులు, కాళి ఉపసకుడు

## రామకృష్ణ పరమహంస -నేడు ఆయన జయంతి



శ్రీ రామకృష్ణ పరమహంస అసలు పేరు గధాధర్ ఛటోపాధ్యాయ. ఇతను ఫిబ్రవరి 18, 1836న జన్మించాడు. 19 వ శతాబ్దపు “బెంగాల్ సాంస్కృతిక పునరుజ్జీవనం” లో ఈయన ప్రభావము చాలా ఉంది. ఆగష్టు 16, 1886న మరణించాడు. ఈయన ఒక ఆధ్యాత్మిక గురువు. విభిన్న మతాలు భగవంతుడిని చేరడానికి విభిన్న మార్గాలు అని అనుభవపూర్వకంగా మొట్టమొదటిసారిగా ప్రపంచానికి చాటిచెప్పిన వ్యక్తి.

తనకి ఇష్టం లేకపోయినా గాని శిష్యుల కోరిక మేరకు శ్రీరామకృష్ణ పరమహంస ఒకరోజు పల్లకిలో కూర్చుని ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి వెళ్తున్నారు. వారు వెళ్తున్న మార్గంలో ఒక వేశ్య వాడ వచ్చింది, చీకటి పడింది. విటుల కోసం ఎదురుచూస్తూ వేశ్యలు వారి ఇంటి గుమ్మం ముందు నిల్చుని ఉన్నారు. ఆ దృశ్యాన్ని రామకృష్ణ పరమహంస పల్లకిలో నుండి చూశారు. వెంటనే ఆ పల్లకి నుండి రామకృష్ణ పరమహంస బయటికి వచ్చి ఆ వేశ్యల దగ్గరికి వెళ్ళి వారి పాదాలకు మనస్ఫూర్తిగా, భక్తిభావనతో నమస్కారం చేస్తున్నారు. ఏమి జరుగుతుందో తెలియని ఆశ్చర్యంలో మునిగిపోయిన శిష్యులందరూ రామకృష్ణ పరమహంస గారిని తిరిగి పల్లకిలో కూర్చోబెట్టి కాళిమాత ఆలయానికి తీసుకువచ్చారు. శిష్యులందరూ.. “ఏంటిది గురువు గారు.. పల్లకి నుండి దూకి వేశ్యల కాళ్ళమీద పడి మొక్కడం ఏంటండి..” అని వినమ్రంగా అడిగారు.. దానికి పరమహంస “వాళ్ళు వేశ్యలుగా కనపడ్డారా మీకు.. నాకు మాత్రం సాయంత్రం వేళలో అన్ని చోట్ల అందరి రూపంలో నిలబడి నా తల్లి కాళిమాత నన్ను ఆప్యాయంగా పిలుస్తున్నట్టుగా అనిపించింది..” అని అన్నారు. ఈ సమాధానం వినేసరికి శిష్యులందరి హృదయంలో జ్ఞాన సూర్యుడు ఉదయించాడు.

ప్రతి ఒక్కరి పుట్టుకకు ఒక కారణం ఖచ్చితంగా ఉంటుంది. ఇక్కడ పనికిరాని వాడు అంటూ ఎవరూ లేరు. ఒకరు స్వాతంత్రం సాధించడానికి పుడితే ఇంకొకరు సైంటిస్ట్ గా నూతన ఆవిష్కరణల కోసం పుట్టారు. ఒకరు డాక్టర్ గా ప్రాణాలను రక్షించడానికి పుడితే మరొకరు జవానుగా దేశ రక్షణ కోసం పుట్టారు. తమలోని శక్తిని, తమ విలువను పరిపూర్ణంగా తెలుసుకున్న వారే మహాత్ములుగా ఎదిగారు.. వారే చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారు. రామకృష్ణ పరమహంస గారి జన్మకు కారణం సకల ప్రాణులను చైతన్య పరచడం. ఆధ్యాత్మిక తత్వమే సకల జనులను ఉన్నతులగా తీర్చిదిద్దుతుందని, ఆధ్యాత్మిక తత్వమే జనులకు ఉన్నతులగా తీర్చిదిద్దుతుందని, ఆధ్యాత్మిక తత్వమే జనులకు పరిపూర్ణ మనశ్శాంతిని కల్పిస్తుంది.. అని ఆచరించి, జీవించి, బోధించి ఎంతోమంది జీవితాలను కేవలం కొన్ని క్షణాలలో మార్చిన గురువు రామకృష్ణ పరమహంస. తల్లిదండ్రులు పరమహంసకు పెట్టిన పేరు గదాధర్, పశ్చిమ బెంగాల్ లోని కామార్పుకూర్ అనే మారుమూల గ్రామంలో అతిపేద తల్లిదండ్రులకు వారు జన్మించారు. పరమహంస గారికి చిన్నతనం నుండి చదువులు గాని, డబ్బు సంపాదించడం అనే వాటి మీద అస్సలు ఇష్టం ఉండకపోయేది. కాని లలితకళలు, చిత్రలేఖనం, ప్రకృతిని చిన్నతనం నుండి మనస్ఫూర్తిగా ప్రేమించేవారు. పాఠశాలకు వెళ్ళి ఉపాధ్యాయులు చెప్పే పాఠాల కన్నా సాధువుల బోధనలే శ్రద్ధగా వినేవారు. అప్పటి వరకు వారి జీవితం సాధారణంగానే సాగిపోయింది కాని కొంత కాలానికి పరిస్థితుల మూలంగా దక్షిణేశ్వరంలోని కాళిమాత దేవాలయంలో పూజారిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత వారి జీవితం సమూలంగా మారిపోయింది.

పూజారిగా బాధ్యతలు తీసుకున్న నాటి నుండి గర్భగుడిలో ఉన్న కాళిమాత ప్రతిమను చూస్తూ “ఈ రూపంలో ఉన్నది నిజంగా కాళిమాత యేనా లేదంటే ఉట్టి జీవంలేని రాయి మాత్రమేనా” అని తదేకంగా చూసేవారు. ఇందులో నిజంగా దేవత ఉంటే ఖచ్చితంగా నాకు కనిపించాలి, మాట్లాడాలి, నా ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలి అని కాళిమాత ప్రత్యక్షం కావాలని ప్రార్ధనలను ప్రారంభించారు. చిన్నపిల్లవాడిని కన్నతల్లి ఒంటరిగా ఒదిలిపెడితే ఆ పిల్లవాడు అమ్మకోసం ఎలా ఏడుస్తారో అలా అమ్మ దర్శనం కోసం కన్నీటితో వేడుకునేవారు.. రాత్రి, పగలు అన్న తేడా లేకుండా ఆలయం, అడవి అన్న ప్రాంతం లేకుండా కాళిమాత దర్శనం అయ్యేంత వరకు ప్రార్ధన ఆపలేదు. ఒక దివ్య రోజునాడు కాళిమాత దర్శనం పరమహంసకు కలిగింది. ఇలా ఒక్కరోజు జరగలేదు.. ఆయన ఎప్పుడు ఆర్తితో పిలిచినా గాని కన్నబిడ్డను చేరుకునే తల్లిలా ప్రేమతో అమ్మవారు దర్శన భాగ్యం కల్పించేవారు.

రామకృష్ణ పరమహంస, శారదామాతలకు చిన్నతనంలోనే వివాహం జరిగినా కాని సంతానం, సంసార బంధంతో సమస్త మానవాళికి చెయ్యవలసినవి చెయ్యలేమని దంపతులిద్దరూ శారీరకంగా జీవితాంతం కలవకుండా బ్రహ్మచర్యం పాటించారు. రామకృష్ణ పరమహంస గారి గురువు తోతాపురి. ఆయన బోధనలతో పరమహంసకు తాను ఎవరో తన పుట్టుకకు అర్ధం ఏమిటో తెలుసుకున్నారు. ఇక అప్పటి నుండి తన బోధనలను విశ్వవ్యాప్తం చేశారు. హిందూ మతం నుండి మాత్రమే ?

# మా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టండి...

## దేశ, విదేశ పారిశ్రామిక వేత్తలతో మంత్రి సవిత




న్యూఢిల్లీ : ఢిల్లీలో జరుగుతున్న అంతర్జాతీయ భారత్ టెక్స్-2025 కార్యక్రమంలో పాల్గొనడానికి వెళ్లిన రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆదివారం పలువురు దేశ, విదేశ పారిశ్రామిక వేత్తలను కలిశారు. చేనేత వస్త్రాలకు మరింత మార్కెట్ సదుపాయం కల్పించాలన్న లక్ష్యంతో పాటు పెట్టుబడుల కోసం కేంద్ర ప్రభుత్వం భారత్ టెక్స్-2025 ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేసిన విషయం విధితమే. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భారత మండపంలో ప్రధాన నరేంద్ర మోడి పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సవిత పలువురు పారిశ్రామిక వేత్తలను కలిశారు. రాష్ట్రంలో చేనేత రంగ అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు తీసుకుంటున్న చర్యలు గురించి వివరించారు. ఇటీవలే నూతన టెక్స్ టైల్స్ పాలసీని తీసుకొచ్చినట్లు వివరించారు. పెట్టుబడులు పెట్టడానికి ఏపీ అనువైన ప్రాంతమని, పరిశ్రమల స్థాపనకు తక్షణ అనుమతులు, రాయితీలు ఇవ్వడంతో పాటు భూ కేటాయింపులు, ఇతర మౌలిక వసతుల కల్పనకు చంద్రబాబు ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. రాష్ట్రంలో చేనేత రంగంలో పెట్టుబడులకు ముందుకు రావాలని పారిశ్రామిక వేత్తలకు మంత్రి ఆహ్వానించారు. ఏపీలో టెక్స్ టైల్స్ రంగానికి అవసరమైన నైపుణ్యంతో కూడిన మానవ వనరులు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రపంచంలోనే మేలైన పట్టు, చేనేత వస్త్రాలు తమ రాష్ట్రంలో ఉత్పత్తవుతున్నాయన్నారు. చేనేత వస్త్రాల ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పనలో భాగంగా రాష్ట్రంతో పాటు దేశంలోని పలు నగరాల్లో చేనేత ఎగ్జిబిషన్లు, ఎక్స్ పో లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేతన్నలకు ఆర్థిక భరోసా కలిగిస్తూ...వారికి 365 రోజుల పని కల్పించే లక్ష్యంతో టెక్స్ టైల్స్ పార్కులు, వీవర్ శాలలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. నూలు కొనుగోలుపై 15 శాతం మేర రాయితీ అందిస్తున్నామన్నారు. ప్రజల్లో చేనేత వస్త్రాల వినియోగంపై పెరుగుతున్న మక్కువను దృష్టిలో పెట్టుకుని ఈ కామర్స్ ద్వారా విక్రయాలు ప్రారంభించామన్నారు. అమెజాన్, మింత్రా, ఫ్లికార్ట్, జియో మార్ట్ వంటి ఏడు ఆన్ లైన్ ప్లాట్ ఫారమ్ ల్లో 20 ఆప్కో షో రూమ్ ల ద్వారా చేనేత వస్త్రాలను నేరుగా కస్టమర్ల ఇళ్లకే డోర్ డెలివరీ చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. చేనేత సహకార సంఘాలు చెల్లిస్తున్న జీఎస్టీ రీయింబర్స్ మెంట్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. చేనేత కార్మికులకు 200 యూనిట్ల, మర మగ్గాల కార్మికులకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్తు ఇవ్వనున్నామన్నారు. నేతన్నలకు 90 శాతం సబ్సిడీతో ఆధునిక పరికరాలు, యంత్రాలు అందజేయబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సవిత వెంట రాష్ట్ర చేనేత,జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, ఆప్కో ఎండీ పావనమూర్తి ఇతర అధికారులు పాల్గొన్నారు. అంతకుముందు ఢిల్లీ పర్యటనకు వచ్చిన మంత్రి సవితకు ఏపీ భవన్ లో ఘన స్వాగతం లభించింది.

## ఆర్టీసీ బస్సు ఢీకొని ఇద్దరు యువకులు మృతి

**సంగారెడ్డి ప్రజాబలం ప్రతినిధి:**కోహీర్ (మం) సిద్దాపూర్ తండా వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ద్విచక్ర వాహనాన్ని ఆర్టీసీ బస్సు ఢీకొని ఇద్దరు యువకులు మృతి చెందారు. ప్రమాదంలో శంకర్ రాథోడ్(25), పవన్ జటోత్ (26) దుర్మరణం పాలయ్యారు. × మృతులు జహీరాబాద్ (మం) అర్జున్ నాయక్ తండా వాసులు. సిద్దాపూర్ తండా వెళ్తుండగా బైకును ఎదురుగా తాండూరు డిపో ఆర్టీసీ బస్సు ఢీకొంది. కోహీర్ పోలీసులు ఘటనపై దర్యాప్తు చేస్తున్నారు.

## బుడంపాడు నారాకోడురు రహదారి పై ఘోర ప్రమాదం

గుంటూరు బుడంపాడు నారాకోడురు రహదారి పై ఘోర ప్రమాదం జరిగింది. ఆటోని గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. దాంతో సంఘటన స్థలంలోనే ముగ్గురు కూలీలు మృత్యువాత పడ్డారు. ఆటోలో మొత్తం పదిమంది ప్రయాణికులు వున్నారు. క్షతగాత్రులను హుటాహుటిన గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి

# కోనేరు కోనప్ప దారెటు

**అదిలాబాద్ప్రజాబలం ప్రతినిధి:** ఫిబ్రవరి 17, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రాజకీయాల్లో సంచలనం అంటే సిర్పూర్ నియోజకవర్గానిదే.. ఎప్పుడు ఏది జరిగినా రాష్ట్రవ్యాప్త చర్చకు దారి తీస్తుంది. ఇప్పుడు కూడా అదే జరుగుతోంది.. రాజకీయపరంగా ఎప్పుడూ సైలెంట్ గా ఉండే మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప చేసిన వ్యాఖ్యలు రాష్ట్రవ్యాప్తంగా సంచనాలకు దారి తీస్తున్నాయి. ఆయన మాట్లాడిన మాటలు కాంగ్రెస్ పార్టీలో ఉన్న విభేదాలు బయటపెట్టినట్లయ్యిందని పలువురు చర్చించుకుంటున్నారు. సొంత పార్టీలోనే అసమ్మతి రాజుకోవడంతో కోనప్పా మండిపడుతున్నారు.తాను చెప్పిన పనులతో పాటు గతంలో నియోజకవర్గానికి తాను తీసుకువచ్చిన పనులు సైతం రద్దు చేస్తుండటం ఆయన కోపానికి ఆజ్యం పోసినట్లయ్యింది. దీంతో ఏం చేయాలనే విషయంలో ఆయన మల్లగుల్లాలు పడుతున్నారు. దీనికి తోడు ఇటీవలే ఆయన తాను వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానని ప్రకటించడం రాజకీయంగా ప్రకంపనలు రేపుతోంది. కాంగ్రెస్ పార్టీతోనే రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన ఆయన తర్వాత బీఎస్పీ పార్టీలో చేరి, ఆ తర్వాత బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకుని అటు నుంచి తిరిగి కాంగ్రెస్ గూటికి చేరారు. ఇప్పుడు ఆ పార్టీలోనే ఆయనకు ఇబ్బందులు తప్పడం లేదు.. స్థానికుడైన ఎమ్మెల్సీ దండే విఠల్ సైతం ఇక్కడ రాజకీయంగా పాగా వేసేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే కోనేరు కొనప్ప, దండే విఠల్ మధ్య ప్రచ్ఛనయుద్ధం సాగుతోంది.నిన్న మొన్నటి వరకు ఉప్పు, నిప్పులా ఉన్న కోనేరు కోనప్ప, ఆయన అల్లుడు శ్రీనివాస్ కలిసిపోయినా.. దండే విఠల్ రూపంలో కోనప్పకి కాంగ్రెస్ లో అడ్డంకిగా మారారు. కోనప్ప రాజకీయంగా ముందుకు సాగాలని చూసినా దండే విఠల్ కు పదవి ఉండటం, కోనప్పకి అలాంటిదేమీ లేకపోవడంతో ఇబ్బందికరంగా మారింది. అదే సమయంలో అధిష్టానం నుంచి సరైన మద్దతు లేకపోవడంతో ఏం చేయాలో ఆలోచనలో పడ్డారు. ఇక ఇదంతా ఒక్కెత్తు కాగా, ఆయన ఎమ్మెల్యేగా ఉన్న హయాంలో విడుదల చేయించిన నిధులు, అభివృద్ధి పనులను సైతం రద్దు చేయించడం ఆయనకు పుండు మీద కారం చల్లినట్లైంది. వీటన్నంటిని గమనించిన కోనేరు కోనప్ప కాంగ్రెస్ పార్టీనీ వీడేందుకు సిద్ధమయ్యారు.ఇటీవల ఓ సభలో తాను వచ్చే ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను ఏ రాజకీయ నిర్ణయమైనా ప్రజల ముందే తీసుకుంటానని స్పష్టం చేశారు. కేసీఆర్ దేవుడిలా వంతెన, రోడ్లు, అభివృద్ధి పనులు మంజూరు చేస్తే వాటిని రద్దు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వంలోని మంత్రులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నా వెంట ఉంటూ నన్నే ముంచిన ఘటాలు ఉన్నారని అన్నారు. గుడిపేట, వీర్దండి బ్రిడ్జి నిర్మాణానికి ప్రజలు ఉద్యమం చేయాలన్నారు. పదవిలో ఉన్న నాయకులు మీ ఊరికి వస్తే నిలదీయండంటూ పిలుపునిచ్చారు. కోనేరు కోనప్ప తిరిగి బీఆర్ఎస్ పార్టీకి దగ్గరయ్యే అవకాశం ఉందంటూ రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. ఇటీవలే కేస్లాపూర్ నాగోబా జాతరకు ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మితో కలిసి వచ్చి నాగోబాను దర్శించుకున్నారు. అప్పుడే ఈ విషయం తేటతెల్లైంది కానీ, ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇటివలే ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడిన మాటల్లో రెండు, మూడు సార్లు కేసీఆర్ ను పొగడడం, రాష్ట్ర ప్రభుత్వాన్ని, అందులో ఉన్న మంత్రులు, నాయకులను తిట్టడం దానికే సంకేతం అని పలువురు స్పష్టం చేస్తున్నారు.కేసీఆర్ దేవునిలా వంతెనలు, రోడ్లు మంజూరు చేశారని ఆయన ప్రసంగంలో చెప్పుకొచ్చారు. అదే సమయంలో కేసీఆర్ దయతోనే ఈ ప్రాంత రైతులకు వేల సంఖ్యలో విద్యుత్ కనెక్షన్లు ఇప్పించగలిగానని చెప్పుకొచ్చారు. ఇలా కేసీఆర్ ను పొగుడుతూ, రాష్ట్ర ప్రభుత్వాన్ని తిడుతూ తాను మాత్రం స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని చెప్పుకొచ్చారు. ఎన్నికలు ఇంకా చాలా దూరం ఉన్న సమయంలో కోనేరు దారెటు..? అనేది కొద్ది రోజుల తర్వాత కానీ తెలియదు..!

# దీపాదాస్ మున్షీపై వేటు ఎందుకు...?



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 17,** కొన్నిరోజులుగా తెలంగాణ కాంగ్రెస్ ఇంఛార్జ్ మార్పు ఉంటుందని వార్తలు గట్టిగా వినిపించాయి. అనుకున్నట్లు కాంగ్రెస్ అధిష్టానం.. తెలంగాణ రాష్ట్ర పార్టీ వ్యవహారాల బాధ్యతను మీనాక్షి నటరాజన్‌కు అప్పగించింది. ఒకట్రెండు రోజుల్లో మీనాక్షి నటరాజన్.. తెలంగాణ కొత్త ఇన్‌ఛార్జ్‌గా.. రాష్ట్ర అధినాయకత్వంతో భేటీ కాబోతున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ ఇన్‌ఛార్జ్‌గా మీనాక్షి నటరరాజన్ ముందు ఉన్న సవాళ్లు ఏంటనే చర్చ సాగుతోంది. బాధ్యతలు చేపట్టగానే ఆమె ముందు ఉన్న మెయిన్ టాస్క్.. లోకల్ బాడీ ఎన్నికలు. ఈ బాధ్యతలను అధిష్టానం ఆమెపై ఉంచింది. ముందుగా ఇందులో నటరాజన్.. తన మార్క్ చూపించి.. శ్రేణుల్లో ధైర్యాన్ని నింపాల్సి ఉంది. వీటితో పాటు ఇటీవల పార్టీ మారిన ఎమ్మెల్యేల ఎపిసోడ్ ఆమె ముందున్న మరో బిగ్ టాస్క్. నేతలను వ్యక్తిగతంగా కలిసి అందరి సమస్యలు తెలుసుకుని అందరిని కలుపుకుంటూ ముందుకు వెళ్లాల్సి ఉందనేది నేతల మాటగా తెలుస్తోంది.మరోవైపు.. పార్టీలో పాత, కొత్త నేతల మధ్య కొన్ని వివాదాలు ఉన్నాయి. వాటిని సరిదిద్దూతూనే .. కొన్ని అంశాల్లో ఆచూతూచి అడుగులు వేయాల్సిన అవసరం ఉందనే చర్చ సాగుతోంది. ప్రభుత్వానికి..టీపీసీసీ కి మధ్య వారధిగానూ ఆమె సేవలు అత్యంత కీలకం కానున్నాయనేది పొలిటికల్ వర్గాల్లో సాగుతున్న చర్చ. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాలను.. ప్రజల్లోకి తీసుకువెళ్తూనే ప్రభుత్వ పథకాలను పార్టీ పరంగా క్షేత్రస్థాయిలో ప్రచారం చేయడం లాంటివి కూడా కీలకంగా మారనున్నాయి. ఎప్పటికప్పుడు సమన్వయంతో కార్యచరణ రూపొందించడం కూడా కొత్త బాస్ ముందున్న టాస్క్‌గా తెలుస్తోంది.మొదటి నుంచీ పార్టీ కోసం కష్టపడి జెండా మోసిన వారికి.. పార్టీలోనూ.. ప్రభుత్వంలోనూ సముచిత గౌరవం కల్పించేలా చొరవ తీసుకోవాల్సి ఉంది. పార్టీని నమ్ముకుంటే.. ఎప్పటికైనా మంచి జరుగుతుందనే నమ్మకాన్ని కలిగించేలా కొత్త సారథి చర్యలు చేపట్టాల్సి ఉంటుంది. అయితే..గతంలో పనిచేసిన అనుభవంతో మీనాక్షి.. ఈ టాస్క్‌లు పెద్ద లెక్క కాదనే వాదనలు ఉన్నాయి. నిజాయితీగా పనిచేసే వారికి సముచిత స్థానం ఇవ్వాలనే ఆలోచనతోనే.. కేంద్ర అధినాయకత్వం మీనాక్షిని తెలంగాణ ఇన్‌ఛార్జ్‌గా పంపిందట. సో ఆశించిన విధంగా పార్టీ మరింత బలోపేతం అయ్యే అవకాశాలున్నాయని పొలిటికల్ వర్గాల్లో సాగుతోంది.ఇప్పటివరకు దీపాదాస్ మున్షీ.. కేరళ రాష్ట్రంతో పాటు తెలంగాణకు అదనపు బాధ్యతలు అందించారు. ప్రస్తుతం ఆమెను.. కేరళకు ఫుల్ టైమ్ ఇన్‌ఛార్జ్ అవకాశం కల్పించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజురోజుకీ వస్తున్న ఆదరణ నేపథ్యంలో ఇక్కడ ఫుల్ టైమ్ బాధ్యతల కోసం మీనాక్షిని.. కాంగ్రెస్ నియమించింది. మరోవైపు.. మున్షిపై.. కొన్ని నెలలుగా భిన్నమైన అభిప్రాయాలు కూడా వ్యక్తమైనట్లు తెలుస్తోంది. సమయానికి నేతలకు అందుబాటులో లేకపోవటం ఆమెకు మైనస్‌గా మారిందనే టాక్ ఉంది. కీలక సమయాల్లో ఆమె పాత్ర లేకపోవడం .. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లోను అంటీముట్టనట్టుగా వ్యవహారించారనే గుసగుసలున్నాయి. ఆయా అంశాలను పరిగణలోకి తీసుకుని ఏఐసీసీ.. మీనాక్షిని రంగంలోకి దించిందనే చర్చ సాగుతోంది.మొదటిసారిగా లోకల్ బాడీ ఎన్నికలకు మహేష్ కుమార్ గౌడ్ సిద్ధమయ్యారు. తన మార్క్ కనబర్చాలని ఆయన ఆసక్తి కనబరుస్తున్నట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో..కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్‌గా మీనాక్షి నటరాజన్ కూడా రావడంతో?పార్టీపరంగా ఆలోచించి నిర్ణయాలు తీసుకునే అవకాశం లేకపోలేదు. లోకల్ బాడీ ఎన్నికల్లో పార్టీని గెలుపుతీరాలకు చేర్చి.. అధిష్టానానికి భరోసా కల్పించడం సహా క్యాడర్, లీడర్లలో ఉత్సాహం నింపాల్సి ఉంది. తెలంగాణలో పార్టీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత.. మీనాక్షీ ఎలాంటి యాక్షన్ ప్లాన్‌తో ముందుకు వెళ్తారనేది చూడాల్సి ఉంది.

## శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై హోంమంత్రి సమీక్ష

### ఆలయ పరిసరాల్లో చురుగ్గా జరుగుతున్న శివరాత్రి బ్రహ్మోత్సవ ఏర్పాట్ల పరిశీలన

### దూర్జటి కళా ప్రాంగణం సహా రాజగోపురాన్ని ఆనుకొని ఉన్న స్థలంలో వేదిక ఏర్పాట్ల పరిశీలన

శ్రీకాళహస్తి మహాశివరాత్రి పురస్కరించుకుని శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై హోంమంత్రి అనిత సమీక్ష జరిపారు. భక్తులు ఎక్కువగా తరలి రానున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు, వసతి సౌకర్యాలపై అధికారులతో చర్చించారు. సామాన్య భక్తులకు ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని.. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. శ్రీకాళహస్తికి వచ్చి స్వామిని దర్శించుకునే ఆడపడచులకు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పసుపుకుంకుమలు ఇవ్వడం అభినందనీయం.

స్వామిని దర్శించుకుని ఆశీర్వాదం పొందిన అనంతరం మమ్మల్ని భక్తులు కూడా ఆశీర్వదించి వెళ్లాలని కోరుతున్నానని అన్నారు.

బ్రహ్మోత్సవాల నేపథ్యంలో పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నాం. అంబులెన్స్, ఫైర్, మెడికల్ ఫస్ట్ ఎయిడ్ కిట్స్ వంటి అత్యవసర సేవలను కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా అప్రమత్తంగా ఉంచాలని అన్నారు. వీఐపీ పాస్ లు స్వామిని దర్శించుకున్న అనంతరం తిరిగి తీసుకుంటాం.పునర్ దర్శనాలను నియంత్రించి ఎక్కువ మందికి దర్శన భాగ్యం కలగాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యం. రథోత్సవం సందర్భంగా భోజనాల సమయంలో అందరూ పరిశుభ్రత పాటించాలని అన్నారు.

## పెద్దగట్టు జాతరలో మంత్రి ఉత్తమ్ ప్రత్యేక పూజలు

**సూర్యాపేట ప్రజాబలం ప్రతినిధి:**జిల్లా కేంద్రము శివారులో పెద్దగట్టు లింగమంతుల స్వామి జాతర సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి . స్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కు ఆలయ అర్చకులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. మంత్రి మాట్లాడుతూ లింగమంతుల జాతరకు ప్రభుత్వం 5 కోట్ల రూపాయలు కేటాయించింది. . భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు

# కమలంలో పీక్స్ కు చేరిన అంతర్గత పోరు...




**హైదరాబాద్ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 17,** తెలంగాణ బీజేపీలో మళ్లీ రచ్చ మొదలైందంటూ వార్తలు గుప్పుమంటున్నాయి. పార్టీలో సంస్థాగతంగా ఎన్నికలు నిర్వహించుకుంటున్న నేపథ్యంలో జిల్లా అధ్యక్షుల నియామకంపై విమర్శలు?పీక్ స్టేజ్‌కు చేరుకున్నాయి. మొదటి విడతలో 19 జిల్లాలకు అధ్యక్షులను నియమించిన కాషాయ పార్టీ? రెండో విడతలో నలుగురు పేర్లు ప్రకటించింది. దీంతో అధ్యక్షుల సంఖ్య 23కి చేరింది. మిగిలిన జిల్లాల్లో అధ్యక్ష ఎంపికను పెండింగ్‌లో పెట్టి ఊరిస్తూ వస్తోంది. అయితే అధ్యక్షుల ప్రకటనలో ఊరిస్తోందా.. లేక అనుకున్న వారికి ఇచ్చేందుకు యత్నాలా అనే వార్తలు గుప్పుమంటున్నాయి. తాజాగా ఎమ్మెల్యే రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలతో? ఆ వాదనలకు ఆజ్యం పోసినట్లు అయ్యిందనే కామెంట్స్ జోరుగా వినిపిస్తున్నాయిమహిళలకే పెద్దపీట వేస్తామంటూ ప్రేమ ఒలకబోసిన కమలం పార్టీ..ఇప్పటి వరకూ ప్రకటించిన 23 జిల్లాల అధ్యక్షుల్లో కేవలం ఒక్క మహిళకే అవకాశం ఇచ్చి..విమర్శలపాలవుతోంది. సంగారెడ్డి జిల్లా మినహాయిస్తే? హేమా హేమీలున్న జిల్లాలోనూ మహిళలకు.. ఒక్కరంటే.. ఒక్కరికీ కూడా అవకాశం ఇవ్వకపోవడంతో మహిళా నేతల నుంచి కూడా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందట. అంతేకాదు? పార్టీలో పనిచేసే వారికి కాకుండా? ఇతరులకు ప్రాధాన్యత ఇస్తున్నారనే విమర్శలు కూడా ముందు నుంచే వినిపిస్తున్నాయి.సంస్థల ఎన్నికల్లో విజయం సాధించడమే లక్ష్యంగా ముందుకు వెళు తున్నామని భారతీయ జనతా పార్టీ చెబుతోంది. గ్రామీణ స్థాయిలో పార్టీని పటిష్టం చేసేందుకు వ్యూహాలు రచిస్తున్నామని చెప్పుకుంటోంది. అందుకు భిన్నంగా నేతల తీరు కనిపిస్తోందని సొంత పార్టీలో చర్చ జరుగుతోందట. ఇప్పటికే.. బూత్, మండల స్థాయిలో కమిటీలను సైతం ఏర్పాటు చేశామని.. అందులో భాగంగానే ఆయా జిల్లాలకు అధ్యక్షులను నియమిస్తున్నామని రాష్ట్రనాయకత్వం చెబుతున్న మాట. ఇప్పటికే 19 జిల్లాలకు అధ్యక్షులను నియమించామని చెబుతున్న కాషాయ పార్టీ.. చెబుతున్న లెక్కలకు.. చేసే పనులకు పొంతన లేకుండా వ్యవహరిస్తోందని.. సొంత పార్టీ నేతలే చర్చించుకుంటున్నారట. తాజాగా మరో నాలుగు జిల్లాలకు అధ్యక్షులను నియమించడంతో మళ్లీ రచ్చ మొదలైందని పొలిటికల్ వర్గాల్లో టాక్ నడుస్తోంది. పార్టీలో ఫైర్ బ్రాండ్‌గా పేరు తెచ్చుకున్న రాజాసింగ్ వంతు వచ్చింది. ప్రకటించిన నాలుగు జిల్లాల్లో గోల్కొండ జిల్లాకు సంబంధించిన అధ్యక్షుడు నియామకం అంశంలో.. ఆయన రాష్ట్ర బీజేపీ నాయకత్వాన్ని ఎడాపెడా ఉతికి ఆరేశారట. ఎంఐఎం, బీఆర్ ఎస్ తో కుమ్మక్కై తిరిగిన.. ఉమా మహేంద్రకు? అధ్యక్ష పదవి ఎలా కట్టబెడతారంటూ మండిపడ్డారట. ఇప్పటికే అధ్యక్షులను ప్రకటించిన జిల్లాల్లో? మెజారిటీ జిల్లాల్లో అసంతృప్తి?. పీక్ స్టేజీలో ఉన్న నేపథ్యంలో రాజాసింగ్ చేసిన కామెంట్స్.. హాట్‌గా మారాయనే వార్తలు గుప్పుమంటున్నాయి. అసలే.. ఎంపిక విషయంలో ఇబ్బందుల్లో ఉన్న అధిష్టానానికి? రాజాసింగ్ లాంటి వ్యక్తి ప్రశ్నలతో ఏం చేయాలో తెలియని పరిస్థితి నెలకొందంటూ ప్రచారం సాగుతోంది.తెలంగాణ బీజేపీ అంటే అందరికీ ఠక్కున గుర్తొచ్చేది ఎమ్మెల్యే రాజాసింగ్ పేరు. ఆ పార్టీలో ఆయన ఫైర్ బ్రాండ్‌గా పేరు తెచ్చుకున్నారు. ప్రత్యర్థులను తనదైన శైలిలో ఇరకాటంలో పెట్టే వ్యక్తిగా రాజాసింగ్‌కు ఫాలోయింగ్ కూడా ఉంది. అలాంటి వ్యక్తి.. సొంతపార్టీపై చేసిన హాట్ కామెంట్స్.. రాష్ట్ర నాయకత్వానికి కొరకరాని కొయ్యగా మారాయనే టాక్ నడుస్తోంది. రాజాసింగ్ అంటే..ఒక మతానికి ఫైర్ బ్రాండ్‌గా చెబుతుంటారు. బీజేపీకి సంబంధించిన హిందువులు? ఆయన్ను అమితంగా ఇష్టపడుతారు. అలాంటి నేతకు.. ఇప్పుడు పార్టీలో ఆదరణ కరువైందనే వార్తలు గుప్పుమంటున్నాయి. కొంతకాలంగా పార్టీ కార్యక్రమాల్లో ఎక్కడ కూడా రాజాసింగ్ కనిపించకపోవటంతో? వస్తున్న వార్తలకు మరింత బలం చేకూరునట్లు అవుతోంది.ఇక్కడే.. అసలైన ట్విస్ట్ ఉంది. నిజంగానే పార్టీ నేతలు? రాజాసింగ్‌ను దూరం పెడుతున్నారా.. లేక పార్టీ వ్యవహారాలు నచ్చక ఆయనే దూరంగా ఉంటున్నారా అనే చర్చ జోరుగా సాగుతోంది. ఉన్న ఫలంగా మరోసారి.. రాజాసింగ్ సొంత పార్టీపై సంచలనమైన వ్యాఖ్యలు చేయడంతో? ఆ పార్టీలో సంస్థాగతంగా ఏం జరుగుతోందో తెలియని గందరగోళ పరిస్థితుల్లోకి పార్టీ శ్రేణులు వెళ్లారనే టాక్ బలంగా వినిపిస్తోందిజిల్లాల అధ్యక్షుల నియామక అంశంలో? ఎంపీలు, ఎమ్మెల్యేలు.. వారి వారి నియోజకవర్గాలలో కొందరి పేర్లు ప్రతిపాదిస్తూ వారికే అధ్యక్ష పదవులు ఇవ్వాలని అధిష్టానానికి సూచనలు చేశారట. అందులో గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ కూడా తన నియోజకవర్గంలోని గోల్కొండ జిల్లాకు ఎస్సీ లేదా బీసీ నేతని జిల్లా అధ్యక్షుడుగా నియమించాలని అధిష్టానానికి సూచనలు చేసినట్టుగా తెలుస్తోంది. కానీ.. ఎంఐఎం, బీఆర్ఎస్ తో తిరిగిన ఉమా మహేందర్‌క అధ్యక్ష పదవి ఇవ్వడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారట. అంతేకాదు.. రెండు రోజులు పార్టీ నాయకత్వానికి డెడ్ లైన్ కూడా ఇచ్చారనే ప్రచారం సాగుతోంది. ఈలోగా అధ్యక్షుడి అంశంలో పార్టీ నిర్ణయం మార్చుకోకపోతే .. తామేంటో చూపిస్తామంటూ హెచ్చరికలు కూడా జారీ చేశారట.గోల్కొండ జిల్లా అధ్యక్షుడి ఎంపికపై రాజాసింగ్ ఆడియో రిలీజ్ చేశారు. అందులో.. తనపై ఎంత కుట్ర కోణం దాగి ఉందో తెలుస్తుందంటూ హాట్ కామెంట్స్ చేశారు. అధిష్టానానికి మాతో పని లేదని అనుకుంటున్నారా..? మాతో అవసరం లేదని అనుకుంటున్నారా.. అంటూ ఘాటు వ్యాఖ్యలు చేసేశారు. హిందూ ధర్మాన్ని ఆచరించడం నేర్చుకున్నాను తప్ప? కొంతమంది చేస్తున్నట్టుగా బ్రోకరిజాన్ని నేర్చుకోలేదనంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. హిందూ ధర్మం కాని బ్రోకరిజం వల్లే?? తెలంగాణలో ఎప్పుడో అధికారంలోకి రావాల్సిన పార్టీ వెనుకబడిపోయిందనేది రాజాసింగ్ వాదనగా తెలుస్తోంది. కొంతమంది ఉన్నంతకాలం.. తెలంగాణలో అధికారంలోకి రావడం కష్టమేనంటూ కాంట్రవర్సీ కామెంట్స్ చేశారు రాజాసింగ్. అవసరమైతే? పార్టీ నుంచి వెళ్లిపోవడానికి కూడా సిద్ధంగా ఉన్నానని.. తమకు పదవులు ముఖ్యం కాదంటూ.. పార్టీ నాయకత్వానికి చురకలు అంటించారు రాజాసింగ్.గత అసెంబ్లీ ఎన్నికల్లో.. బీసీ ముఖ్యమంత్రి నినాదంతో కమలదళం ఎన్నికలకు వెళ్లింది. మిషన్-90 లక్ష్యంతో.. 90 స్థానాలు సాధిస్తామని చెప్పుకొచ్చిన కమలం నేతలు?తొమ్మిది సీట్లు కూడా సాధించలేకపోయారు. అదే అంశంపైనా రాజాసింగ్ ఫైనల్ టచ్ కూడా ఇచ్చేపారేశారు. తన బ్రాడ్ కాస్టింగ్ మీడియా గ్రూపులో.. పార్టీని, పార్టీ నాయకత్వాన్ని టార్గెట్ చేస్తూ మెసేజ్ రిలీజ్ చేశారు. పార్టీలో బీసీ నినాదంపైనా రాజాసింగ్ గట్టిగానే విమర్శలు చేశారు. బీసీల పార్టీ అంటారు. బీసీ ముఖ్యమంత్రి అంటారు.. కానీ?స్టేట్ అధ్యక్షుడు, బీజేపీఎల్పీ ఫ్లోర్ లీడర్, మహిళా మోర్చా అధ్యక్షురాలుగా వేరే కులస్తులను నియమించారని.. ఇంకెక్కడి బీసీలంటూ రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలు.. కాంట్రవర్రీగా మారాయట. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కులగణనపై ప్రజల్లో హర్షం వ్యక్తం అవుతున్న నేపథ్యంలో రాజాసింగ్ వ్యాఖ్యలకు ప్రాధాన్యత సంతరించుకునే అవకాశం ఉందని పొలిటికల్ వర్గాల్లో టాక్ నడుస్తోంది.జిల్లాల అధ్యక్షుల నియామకం కావొచ్చు.. బీజేపీలో బీసీలకు ప్రాధాన్యత అంశంలో కావొచ్చు? రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలను బిజెపి అధిష్టానం ఎలా తీసుకుంటుందనే అంశం ఉత్కంఠగా మారింది. తన అవసరం పార్టీకి లేదా.. పార్టీ నుంచి వెళ్లమంటే ?ఈ క్షణమే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి వెళ్లిపోతానంటూ ఆయన చేసిన వ్యాఖ్యలపై.. రాష్ట్రనాయకత్వం ఎలాంటి చర్యలు

# సెయింట్ ఆన్స్ పాఠశాలలో ర్యాగింగ్ కలకలంపై

## జిల్లా కలెక్టర్ సీరియస్ వార్డెన్ పై వేటు

## - హాస్టల్ నుండి బోర్డర్ల తొలగింపు



పాడేరు, ఫిబ్రవరి 17: స్థానిక సెయింట్ ఆన్స్ పాఠశాలలో ఏడవ తరగతి విద్యార్థినిపై ముగ్గురు పదవ తరగతి విద్యార్థినిలు తమపై తప్పుడు ఫిర్యాదు చేశారు అని విద్యార్థినిని కొట్టినట్లు వివిధ మాధ్యమాలలో ప్రసారమైన వార్తకు జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ వెంటనే స్పందించి విచారణ జరపాలని డీఈవో పి బ్రహ్మాజీరావును ఆదేశించారు. డీఈవో ఆదేశాల మేరకు ఎంఈఓ విశ్వ ప్రసాద్ విచారణ జరిపి నివేదిక అందించారు. ఆ నివేదిక ఆధారంగా వసతి గృహం నిర్వాహకురాలైన శ్రావ్యను విధుల నుండి తొలగించారు. అదేవిధంగా ముగ్గురు బోర్డర్లను వసతి గృహం నుండి తొలగించి ఇళ్లకు పంపించవేశారు.

# మెట్రో సెకండ్ ఫేజ్ లో నయా టెక్నాలజీ

**హైదరాబాద్ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 17,** హైదరాబాద్ మెట్రో సెకండ్ ఫేజ్‌లో సరికొత్త టెక్నాలజీ ఆవిష్కరణలకు తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టబోతోంది. మేడ్చల్, శామీర్‌పేట్ కారిడార్లు కొత్త రూపురేఖలు సంతరించుకోబోతున్నాయి. బేగంపేట్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో భూగర్భ కారిడార్ నిర్మాణానికి హైదరాబాద్ మెట్రో ప్లాన్ చేస్తోంది.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచనలతో హైదరాబాద్ మెట్రో సారథ్యంలో సాంకేతిక నిపుణులు, అధికారులు కొత్త మెట్రో మార్గాలను రూపొందించేందుకు కసరత్తు ప్రారంభించారు. 23 కిలోమీటర్ల ప్యారడైజ్– మేడ్చల్ కారిడార్, 22కిలో మీటర్ల జేబీఎస్–శామీర్‌పేట్ ప్రతిపాదిత కారిడార్ అలైన్‌మెంట్లకు సంబంధించిన కసరత్తు పూర్తి చేశారు. జేబీఎస్ నుండి మేడ్చల్, జేబీఎస్ నుండి శామీర్ పేట్ మెట్రో కారిడార్ లకు డీపీఆర్ ల తయారీకై అవసరమైన వివిధ రకాల సర్వే పనులు జోరుగా సాగుతున్నాయని హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ మెట్రో లిమిటెడ్ (హెచ్ఏఎంఎల్) ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు.డీపీఆర్ ల తయారీకి ముఖ్యంగా మూడు రకాలైన అధ్యయనాలు అవసరమని మెట్రో అధికారులు గుర్తించారు. ట్రాఫిక్ సర్వే, భూసామర్థ్య పరీక్షలు (జియో టెక్నికల్ ఇన్వెస్టిగేషన్), పర్యావరణ ప్రభావ అధ్యయనం (ఎన్విరాన్మెంటల్ ఇంపాక్ట్ అసెస్మెంట్). ట్రాఫిక్ సర్వేకి సంబంధించిన అధ్యయనంలో ఈ కారిడార్ లలో ప్రస్తుతం జరుగుతున్న రోజు వారీ ప్రయాణాల సంఖ్య, భవిష్యత్‌లో జరగబోయే రోజు వారీ ప్రయాణాల అంచనాలు, జంక్షన్ల వద్ద ప్రయాణికులు వివిధ ప్రాంతాలకు తీసుకునే మలుపులు, పాదచార ప్రయాణికుల సంఖ్య, వాహన ప్రయాణాలకు పట్టే సమయం, వాహన ప్రయాణాల్లో ఎంత శాతం మెట్రో రైలుకు మారే అవకాశం, వివిధ మెట్రో స్టేషన్లు ఏర్పాటయ్యే ప్రదేశాల ప్రయాణ సాంద్రత వంటి అనేక అంశాలు మెట్రో అధికారులు పరిశీలిస్తున్నారు.ప్రాజెక్ట్ పర్యావరణ ప్రభావ అధ్యయనంలో ప్రస్తుతం ఈ మార్గాలలో ఉన్న గాలి పరిశుభ్రత, గాలిలో ఉన్న ధూళికణాల శాతం, కాలుష్య కారకాల నిర్ధారణ, శబ్ద కాలుష్యం, నీటి వనరులు, వృక్ష, జంతుజీవాల జీవ వైవిధ్యం, జీవనాధారభ్రుతులపై ప్రాజెక్టు చూపే ప్రభావం వంటి అంశాలు పరిశీలన చేయవలసి ఉంటుందని హెచ్ఏఎంఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు.ఇక భూసామర్థ్య పరీక్షల్లో ఈ మార్గాలలో ఉండే వివిధ రకాల మట్టి మరియు రాతి పొరల నమూనాలు, వివిధ నిర్మాణాలకు కావాల్సిన భూ సామర్థ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. భూగర్భంలో నిక్షిప్తమైన నీటి లెవెల్స్ అంచనాలు, భూకంపాలు ఏర్పడే అవకాశాలు వంటి విషయాలు క్షుణ్ణంగా అధ్యయనం చేసి మెట్రో స్తంభాలు, స్టేషన్లు, ఇతర నిర్మాణాలను ఎంత బలంగా డిజైన్ చేయాలో నిర్ణయిస్తారు. సాధారణంగా ప్రతి అర కిలోమీటర్‌కు ఒక బోర్ హోల్ చొప్పున భూసామర్థ్య పరీక్షల నమూనాలు తీసుకోవడం జరుగుతోంది. ఒక్కొక్క బోర్ హోల్ ను ఏభై నుండి వంద అడుగుల లోతు వరకు డ్రిల్లింగ్ చేసి, ఏ స్థాయిలో భూమి గట్టి తనంగానీ లేదా రాతి పొరలు తగులుతాయో పరిశీలిస్తామని మెట్రో ఎండీ చెప్పారు.ఇప్పటికే హెచ్ఎండీఏ, జాతీయ రహదారుల సంస్థ వారు కొన్ని భూ సామర్థ్య అధ్యయనాలు చేపట్టడం వల్ల, ఇప్పుడు మెట్రో సంస్థ వారు జేబీఎస్ ? మేడ్చల్ మార్గంలో 25 చోట్ల, జేబీఎస్ ? శామీర్ పేట్ మార్గంలో 19 చోట్ల ఈ భూసామర్థ్య పరీక్షలు నిర్వహిస్తున్నారని మెట్రో ఎండీ తెలిపారు. వీటిలో మేడ్చల్ మార్గంలో 14 చోట్ల, శామీర్ పేట్ మార్గంలో 11 చోట్ల ఇప్పటికే పరీక్షలు పూర్తయ్యాయని ఈ నెలాఖరులోగా మొత్తం అన్ని జాగాల్లో ఈ పరీక్షలు పూర్తవుతాయని చెప్పారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా సాఫీగా ప్రయాణించే విధంగా ఈ మెట్రో కారిడార్లను నిర్మించడానికి అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని హెచ్ఏఎంఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఈ అధ్యయనాలు అన్నీ పూర్తి చేసి మార్చి నెలాఖరుకు శంషాబాద్ విమానాశ్రయం ? ఫ్యూచర్ సిటీ మార్గంతో సహా ఈ మూడు మెట్రో మార్గాల డీపీఆర్ లను సంపూర్ణ స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వ అనుమతికి సమర్పిస్తామని హెచ్ఏఎంఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ అనుమతి పొందిన తర్వాత డీపీఆర్ లను కేంద్ర ప్రభుత్వానికి సమర్పిస్తామని వెల్లడించారు.

## కమిషన్లు, కుట్రలు తప్ప కాంగ్రెస్, బీఆర్ఎస్ చేసిందేమి లేదు

## కరీంనగర్ లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్



**కరీంనగర్ ప్రజాబలం ప్రతినిధి:**టీచర్, గ్రాడ్యుయేట్ల ఎన్నికల్లో పోటీ చేయడానికి కాంగ్రెస్ పార్టీకి అర్హతే లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. టీచర్లు గ్రాడ్యుయేట్ల పక్షాన ఎన్నడైనా పోరాటాలు చేశారా? అని ప్రశ్నించారు. 317 జీవోకు వ్యతిరేకంగా ఎన్నడైనా కేసీఆర్ సర్కార్ తో కొట్లాడారా? గ్రూప్ 1 సహా నిరుద్యోగల పక్షాన ఎన్నడైనా జైలుకు వెళ్లారా? మరి కాంగ్రెస్ అభ్యర్థులకు ఎందుకు ఓట్లేయాలి? అని ప్రశ్నించారు. టీచర్లు, నిరుద్యోగుల సమస్యలపై నిరంతరం కొట్లాడింది, జైలుకు వెళ్లింది, లాఠీదెబ్బలు తిన్న చరిత్ర బీజేపీదేనని స్పష్టం చేశారు.



కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ ఎమ్మెల్సీ నియోజకవర్గ సోషల్ మీడియా కార్యకర్తలతో కేంద్ర మంత్రి బండి సంజయ్, కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి కరీంనగర్ లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా కార్యకర్తలను ఉద్దేశించి బండి సంజయ్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాడితే సోషల్ మీడియాలో పోస్ట్ చేసినందుకు అనేక మంది బీజేపీ కార్యకర్తలపై నాటి బీఆర్ఎస్ ప్రభుత్వంతోపాటు నేటి కాంగ్రెస్ ప్రభుత్వం సైతం పలు కేసులు పెట్టి వేధించిందని తెలిపారు. అయినా వెనుకాడకుండా తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలనే లక్ష్యంతో పనిచేస్తున్న కార్యకర్తలకు హ్యాట్సాఫ్ చెప్పారు. కమిషన్ల కోసం నాడు బిఆర్ఎస్ నేడు కాంగ్రెస్ పనిచేస్తుందని బండి సంజయ్ ఆరోపించారు. కాంగ్రెస్ నేతలు ప్రతి పనికి సంబంధించి బిల్లులో 14 నుండి 18 శాతం కమిషన్ అడుగుతున్నారని తెలిపారు. కమిషన్ ఇవ్వకుండా బిల్లులు చెల్లించకుండా కాంట్రాక్టర్లను వేధింపులకు గురిచేస్తున్నారని తెలిపారు. టీచర్ల కోసం నిరంతరం కొట్టాడింది మనమే... ప్రతినెలా సక్రమంగా టీచర్లకు జీతాలు చెల్లించాలని బీజేపీ పోరాడిన ఫలితంగా నేడు అందరికీ జీతాలు వస్తున్నాయని తెలిపారు.

## బడ్జెట్ సమావేశంలో అసెంబ్లీలో మాట్లాడతా...

## ఆళ్లగడ్డ శాసనసభ్యులు భూమా అఖిలప్రియ



చాగలమర్రిఅంగన్వాడి టీచర్లు, ఆయాల సమస్యలపై బడ్జెట్ సమావేశంలో అసెంబ్లీలో తప్పకుండా మాట్లాడుతానని ఆళ్లగడ్డ శాసనసభ్యులు భూమా అఖిల ప్రియ అన్నారు. సోమవారం శాసన సభ్యుల నివాస గృహంలోని చాంబర్లో అంగన్వాడి నాయకురాలు అంగన్వాడి టీచర్లు వినతి పత్రం సమర్పించారు. ఏఐటీయూసీ అనుబంధ సంస్థ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు వసుంధర దేవి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రకళ వినతి పత్రాన్ని సమర్పిస్తూ తమ తమ సమస్యలను శాసన సభ్యులకు విపులంగా వివరించారు. గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో 2023 డిసెంబర్ నుంచి 2024 జనవరి వరకు అంగన్వాడి టీచర్లు, ఆయాలు పలు డిమాండులు నెరవేర్చాలని నిరగదిక సమ్మె చేయడం జరిగిందన్నారు. రూ 26, వేలు వేతనం మంజూరు చేస్తూ పని భారం తగ్గించాలని , రాజకీయ వేధింపులు ఆపాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పలు సమస్యలు పరిష్కరించాలన్నారు. 42 రోజులు సమ్మె చేస్తున్న అంగన్వాడి కార్యకర్తలు సమ్మెను ఆపాలని అనేక నిర్బంధాలతో పాటు ఎస్మా చట్టాన్ని జగన్ ప్రభుత్వం ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. చివరకు చర్చలు జరిపి ఒక ఒప్పందానికి రావడం జరిగిందని అఖిలప్రియ కు వివరించారు. సమ్మెలో తెలుగుదేశం పార్టీ మద్దతు ఇచ్చి అన్ని విధాల సహకరించడం జరిగిందన్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష హోదాలో ఉన్న చంద్రబాబు లోకేష్ లు పవన్ కళ్యాణ్ తో పాటు అంగన్వాడీ కార్యకర్తలకు సంపూర్ణ మద్దతు ఇవ్వడం జరిగిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే వేతనాలు పెంచి అన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. ప్రభుత్వం వచ్చి 8 మాసాలు గడుస్తున్నా సమస్యలపై స్పందన లేదని అంగన్వాడి కార్యకర్తలు శాసనసభ్యులు ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఫిబ్రవరిలో జరిగే బడ్జెట్ సమావేశంలో అసెంబ్లీలో తమ సమస్యలను చర్చించి పరిష్కరించాలని కోరారు. తప్పకుండా అసెంబ్లీలో అంగన్వాడి సమస్యలపై చర్చించడానికి సహకరిస్తామని శాసనసభ్యులు భూమా అఖిలప్రియ హామీ ఇవ్వడం జరిగింది. వినతిపత్రం సమర్పించే కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ కాకి సుజాత, ఇందుమతి రాజేశ్వరి, తిరుపతమ్మ, నాగేంద్రమ్మ, సువర్ణమ్మ, సుశీల, సుమలత సునీత తదితరులు ఉన్నారు.

# కాన్పూర్ ఐఐటీలో చదవి... చివరకు...

# మస్తాన్ సాయి కథ చాలా ఉంది

**హైదరాబాద్ప్రజాబలం ప్రతినిధి:** ఫిబ్రవరి 17, తెలుగు రాష్ట్రాల్లో గత కొన్ని నెలలుగా వినిపిస్తున్న పేరు మస్తాన్ సాయి. మొదట డ్రగ్స్ కేసులో అరెస్టైన మస్తాయి సాయి ఆపై అమ్మాయిల ప్రైవేట్ వీడియోలు రికార్డ్ చేసి వేధింపులకు గురిచేస్తున్నాడని మరికొన్ని సెక్షన్లు కేసులో చేర్చారు. యువతులను ట్రాప్ చేసి వారికి కూల్ డ్రింక్స్ లో మత్తు మందు ఇచ్చి వందల మంది నగ్న వీడియోలు రికార్డ్ చేసి హార్డ్ డిస్కులో స్టోర్ చేశాడని పోలీసుల విచారణలో వెల్లడైంది. మరోవైపు డ్రగ్స్ విక్రయాలతో పాటు అతడికి నిర్వహించిన డ్రగ్స్ టెస్టులోనూ పాజిటివ్ గా తేలింది. రాజ్ తరుణ్ మాజీ లవర్ లావణ్య ఇచ్చిన ఫిర్యాదుతో పాటు డ్రగ్స్ కేసు, అమ్మాయిల వీడియోలు అంటూ మస్తాన్ సాయి చిక్కు?ల్లో ఇరుక్కున్నాడు. సాధారణంగా డ్రగ్స్ కేసులు, అమ్మాయిలను బ్లాక్ మెయిల్ చేశాడనో, సెలబ్రిటీలతో వివాదంలో చిక్కుకుంటోనే అందరి ఫోకస వారిపై ఉంటుంది. ఇంతకీ అతనెవరు అతడి బ్యాక్‌గ్రౌండ్ ఏంటన్న విషయాలు సెర్చ్ చేస్తుంటారు. ప్రస్తుతం మస్తాన్ సాయి ఏం చేసేవాడు, అతడి బ్యాక్‌గ్రౌండ్ పై ఇంటర్నెట్‌లో చెక్ చేసిన వారు అతడు ఐఐటీయన్ అని తెలిసి షాకవుతున్నారు.

మస్తాన్ సాయిది అసలు పేరు రవి బావాజి మస్తాన్‌రావు. గుంటూరు జిల్లా మస్తాన్ సాయి స్వస్థలం. అతడి తల్లిదండ్రులు గుంటూరులోనే ఉంటారు. మస్తాన్ సాయి కుటుంబసభ్యులు గుంటూరు మస్తాన్ దర్గా ధర్మకర్తలుగా ఉన్నారు. చదువులో టాలెంటెడ్ అయిన మస్తాన్ సాయి ఐఐటీ కాన్పూర్ లో బీటెక్ పూర్తి చేశాడు. హైదరాబాద్‌లో ఓ కంపెనీలో సాఫ్ట్ వేర్ జాబ్ కూడా చేశాడు. ఆపై సొంతంగా చిన్న సాఫ్ట్ వేర్ కంపెనీ రన్ చేశాడని సమాచారం. ఈ క్రమంలో పబ్‌లకు వెళుతూ లగ్జరీ లైఫ్‌నకు అలవాటు పడిన మస్తాన్ సాయి పార్టీలతో కాలక్షేపం చేసేవాడు. ఆపై డ్రగ్స్ దందా మొదలపెట్టినట్లు పోలీసులు భావిస్తున్నారు. పబ్‌లకు వెళ్తూ మొదట డ్రగ్స్ తీసుకోవడం మొదలుపెట్టి, ఆపై అదే బిజినెస్ గా మార్చుకుని టాలీవుడ్‌కు చెందిన పలువురితో పరిచయాలు పెంచుకున్నాడు. రిచ్ పర్సన్‌లా కనిపిస్తూ అమ్మాయిలను ట్రాప్ చేసేవాడు. మరోవైపు కొన్ని సోషల్ అకౌంట్లతో యాక్టివ్ గా ఉంటూ సినిమాల్లో నటించాలని ఆశపడే అమ్మాయిలను ట్రాప్ చేశాడని ఆరోపణలున్నాయి. ఇన్‌స్టాగ్రామ్ లో చాట్ చేసి వారికి తెలియకుండానే కూల్ డ్రింక్స్ లో మత్తు మందు కలపడం, డ్రగ్స్ చాక్లెట్లు ఇచ్చి వారిని లోబర్చుకునేవాడు. మత్తులో ఉన్న యువతులను అశ్లీల వీడియోలు తీయడం, వారితో ఏకాంతంగా గడిపిన సమయంలోనూ సీక్రెట్‌గా వీడియోలు రికార్డ్ చేసి స్టోర్ చేశాడు. నగ్న వీడియోలు ఉన్నాయంటూ బ్లాక్‌మెయిల్ చేసి వారిని బెదిరించి డబ్బులు వసూలు చేస్తూ లగ్జరీ లైఫ్ లీడ్ చేసేవాడు. కొందరు అమ్మాయిల్ని బెదిరించి వారికి తెలియకుండా మళ్లీ వీడియోలు రికార్డు చేసి హార్డ్ డిస్కులో స్టోర్ చేశాడని పోలీసుల విచారణలో ఒక్కో విషయం వెల్లడవుతోంది. తరుణ్ మాజీ లవర్ లావణ్యతో 2022 నుంచి మస్తాన్ సాయికి పరిచయం ఉంది. తనకు తెలియకుండానే మస్తాన్ సాయి డ్రగ్స్ కు అలవాటు చేశాడని లావణ్య ఆరోపించింది. రాజ్ తరుణ్ తో తన రిలేషన్ బ్రేక్ కావడానికి కారణం అయ్యాడని.. తనను సైతం లైంగికంగా వేధించాడని ఆమె ఫిర్యాదులో పేర్కొంది. రాజ్‌తరుణ్ చెప్పాడని లావణ్య వీడియోలను డిలీట్ చేశాడని సమాచారం. ఓ వివాహ వేడుకకు వచ్చిన సమయంలో లావణ్యపై లైంగిక దాడికి యత్నించాడని లావణ్య తెలిపింది. చాలా మంది అమ్మాయిల వీడియోలు తీసి వారిపై బెదిరింపులకు పాల్పడుతున్నాడని, అతడిపై చర్యలు తీసుకోవాలని నార్సింగి పోలీసులకు గత ఏడాది ఫిర్యాదు చేసింది. పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన పోలీసులు గుంటూరు వెళ్లి మస్తాన్ సాయిని అరెస్ట్ చేయడం తెలిసిందే.కేసు, నగ్న వీడియోల కేసులో మస్తాన్ సాయి కస్టడీ ముగియడంతో రంగారెడ్డి కోర్టు ఇటీవల 14 రోజుల రిమాండ్ విధించింది. పోలీసులు మస్తాన్ సాయిని చంచల్‌గూడ జైలుకు తరలించారు. అయితే కస్టడీ విచారణలో నిందితుడు మస్తాన్ సాయి కీలక విషయాలు బహిర్గతం చేసినట్లు సమాచారం. అతడి నుంచి స్వాధీనం చేసుకున్న హార్డ్ డిస్క్‌లో వందల మంది యువతుల అశ్లీల వీడియోలను పోలీసులు గుర్తించారు. పార్టీలో కూల్ డ్రింక్ లో డ్రగ్స్ కలిపి, వారు మత్తులోకి జారుకున్నాక నగ్నంగా వీడియోలు తీసి బెదిరింపులకు పాల్పడ్డాడని పోలీసులు గుర్తించారు. వారి పేర్లతో ఫోల్డర్స్ క్రియేట్ చేసి.. వాటితో బెదిరింపులకు పాల్పడి కొందరిపై అత్యాచారానికి పాల్పడినట్లు అతడిపై ఆరోపణలున్నాయి. మస్తాన్ సాయి ఇంట్లోనూ పార్టీలు జరిగేవని, అవి డ్రగ్స్ పార్టీలేనా.. అయితే ఎవరెవరు వచ్చేవారనే కోణంలోనూ దర్యాప్తు జరుగుతోంది. బిగ్ బాస్ కంటెస్టెంట్, ఆర్జే శేఖర్ బాషాతో పాటు టాలీవుడ్ హీరో నిఖిల్ సైతం ఈ కేసులో చిక్కుకున్నాడు. వీరి వీడియోలు సైతం మస్తాన్ సాయి వద్ద ఉండటంతో ఈ కేసు కలకలం రేపుతోంది. మరోవైపు రాజ్ తరుణ్ వర్సెస్ లావణ్య వివాదం ఎలాగూ ఉంది.

# అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేస్తూ చర్యలు

# తీసుకోండి. ఎస్పి అఖిల్ మహాజన్



**రాజన్న సిరిసిల్ల ప్రజాబలం ప్రతినిధి:**గంజాయి కేసుల్లో నిందుతులుగా ఉన్న వారిపై నిఘా ఉంచుతూ గంజాయి కిట్లతో తనిఖీలు చేయాలి వేములవాడ సబ్ డివిజన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ జిల్లా పోలీస్ కార్యక్రమంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో వేములవాడ సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో జరిగిన సమీక్ష సమావేశంలో పోలీస్ స్టేషన్ల వారిగా నమోదైన గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులలో విచారణ స్థితిగతులు, పెండింగ్ కేసుల పురోగతిపై సమీక్ష జరిపి కేసుల దర్యాప్తులో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, నేరం జరిగిన ఘటనా స్థలపరిశీలన, సాక్ష్యాధారాలు సేకరణ,కేసు నమోదు, నిందితుల అరెస్టు, దర్యాప్తు, ఛార్జిషీటు దాఖలు, కోర్టు ట్రయిల్స్ వరకు తీసుకోవలసిన చర్యల పై అధికారులకు సూచనలు చేసిన ఎస్పి

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.

ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తూ అక్రమంగా ఇసుక త్రవ్వకలు, రవాణా చేపట్టే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటు అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలని, ఇసుక ను అక్రమంగా రవాణాకు పాల్పడే వారిపట్ల సున్నితంగా వ్యవహరించవద్దని అధికారులను అదేశించారు.

జిల్లాలో పలు పోలీస్ స్టేషన్లలో నమోదు అయిన గంజాయి కేసులలో నిందుతులుగా ఉన్న వారియొక్క కదలికలు గమనిస్తూ స్పెషల్ డ్రైవ్ నిర్వహించి గంజాయి కిట్ల సహాయాంతో తనిఖీలు నిర్వహించి తనిఖీల్లో పాజిటివ్ వస్తే కేసులు నమోదు చేస్తూ జిల్లాలో గంజాయి నిర్మూలనకు కృషి చేయాలని ఆదేశించారు.

లాంటి లాక్స్ వినియోగించుకోవడం ద్వారా చోరీలను అదుపుచేయవచ్చని విస్తృతంగా ప్రజల్లో అవగాహన కల్పించలని, నేరాల నియంత్రణ కోసం సాంకేతిక పరిజ్ఞానం వినియెగించుకోవాలని అధికారులకు సూచించారు.

అటవీ జంతువులను వేటాడే వారిపై నిఘా కఠినతరం చేయాలని, తరచు జంతువుల వేటకు పాల్పడే వారిపై పిడి యాక్ట్ అమలు చేయాలని తెలిపారు.కుల పంచాయతీ పేరుతో కుల బహిష్కరణకు పాల్పడుతే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని,జిల్లాలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కేసులు నమోదు చేయాలని తెలిపారు.

# గ్రామపంచాయతీ భవనాలు తదితర నిర్మాణ

# పనులను వేగవంతం చేయాలి

సిద్దిపేట గ్రామపంచాయతీ భవనాలు తదితర నిర్మాణ పనులను వేగవంతం చేయాలని

జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు



కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో నరేగాలో చేపట్టిన సిసి రోడ్లు డ్రైనేజీలు గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్వాడి భవనాలు తదితర నిర్మాణ పనుల ప్రగతి పై మండలాల వారీగా జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ గరిమా అగ్రవాల్ తో కలిసి డిఆర్డిఓ మరియు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాలలో మౌలిక వసతుల పెంపుదలకు చేపట్టిన సిసి రోడ్లు, మరుగుదొడ్లు గ్రామపంచాయతీ పవనాలు అంగన్వాడి భవనాల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని, పూర్తయిన నిర్మాణాల ఎంబి రికార్డ్ చేయాలని అన్నారు. ఇంకా నిర్మాణాలు ప్రారంభించని వాటిని వెంటనే ప్రారంభించి వారం రోజుల్లోగా నిర్మాణ ప్రగతిని చూపించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, పంచాయతీరాజ్ ఈఈ లు శ్రీనివాస్ రెడ్డి, చిరంజీవి, డిఇలు, అన్ని మండలాల ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 23 న మందమర్రిలో యోగా పోటీలు

### డ్రీమ్ యోగ అండ్ ఫిట్నెస్ సొసైటీ ఫౌండర్ ముల్కల శంకర్




**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గం రిపోర్టర్ ఫిబ్రవరి 17** :మందమర్రి పట్టణంలోని సింగరేణి హై స్కూల్ గ్రౌండ్ లో ఈ నెల 23న డ్రీమ్ యోగ అండ్ ఫిట్నెస్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోటీలను విజయవంతం చేయాలని డ్రీమ్ యోగ అండ్ ఫిట్నెస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు ముల్కల్ల శంకర్ అన్నారు. సోమవారం
మందమర్రి యోగా సెంటర్ లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ముల్కల్ల శంకర్ మాట్లాడుతూ ఈ యోగ పోటీలను సింగరేణి, మరియు దాతలు, మిత్రుల సహాకారంతో ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమానికి రాష్ట్ర నలు మూలల నుండి విచ్చేస్తున్న 400 మంది పార్టీసిపెంట్లు, 50 మంది జడ్జిలు, 100 మంది ఆర్గనైజర్లకు అన్నిరకాల వసతులు, బోజన సౌకర్యాలను కల్పిస్తున్నామన్నారు. మందమర్రికే వన్నె తెచ్చే విధంగా గతంలో ఎన్నడూ లేని విధంగా ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ఈ అద్భుతమైన అవకాశాన్ని ప్రతీ ఒక యోగ సభ్యులు సద్వినియోగ పర్చుకొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డ్రీమ్ యోగ కమిటీ సభ్యులు దామోదర్, గంప అనిల్, మద్ది శంకర్, లయోల కుమార్, పూసాల ఓదెలు, కె. మచ్చయ్య, చిట్టెంపెల్లి లక్ష్మయ్య, శ్రీనివాస్, సాంబయ్య లు పాల్గొన్నారు.ఖ

## ఘనంగా కెసిఆర్ 71 వ జన్మదిన వేడుకలు



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఫిబ్రవరి 17** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 71 వ జన్మదిన వేడుకలను టిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా జరిపారు. సోమవారం పాలచెట్టు ఏరియాలో గల పంఛముఖి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం సింగరేణి గ్రౌండ్ లో ఉన్న మనో వికాస స్కూల్ విద్యార్థులకుపండ్ల పంపిణీ, చేసి కేక్ కటింగ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ మందమర్రి పట్టణ అధ్యక్షుడు జె. రవీందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు చెన్నూరు నియోజకవర్గ సీనియర్ నాయకులు డాక్టర్ రాజా రమేష్, మందమర్రి టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ మేడిపల్లి సంపత్, బండారి సూరిబాబు, కొంగల తిరుపతిరెడ్డి, కనకం రవి పట్టణ సీనియర్ నాయకులు యూత్, విద్యార్థి సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు ఉపకరణాల కోసం దరఖాస్తు చేసుకోవాలి

### -మందమర్రి మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఫిబ్రవరి 17**అర్హులైన దివ్యాంగులు ఉపకరణాల కోసం దరఖాస్తు చేసుకోవాలని మందమర్రి మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు సోమవారం ఒక ప్రకటనలో కోరారు. మందమర్రి మున్సిపాలిటీకి చెందిన అర్హులైన దివ్యాంగులకు కింద తెలిపిన ఉపకరణాలు, సహాయక పరికరాల గుర్తింపు కొరకు బెల్లంపల్లిలో గల సింగరేణి కళాభవన్ లో ఈనెల19 వ తారీకు క్యాంపు నిర్వహించబడుతుందన్నారు. శారీరక దివ్యాంగులకు, బ్యాటరీ ఆపరేటర్ ట్రైసైకిల్, చేతి కర్రలు చంక కర్రలు, వీల్ చైర్స్. మూడు చక్రాల సైకిల్లు, చెవిటి, మూగ దివ్యాంగులకు, చెవి వెనుక ధరించి వినికిడి యంత్రాలు, అంద దివ్యాంగులకు , స్మార్ట్ కేన్, అందుల చేతి కర్ర, అంద విద్యార్థులకు స్మార్ట్ ఫోన్స్, మానసిక దివ్యాంగులకు. ఎం ఎస్ ఐ ఈ డి కిట్ లేదా ఎం ఆర్ కిట్ ఇవ్వబడుతుందన్నారు. బ్యాటరీ ఆపరేటర్ ట్రై సైకిల్ పొందటానికి 80% శారీరక వికలాంగత్వం( చేతులు బాగుండి కాళ్ల వికలాంగత్వం కలిగి ఉన్న దివ్యంగులకు మాత్రమే) మిగిలినవి 40% శారీరక అంగవైకల్యం కలిగిన వారికి ఉపకరణాలు మరియు సహాయ ఉపకరణాలు పొందుటకు అర్హులన్నారు. క్యాంపుకు వచ్చినప్పుడు సదరం సర్టిఫికెట్. సదరన్ సర్టిఫికెట్ లేనిచో ఫిజీషియన్ ధ్రువీకరించిన ధ్రువ పత్రము, యు డి ఐ డి కార్డు, రేషన్ కార్డు, ఆహార భద్రత కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రము, ఆధార్ కార్డు, ఓటర్ ఐడి, తదితర ధ్రువీకరణ పత్రాలతో హాజరువై అర్హులైన దివ్యాంగులందరూ ఈ యొక్క క్యాంపును సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఫిబ్రవరి 17**:మందమర్రి పట్టణంలో జరుగుతున్నటువంటి అభివృద్ధి పనులలో భాగంగా శ్రీపతి నగర్ ఏరియా స్టేషన్ రోడ్డుకు వెళ్లే దారిలో నిర్మిస్తున్న కల్వర్టును మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు తనిఖీ చేశారు. పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగంగా చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. వీరి వెంట డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం సుమతి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఫిబ్రవరి 17** :బిఆర్ఎస్ పార్టీ నూతన క్యాలెండర్ ను మందమర్రి పట్టణ అధ్యక్షుడు అధ్యక్షుడు జె. రవీందర్ ఆధ్వర్యంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ సీనియర్ నాయకులు, బండారి సూరిబాబు కొంగల తిరుపతిరెడ్డి దాసరి రాజనర్సు, సురేందర్, వెంకటేష్, కనకం రవి, నవీన్, మహిళా నాయకురాలు రేఖ టీబీజీకేఎస్ యూనియన్ మందమర్రి వైస్ ప్రెసిడెంట్ మేడిపల్లి సంపత్, యూత్ విద్యార్థి సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.

# జై యోగేశ్వర ఇండస్ట్రీస్ లో 9 కోట్ల రూపాయల బియ్యం మాయం

### హై కోర్టు లో ముందస్తు బెయిల్ కు ప్రయత్నం

### మామూలు'గా తీసుకున్న అధికారులు

### కోర్ట్ ఆదేశాలను ధిక్కరిస్తూ ఆస్తుల రిజిస్ట్రేషన్ నిజమేనా?



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ ఫిబ్రవరి 17 :** కాంగ్రెస్ ప్రభుత్వం సీ ఎం ఆర్ కోసం ఇచ్చిన ధాన్యాన్ని బయట అమ్ముకున్న మిలర్లపై సీరియస్ గా దృష్టి పెట్టింది. పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా విజిలెన్స్, కలెక్టర్ లు, రెవెన్యూ శాఖలు రంగంలోకి దిగి మిల్లుల్లో ముమ్మర తనిఖీలు చేసిన సంగతి తెలిసిందే.రాష్ట్ర వ్యాప్తంగా 2022-23, 2023-24 వానకాలం, యాసంగి సీజన్లలో ప్రభుత్వం రైతులు పండించిన వడ్లను కొనుగోలు చేసి మిల్లులకు కేటాయించగా మెజారిటీ రైస్ మిల్లర్లు ధాన్యం మాయం చేశారు. తాజాగా మండలంలోని కొత్తూరు గ్రామంలోని జై యోగేశ్వరా ఇండస్ట్రీస్ కూడా రూ. 9,06,85,020 ల బియ్యాన్ని ప్రభుత్వానికి అప్పగించాల్సి ఉన్నట్లు అధికారులు తెలిపారు.

పక్క ప్లాన్ తోనే మోసం చేస్తున్న మిల్లర్లు

చట్టాలలోని లొసుగులు అడ్డం పెట్టుకుని ప్రభుత్వం కేటాయించిన ధాన్యాన్ని సీ ఎం ఆర్ చేసి గడువులోగా ఇవ్వకపోగా పక్క ప్లాన్ తోనే ప్రభుత్వాన్ని మిల్లర్లు ముంచుతున్నారనే ప్రచారం జరుగుతోంది. గత ప్రభుత్వ హాయంలో బ్యాంకు గ్యారంటీ లేదా సెక్యూరిటీ డిపాజిట్ లేకుండానే ధాన్యం కేటాయించడంతో మిల్లర్ల అక్రమాలకు అడ్డు లేకుండా పోయింది. కొందరు రైస్ మిల్లులను లీజుకు తీసుకుని రూపాయి పెట్టుబడి లేకుండా కూడా ప్రభుత్వాన్ని మోసం చేసిన సంఘటనలున్నాయి. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాత విధానానికి స్వస్తి పలికి మంత్రివర్గం ఉప సంఘం నివేదిక కేబినెట్ ఆమోదంతో జీ ఓ 27 ను అమలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.ఇదిలా ఉండగా, ఆర్ ఆర్ యాక్ట్ నోటీసులు జారీ అవుతున్నాయని తెలుసుకుని మిల్లర్లు తమ ఆస్తులను రికవరీకి ముందే అమ్మేసుకుని సొమ్ము చేసుకుంటున్నారు. వచ్చిన డబ్బును బినామీల పేరు మీద రియల్ ఎస్టేట్, ఇతర బిజినెస్ లలో పెట్టుబడిగా పెడుతున్నట్లు తెలుస్తోంది.

యోగేశ్వరా రైస్ మిల్ పై ఆర్ ఆర్ యాక్ట్, క్రిమినల్ కేసు!

ప్రభుత్వ నిబంధనల మేరకు గడువులోపు సీ ఎం ఆర్ ఇవ్వని జై యోగేశ్వరా ఇండస్ట్రీస్ యజమాని గంప మధుపై సివిల్ సప్లై అధికారులు రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రయోగించారు. గతేడాది నవంబర్ 2న గంప మధుకు చెందిన స్థిర చరాస్తులను జప్తు చేయాలని స్థానిక తహసీల్దార్ దిలీప్ కుమార్ డిమాండ్ నోటీసు కూడా జారీ చేశారు. %భ్రూ చీూ%. 35850/ 2024 ద్వారా మిల్లర్ పై క్రిమినల్, ఆర్ ఆర్ యాక్ట్ ను అమలు చేశారు. అంతేకాకుండా ఈ నెల 12 న జిల్లా పౌరసరఫరాల మేనేజర్ శ్రీకళ ఫిర్యాదుతో పోలీసులు జై యోగీశ్వరా ఇండస్ట్రీస్ రైస్ మిల్ ప్రోప్రైటర్ గంప మధు పై వరి ధాన్యం 513.357 మెట్రిక్ టన్స్, మొత్తం రూ. 10,30,60,953 కోట్లు ప్రభుత్వానికి చెల్లించాలని చీటింగ్, ఇతర క్రిమినల్ కేసులు నమోదు చేశారు.

హై కోర్టు ఆదేశాల అమలేది ?

మిల్లర్ల ఆగడాలపై హై కోర్టు గతంలోనే స్పష్టమైన ఆదేశాలిచ్చింది. డీ ఫాల్టర్ అయిన మిల్లర్ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా చూడాలని రెవెన్యూ, రిజిస్ట్రేషన్ ఇతర శాఖలకు ఆదేశాలిచ్చింది కానీ కొందరు మిల్లర్లు ఆర్ ఆర్ యాక్ట్ నిబంధనలు తమకు ఇబ్బందిగా మారకముందే ఆస్తులను బినామీలకు మార్చడం లేదా ఇతరులకు అమ్మేయడం చేస్తున్నట్లు తెలుస్తోంది. నోటీసుల నుంచి కేసుల వరకు అధికారులు కూడా మిల్లర్లకు ఇతోధికంగా సహకరిస్తున్నట్లు సమాచారం. అంతేకాకుండా హై కోర్ట్ కు వెళ్లి ముందస్తు బెయిల్ కోసం ప్రభుత్వాన్ని ముంచిన మిల్లర్లు ప్రయత్నాలు చేయడం కొసమెరుపు.మాములుగా' తీసుకుంటున్న అధికారులు ధాన్యం మిల్లుల్లో దించుకుని అధికారులు తనిఖీలకు వెళ్ళినప్పుడు ఇక్కడ కొంచెం,అక్కడ కొంచెం ధాన్యం నిల్వలు ఉన్నట్లు మిల్లర్లు బుకాయిస్తువచ్చారు. కానీ టాస్క్ ఫోర్స్ అధికారులు ఆకస్మిక దాడులు చేయడంతో ఈ తతంగం బయటపడింది. అధికారులను మభ్యపెడుతూ మిల్లర్లు రూ. కోట్లలో దోచి లక్షల్లో అధికారులకు మామూళ్లు ఇస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

జిల్లా వ్యాప్తంగా పలు రైస్ మిల్లుల నుంచి రూ. 133 కోట్ల విలువైన ధాన్యం మాయమవుతున్న అధికారులు ఇన్నాళ్లుగా ఏం చేస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు అధికారుల పనితీరు ఉందనే విమర్శలున్నాయి.

## ఆదాయపు పన్ను చెల్లింపు ప్రక్రియ సక్రమంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17 :** జిల్లాలో వ్యవసాయ, వ్యవసాయేతర భూముల రిజిస్ట్రేషన్, మార్పుల ప్రక్రియలలో భాగంగా సబ్-రిజిస్ట్రార్తో పాటు మండల తహశిల్దార్ కార్యాలయంలో జరిగే లావాదేవీలకు సంబంధించి వచ్చే ఆదాయానికి పన్ను చెల్లింపు ప్రక్రియ సక్రమంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ, ఐ.టి. అధికారి సూర్యభగవాన్ లతో కలిసి సబ్-రిజిస్ట్రార్, మండలాల తహశిల్దార్లతో ఆదాయపు పన్ను చెల్లింపు, రికార్డుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ, వ్యవసాయేతర భూముల రిజిస్ట్రేషన్, మార్పుల ప్రక్రియలలో భాగంగా సబ్-రిజిస్ట్రార్తో పాటు మండల తహశిల్దార్ కార్యాలయంలో జరిగే లావాదేవీలకు సంబంధించి వచ్చే ఆదాయానికి పన్ను చెల్లింపు ప్రక్రియ సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. రిజిస్ట్రేషన్ సమయంలో 10 లక్షల రూపాయల కంటే ఎక్కువ మొత్తంలో లావాదేవీ జరిగే సమయంలో పాన్ కార్డు సమర్పించని వారు ఫారం-60 జత చేయాలని,సంబంధిత రిజిస్ట్రార్ /తహశిల్దార్ ఫారం-61 ద్వారా వివరాలు నమోదు చేయాలని, పాన్ కార్డ్ కలిగి ఉండి 30 లక్షల రూపాయల కంటే ఎక్కువ మొత్తంలో లావాదేవీ జరిగిప్పుడు సంబంధిత రిజిస్ట్రార్/తహశిల్దార్ ఫారం-61 (ఎ) ద్వారా వివరాలు నమోదు చేయాలని తెలిపారు.కార్యాలయాలకు సంబంధించి ఐ.టి. ఖాతా తెరిచేందుకు సంబంధిత కార్యాలయం టాన్ నంబర్, చిరునామా,ఈ-మెయిల్, కార్యాలయం తరుపున అధికారిక వ్యక్తుల పాన్ కార్డు నకలు ప్రతి జతపరచవలసి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల సబ్-రిజిస్ట్రార్ ప్రియాంక, వివిధ మండలాల తహశిల్దార్లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధ దంపతులకు చేయూతనిచ్చిన చేయూత స్వచ్ఛంద సంస్థ



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఫిబ్రవరి 17** రామకృష్ణపూర్ పట్టణానికి చెందిన అటకపురం రాజం రాజేశ్వరి వృద్ధ దంపతులకు చేయూత స్వచ్ఛంద సంస్థ చేయూతనిచ్చింది. కాసిపేట వన్ గని కార్మికులు ఉద్యోగుల ఆధ్వర్యంలో కొంత చిల్లర సామాను మరియు 25 కిలోల రైస్ బ్యాగ్ వృద్ధురాలుకి ఒక చీరను అందించారు. మానవ దృక్పథంతో ప్రతి ఒక్కరు వృద్ధ దంపతులను ఆదుకోవాలని చేయూత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు ఆడెపు రవీందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అంకం రాయమల్లు ప్రచార కార్యదర్శి ముఖ్య ప్రవీణ్ సభ్యులు షకీల్ వెంకటేష్, దాసరి శ్రావణ్ కుమార్ లు పాల్గొన్నారు.

# సిఐటియు లో చేరిన సివిల్ కాంట్రాక్టు కార్మికులు

## -కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించిన సిఐటియు నాయకులు



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గం రిపోర్టర్ ఫిబ్రవరి 17:** మంచిర్యాల జిల్లా మందమర్రి డివిజన్ పరిధిలో పనిచేస్తున్న మందమర్రి సివిల్ కాంట్రాక్టు కార్మికులు సిఐటియు పోరాటాలకు చైతన్యవంతులై యూనియన్ లో చేరగా వారికి కండువాలు కప్పి యూనియన్ లోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్న కాంటాక్ట్ కార్మికుల బతుకులు మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కార్మికుల కనీస వేతనాలు, పని భద్రత, హక్కులను కల్పించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కాకుండా, ఉన్న హక్కులను కూడా హరించే పద్ధతిలో చట్టాలను మార్చి నాలుగు లేబర్ కోడ్ ల రూపంలో కార్మికులను పూర్తిగా కార్పొరేట్లకు కట్టు బానిసలు చేసే విధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. దీని ఫలితంగా కార్మికుల కొనుగోలు శక్తి లేక దేశ ఆర్థిక వ్యవస్థే కుదేలయ్యే పరిస్థితులు ఏర్పడుతున్న పాలకులు అవేవీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారన్నారు . అలాగే సింగరేణి మనుగడకు, ఉత్పత్తిలో కీలకపాత్ర వహిస్తున్న కాంట్రాక్టు కార్మికుల బతుకులలో మాత్రం సింగరేణి యాజమాన్యం వెలుగులు నింప లేక పోతుందని చేసిన అగ్రిమెంట్ అంశాలను అమలు చేయడంలో గాని, వేతనాలు పెంచడంలో గాని పూర్తిగా విఫలమవుతుందన్నారు . కార్మికులు ఈ పరిస్థితులను గమనించి కార్మికులంత ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని ఈ సందర్భంగా కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మంచిర్యాల జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్, ప్రజాతంత్ర నాయకులు సంకే రవి, ఎంప్లాయిస్ యూనియన్ బ్రాంచ్ అధ్యక్షులు సాంబార్ వెంకటస్వామి, నాయకులు కుమార్, శ్రీనివాస్, కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు శ్రీరాంపూర్ బ్రాంచ్ సహాయ కార్యదర్శి కాజీపేట రాజేశం,ఎస్ సి కె ఎస్- సి ఐ టి యు మందమరి బ్రాంచ్ అధ్యక్షులు రమేష్, నాయకులు తిరుపతి, చంటి, సివిల్ కార్మికులు వెంకటేష్, హిమామ్, ఈ.శ్రీనివాస్, ఆర్. శ్రీనివాస్, సందీప్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# భూకబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోండి

## -హనుమకొండ కలెక్టర్ కు నాగారం గ్రామస్తుల మొర



**ప్రజాబలం ప్రతినిధి హనుమకొండ జిల్లా ఫిబ్రవరి17:** హనుమకొండ జిల్లా పరకాల మండలం నాగారం గ్రామ శివారులో ఉన్న భూముల్లో అక్రమంగా బావులు, బోర్లు వేసి కొంతమంది భూకబ్జాదారులు వరి సాగు చేస్తున్నారని అట్టివారిపై సత్వర చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ను నాగారం గ్రామస్తులైన పసుల కమలాకర్,పసుల శ్రీనివాస్, పసుల సంపత్ ఒక ప్రకటనలో కోరారు. నాగారం శివారులో గల కంజేరువు,ఎర్రకుంట శిఖం భూముల్లో నాగారం,వెంకటాపురం కు చెందిన కొంతమంది అక్రమంగా పంట సాగు చేస్తున్నారని వారు ఆరోపించారు. చెరువు, కుంటల శిఖం భూముల్లో అక్రమంగా బావులు తవ్వి, బోర్లు వేసి బోర ఎత్తున వరి సాగు చేస్తున్నారని వారు పేర్కొన్నారు.కాకతీయుల కాలం నాటి దిగుడు బావిని పసుల మహేందర్ అనే వ్యక్తి ఆక్రమించుకొని సుమారు నాలుగు ఎకరాల భూమిని సృష్టించుకుని అక్రమ సాగు చేస్తున్నాడని వారు ఆ ప్రకటనలో దుయ్యబట్టారు.ఆయా శివారులలో సుమారుగా 30 ఎకరాల శిఖం భూములను ఆక్రమించుకొని పసుల మహేందర్ తో పాటు కొంతమంది భూకబ్జాదారులు యదేచ్ఛగా సాగు చేస్తున్నారని వారు అన్నారు.ఇలాంటి వ్యక్తుల వల్ల చెరువులు, కుంటలు కనుమరుగు అవుతున్నాయని, వాటిని తక్షణమే కాపాడి గ్రామ స్వరాజ్యానికి బాటలు వేయాలని వారు అన్నారు.అక్రమంగా భూములను ఆక్రమించుకొని యదేచ్ఛగా సాగుచేస్తున్న ఆయా వ్యక్తులపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను వారు ఆప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# దివ్యాంగులకు సహాయకంగా ఉపకరణాల పంపిణీకి చర్యలు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి 17 :** జిల్లాలోని దివ్యాంగులకు ఉపయోగపడే విధంగా జిల్లా మహిళ,శిశు, దివ్యాంగులు,వయోవృద్ధుల సంక్షేమశాఖ,అలింకో సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో సహాయ ఉపకరణములను ఉచితంగా పంపిణీ చేసేందుకు అర్హులైన వారిని ఎంపిక చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు.సోమవారం జిల్లా కేంద్రంలోని మైనార్టీ ఫంక్షన్ హాల్లో జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్,అలింకో సంస్థ ప్రస్తేటిస్ట్ ఆర్థోటిస్ట్ వైద్యులు డాక్టర్ సునీత సుభాదర్శిని దాస్ లతో కలిసి 4 రకాల వైకల్యాలు కలిగిన దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు పంపిణీ చేసేందుకు అర్హుల ఎంపిక కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...దివ్యాంగత్వ శాతం,అర్హతను బట్టి దివ్యాంగులకు అవసరమైన సహాయ ఉపకరణాలు అందించడం జరుగుతుందని తెలిపారు.దివ్యాంగులు ఈ కార్యక్రమానికి హాజరై వారి వివరాలు నమోదు చేసుకున్నారని,ఎంపిక ప్రక్రియ పూర్తి అయిన తరువాత అలింకో సంస్థ ద్వారా వారికి కావలసిన ఉపకరణములు త్వరలోనే అందజేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ శిబిరంలో దివ్యాంగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భోజనం,మజ్జిగతో పాటు త్రాగునీరు, హెల్ప్డెస్క్, రిజిస్ట్రేషన్ కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ నెల 18వ తేదీన చెన్నూర్ పట్టణంలోని మైనార్టీ ఫంక్షన్ హాల్,బెల్లంపల్లి, తాండూర్,కాసిపేట,నెన్నెల, భీమిని,కన్నెపల్లి,మందమర్రి రూరల్ / అర్బన్ ప్రాంతాల వారికి ఈ నెల 19వ తేదీన బెల్లంపల్లి పట్టణంలోని పద్మశాలి భవన్ సమీపంలో గల సింగరేణి కళావేదిక, లక్షెట్టిపేట,దండేపల్లి, జన్నారం మండలాల వారికి ఈ నెల 20వ తేదీన లక్షెట్టిపేట మండల కేంద్రంలోని రైతు వేదిక (వ్యవసాయ మార్కెట్ యార్డు)లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. శారీరక దివ్యాంగులకు బ్యాటరీ ఆపరేటెడ్ ట్రైసైకిల్, మూడు చక్రాల రిక్షా,వీల్ చైర్, చంక కర్రలు,చేతి కర్రలు, బదిరులకు(మూగ,చెవిటి) శ్రవణ యంత్రాలు,అంధులకు ప్రత్యేక మొబైల్ ఫోన్లు,చేతి కర్రలు, మానసిక దివ్యాంగులకు ప్రత్యేక కిట్లు అందించడం జరుగుతుందని తెలిపారు.నిర్ణీత తేదీలలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఐ.సి.డి.ఎస్. మంచిర్యాల ప్రాజెక్టు సి.డి.పి.ఓ. విజయలక్ష్మి, సూపర్వైజర్స్,అలింకో సంస్థ ప్రతినిధులు, ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి ఎండి. ఫర్జానా బేగం, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఆనంద్, సఖి సిబ్బంది, డి. హెచ్.ఈ.డబ్ల్యు.చైల్డ్ లైన్ సిబ్బంది,సంబంధిత అధికారులు,దివ్యాంగులు పాల్గొన్నారు.

# మహిళా మార్ట్ ప్రత్యేకత చాటే విధంగా ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## సుస్థిర జీవనోపాధి లక్ష్యంగా మహిళా మార్ట్ ఏర్పాటు ఉండాలి

## సీక్వెల్ రోడ్డులోని మహిళా మార్ట్ ఏర్పాటు చేయు భవనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 17 (ప్రజాబలం)** ఖమ్మం మహిళా మార్ట్ ప్రత్యేకత చాటి చెప్పే విధంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు జిల్లా కలెక్టర్, సీక్వెల్ రోడ్డులో మహిళా మార్ట్ ఏర్పాటు చేయు భవనాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి పరిశీలించి చేయవలసిన ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మహిళా మార్ట్ ముందు పార్కింగ్ ఉండే విధంగా ఏర్పాట్లు చేయాలనీ, స్లైడింగ్ గేట్ ఏర్పాటుచేయాలని, మహిళా మార్ట్ కు ఆకర్షణీయంగా పెయింటింగ్ వేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు మొదటిసారిగా మహిళల చేత రిటైల్స్ స్పేస్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మహిళా మార్ట్ విజయవంతంగా లాంచ్ అయిన తర్వాత ఖమ్మం నగరంలో మరి కొన్ని ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు మహిళా మార్ట్ లో స్వశక్తి మహిళా సంఘాలచే తయారుచేసిన పదార్థాలు, వస్తువులు విక్రయించడం జరుగుతుందని, ఉత్పత్తుల వివరాలు తయారీ విధానం అమ్మే మహిళ స్టోరీనీ డాక్యుమెంట్ చేస్తూ ప్రదర్శించా లని అన్నారు ఖమ్మం జిల్లా బ్రాండింగ్ వచ్చేలా చూడాలని, ప్రైవేట్ షాపింగ్ మాల్స్ లో అనుసరిస్తున్న మోడల్ లను పరిశీలించి మహిళ మార్ట్ ప్రత్యేకతగా ఉండేలా తయారు చేయాలని, ఖమ్మం జిల్లాలోని స్వశక్తి మహిళా సంఘాల ద్వారా తయారు చేయబడే వస్తువులకు మంచి మార్కెటింగ్ మన మహిళా మార్ట్ ద్వారా అందించి అధిక ఆదాయం సంపాదించేలా చూడాలని అన్నారు. మార్చి మొదటి వారంలోగా మహిళా మార్ట్ గ్రౌండ్ అయ్యే విధంగా మన కార్యాచరణ ఉండాలని కలెక్టర్ తెలిపారు మహిళా సంఘాల ద్వారా లాభదాయకంగా నడిచే యూనిట్లపై ప్రచారం కల్పించాలని అన్నారు. మహిళా మార్ట్ లో మహిళా సంఘాల ద్వారా తయారు చేసే పదార్థాలకు బ్రాండింగ్ కలిగించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి వస్తువుపై మేడ్ ఇన్ ఖమ్మం స్టిక్కరింగ్ ఉండాలని, పదార్దాల బ్రాండింగ్ పెంచేందుకు ప్రయత్నించాలని అన్నారు మహిళా మార్ట్ కు అవసరమైన నిధులను డి.ఆర్.డి.ఓ. ద్వారా రెండు రోజులలో అందించడం జరుగుతుందని పనులు నాణ్యతగా చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. కాంపౌండ్ వాల్, బ్రిక్ వర్క్, వైట్ సర్ఫేస్ వచ్చే సోమవారం నాటికల్లా పూర్తి చేసి పెయింటింగ్ చేసే విధంగా సిద్ధం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ. సన్యాసయ్య, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ ఫిబ్రవరి 17 :** ఎన్నో అవమానాలను ఎదుర్కొని తెలంగాణ ప్రజలను ఏకం చేసి మహా ఉద్యమాన్ని నడిపి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించిన మహా నాయకుడు కేసీఆర్ అని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పాదం శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని గాంధీ చౌక్ లో కేసీఆర్ జన్మదిన సంబరాలను కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా అయన నాయకులతో కలిసి మాట్లాడుతూ...రైతులతో పాటు అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసమే పాటు బడ్డారన్నారు.కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అగ్రగామిగా నిలిచిందన్నారు. అలాంటి మహా నేతకు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు బతకాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చుంచు చిన్నయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్,యూత్ అధ్యక్షులు అంకతి గంగాధర్, చాతరాజు రాజన్న,పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిజ్ఞాస రాష్ట స్థాయి ప్రదర్శనకు లక్షెట్టిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ఎంపిక



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ ఫిబ్రవరి 17 :** కళాశాల విద్యా కమీషనర్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు పరిశోధన విలువలు పెంపొందించే లక్ష్యంతో నిర్వహించిన జిజ్ఞాస స్టూడెంట్ స్టడీ ప్రాజెక్ట్ లో లక్షెట్టిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు తెలుగు మరియు గణితం విభాగాల నుండి పరిశోధన ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు ఎంపిక అయ్యాయి. మొదట విద్యార్థులు ఎంచుకున్న అంశంపై ప్రాజెక్టును సిద్ధం చేసి పి.పి.టి.ద్వారా వివరిస్తున్న వీడియోలను రాష్ట్ర స్థాయి సెలక్షన్ కమిటీకి పంపగా తెలుగు గణితం ఉత్తమ ప్రాజెక్టు లుగా ఎంపికయ్యాయి.కాగా ఎంపికైన ప్రాజెక్టులు వచ్చేనెల రాష్ట్ర స్థాయిలో యూనివర్సిటీ ప్రొఫెసర్ల ముందు ప్రదర్శించ వలసి ఉంటుంది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా. సంతోష్ మహాత్మా జిజ్ఞాస కో ఆర్డినేటర్ జాడి శంకరయ్య విద్యార్థులను అభినందించారు.కాగా తెలుగు ప్రాజెక్ట్ కి అధ్యాపకుడు డా తన్నీరు సురేష్ గణిత ప్రాజెక్ట్ కు అద్యాపకురాలు స్వప్న సూపర్ వైజర్లుగా వ్యవహరించారు. విద్యార్థులు శైలజ,విజయ్, శ్రీనివాస్,లక్ష్మి,తిరుపతమ్మ,తెలుగు సాయి,వర్షిణి,రజని,లక్ష్మి, శ్రీనాథ్ లు గణితం ప్రాజెక్ట్ లను తయారు చేసారు.ప్రాజెక్టు విద్యార్థులకు కళాశాల బోధన బోధనేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మేకల మల్లిబాబు యాదవ్ చిత్తారు సింహాద్రి యాదవ్



**ఇల్లందు ప్రతినిధి ఫిబ్రవరి 17 (ప్రజాబలం)** ఇల్లందు నియోజకవర్గ%శీ% సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామానికి చెందిన రెడ్డి బోయిన తిరుపతిరావు మల్లిక ల కూతురు శ్రీహారిక సతీష్ యాదవ్ ల వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ లు పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి హాజరైన యాదవులు జిల్లాలో యాదవ సంఘాల గ్రూపుల రకాలు గురించి చర్చించగా అఖిల భారత యాదవ మహాసభ 1924లో యాదవ మేధావులతో స్వాతంత్రం రాకముందే ఏ సంఘాలు పుట్టకముందే కేవలం అఖిల భారత యాదవ మహాసభ ఒక్కటే స్థాపించబడిందని, కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ఎక్కడ చూసినా విస్తరించిందని అఖిల భారత యాదవ మహాసభ జండా క్రింద ఈనాడు ఉత్తర భారత దేశంలో ప్రభంజనం సృష్టిస్తున్నాయని, భారతదేశాన్ని ప్రభావితం చేస్తున్నాయని, మంత్రులు ముఖ్యమంత్రులు కేంద్ర మంత్రులుగా పని చేశారని, అయితే ఈనాడు కొంతమంది స్వార్థం కోసం కొత్త సంఘాలు పెట్టుకుంటున్నారని ఒకప్పుడు వాళ్లు కూడా అఖిల భారత యాదవ మహాసభ జెండా కిందనే తిరిగారని, ఏదో ఒక రోజు మళ్ళీ ఆ జెండా కిందికే రావాల్సిన అవసరం ఉంటుందని నాయకులు వ్యాఖ్యానించారు అఖిల భారత యాదవ మహాసభను అవహేళన చేయాలని ప్రయత్నిస్తే దానికి తగిన మూల్యం కూడా చెల్లించక తప్పదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఇమ్మడి తిరుపతిరావు బండారు ప్రభాకర్, పుట్ట ఉపేందర్, దేగల ఉపేందర్ మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటేశ్వర్లు, దాసరి వెంకటేశ్వర్లు దాసరి లింగమల్లు, మారబోయిన రాము యాదవ్, మద్దె బోయిన రమేష్ మరియు ఇతర యాదవ సంఘం నాయకులు బంధువులు తదితరులు పాల్గొన్నారు

# నేడు తూప్రాన్ లో సేవాలాల్ జయంతి ఉత్సవాలు

## తూప్రాన్ ఉత్సవాలలో పాల్గొననున్న మాజీ ఎమ్మెల్యే.....

## కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులే......




**మెదక్ జిల్లా ఫిబ్రవరి 17ప్రాజబలం ప్రతినిధి :-** మెదక్ జిల్లా తూప్రాన్ మండల కేంద్రంలోని సంత శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలు మంగళవారం తూప్రాన్ మునిసిపాలిటీ ఆవరణలో నిర్వహిస్తున్నామని అలాగే భోగ్ బండారు కార్యక్రమం శోభాయాత్ర మున్సిపాల్టీ ఆవరణ నుంచి పోలీస్ స్టేషన్ వరకు ఉంటుందని ఈ కార్యక్రమానికి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి , మాజీ ఫారెస్ట్ డెవలప్మెంట్ చైర్మన్ బూరుగుపల్లి ప్రతాపరెడ్డి మరియు రాజకీయ పార్టీలకు అతీతంగా , పాల్గొననున్నారని లంబాడి ఐక్యవేదిక మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్ తెలిపారు నాయకులు మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను అదిరోహించాలి

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు రాధికా గుప్తా



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఫిబ్రవరి 17:** ప్రభుత్వం అందించే నాణ్యమైన ప్రమాణాలతో కూడిన విద్యను మహిళ విద్యార్థులు అందిపుచ్చుకొని లక్ష్యాలను ఏర్పరచుకొని ఆ దిశగా మార్గాన్ని ఎంచుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు రాధికా గుప్తా తెలిపారు.

శామీర్ పేట్ లో నిర్వహిస్తున్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ, పిజి మహిళా కాలేజీ జగద్గిరిగుట్ట మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు రాధికా గుప్తా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ విద్యార్థులు తమకంటు లక్ష్యాలను ఏర్పరచుకొని ఆ దిశగా మార్గలను ఎంచుకొని లక్ష్యాలను చేరుకోవాలని తెలిపారు. అదనపు కలెక్టరు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కాలేజీని తనిఖీ చేసారు. విద్యార్థులు చేసిన పరిశోధనలను అదనపు కలెక్టరు పరిశీలించారు. కాలేజీలో మౌళిక వసతులు సరిగా ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు సరిపడా కంప్యూటర్లు, ల్యాప్ టాప్ లు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. మెను ప్రకారం భోజనం అందుతుందా అని అడిగి తెలుసుకున్నారు. మెను చార్ట్, కాలేజీలోని వంట శాల, స్టోర్ రూమ్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ వెల్ఫేర్ అధికారి వినోద్ కుమార్, కళాశాల ప్రిన్సిపల్ ఇష్రత్, తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ ఫిబ్రవరి 17 :** లక్షెట్టిపేట మండలం వెంకట్రావుపేట ఎక్స్ రోడ్డు వద్ద బైక్ అదుపుతప్పి కిందపడి నూర శేఖర్ 32సంవత్సరాల యువకుడు మృతి చెందడం జరిగింది. మృతుడు మందమర్రి మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన వాడు. మృతుడు నిన్న కడెం మండలంలో బంధువుల అంతక్రియలకు హాజరై తిరిగి తన హెూండా బైకును నడుపుకుంటు వస్తుండగా వెంకట్రావుపేట ఎక్స్ రోడ్డువద్ద అడవి పంది అడ్డురావడంతో అది తప్పించబోయి రోడ్డుపై పడిపోగా తలకు గాయమైంది. స్థానికులు గమనించి 108 వాహనంలో ఆసుపత్రికి తరలించగా మంచిర్యాల లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నిన్న సాయంత్రం చనిపోవడం జరిగింది. మృతుని భార్య నూరు అనూష పిర్యాదు మేరకు ఎస్సై-2 రామయ్య కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయడం జరుగుతుందని లక్షెట్టిపేట ఎస్సై పి.సతీష్ తెలుపారు.

# మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్




**ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 17 (ప్రజాబలం)** ఖమ్మం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి ఉద్యమ నేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినం సందర్భంగా ఈరోజు మమత హాస్పిటల్ నందు కేక్ కటింగ్ మరియు రక్తదాన శిబిరం ఏర్పాటు చేయనైనది కేసీఆర్ పుట్టినరోజు వేడుకల్లో పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం కేసీఆర్ 35 పార్టీలను ఏకం చేశారు తెలంగాణ రాష్ట్రం కోసం ఒక్కడిగా బయలుదేరి రాష్టాన్ని సాధించారు 2023లో తెలంగాణ ప్రజలు కొంచెం తికమక్క పడ్డారు,ఇప్పుడు ప్రజలకు అర్థమైంది బీఆర్ఎస్ గురుకుల పాఠశాలలో కొన్ని వేల అప్లికేషన్లు వచ్చేవి కాంగ్రెస్ పాలనలో సరైన సదుపాయాలు లేక దుర్భరమైన పరిస్థితిలో ఉన్నారు కేసీఆర్ కు పేరు రాకూడదని కేసీఆర్ కట్టిన అంబేద్కర్ విగ్రహం దగ్గర గేట్లు ఓపెన్ చేయట్లేదు కేసీఆర్ కట్టిన సెక్రటేరియట్లో రాత్రిపూట వర్క్ చేస్తున్నారు తెలంగాణ ఉద్యమ సమయంలో స్ఫూర్తినిచ్చిన తెలంగాణ తల్లి విగ్రహ రూపాన్ని మార్చారు కాంగ్రెస్ పాలనలో పేర్లు మార్పు తప్పితే ప్రజల జీవితాల్లో మార్పు రాలేదు తెలంగాణ సమాజం ఆలోచిస్తున్నారు జరిగిన పొరపాటు కు చింతిస్తున్నారు14 నెలల్లోనే కేసీఆర్ పాలన కోరుకుంటున్నారు తెలంగాణ ప్రజలు కెసిఆర్ లాంటి పరిపాలన దక్షకుని కోరుకుంటున్నారు.అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న ప్రజల కోసమే బీఆర్ఎస్ పార్టీఎక్కడ ఉన్నా ప్రజల గుండెల్లో కేసీఆర్ ఉన్నారు.కేటీఆర్ నాయకత్వంలో ఐటి రంగంలో తెలంగాణ రాష్ట్రం అద్భుతంగా ముందుకు పోయింది లంగచర్ల గిరిజన రైతులకు కేటీఆర్ అండగా నిలిచారు కాంగ్రెస్ పాలనలో మిర్చి రైతులకు గిట్టుబాటు ధర లేదు.రుణమాఫీ అరకొరక చేశారు.రైతుల పండించిన ఏ పంటకు కాంగ్రెస్ పాలనలో గిట్టుబాటు ధర లేదు 420హామీలు ఆరు గ్యారెంటీలు ఏ ఒక్కటి కూడా సరిగ్గా అమలు కాలేదు.ప్రజల ఆశపడి ఓటు వేశారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు నిలదీయాలి కెసిఆర్ సక్కగా నిలబడుదు కాదు తెలంగాణ సమాజాన్ని చక్కగా నిలబెట్టిండు.కేసీఆర్ ఆయు రారోగ్యాలతో నూరేళ్లు జీవించి తెలంగాణ సమాజం కోసం పాటుపడాలని కోరుకుంటున్నాను ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు,మాజీ డీసీసీబి చైర్మన్ కూరాకుల నాగభూషణంసీనియర్ నాయకులు ఆర్ జె సి కృష్ణ టేకులపల్లి సొసైటీ చైర్మన్ బీరెడ్డి నాగచంద్రారెడ్డి మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,జిల్లా మైనారిటీ అధ్యక్షుడు తాజుద్దీన్ మండల అధ్యక్షుడు వీరునాయక్ మహిళా అధ్యక్షురాలు కొల్లు పద్మ,ప్రచార కార్యదర్శి షకీనా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు రక్తదానం చేసిన వారిలో పిన్ని కోటేశ్వరరావు బొమ్మెర రామ్మూర్తిపల్లి ఉపేందర్ మాతంగి అనిల్ పోటు శరత్ మిరియాల రమేష్ మున్నా చంటి వెంకట్ తదితరులు పాల్గొన్నారు




# ప్రజా సమస్యలను సత్వర పరిష్కారించాలి



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఫిబ్రవరి 17:** జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను లా ఆఫీసర్ చంద్రావతి, డిఆర్ఓ హరిప్రియల తో కలిసి మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్వీకరించారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ( 77 ) ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టరు సూచించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.


# ప్రజావాణి వినతుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి


## -హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య



**ప్రజాబలం ప్రతినిధి హనుమకొండ జిల్లా ఫిబ్రవరి17:** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన వినతుల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య,అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి,డీఆర్వో వై.వి.గణేష్ వినతులను స్వీకరించారు.ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 70 వినతులను ప్రజలు సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ప్రజలు అందించిన వినతులను వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో విద్యాలత,డీఆర్డీవో శ్రీను, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జీ ఎచ్ ఎమ్ సి కమీషనర్ ఎలాంబర్తి ని కలిసి వినతి పత్రం ఇచ్చిన సతీష్‌గౌడ్





GHMC

Greater Hyderabad Municipal Corporation

Grievance Acknowledgement

Date : 17-02-2025

Department : Sanitation - Others

Grievance Mode : Praja Vani

Ward : GOSHA MAHAL

Dear Mr/Mrs satish goud,

Your Grievance regarding Sanitation - Others has been registered with Grievance ID 1702255123040 and will be shortly attended by Dr. N. Venkata Ramana-AMOH(8247262358) .

Present Status : Open

Gist of Complaint: removal of dumping yard in isamia bazar goshamahal gunfoundry-reg

Thank You

INCHARGE

Please visit www.ghmc.gov.in, MYGHMC Mobile App or call 040-21111111, Dial 100 for status Updates

**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:**సోమవారంనాడు జీహెచ్ఎంసీ ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జీ ఎచ్ ఎమ్ సి కమీషనర్ ఎలాంబర్తి ని కలిసి గోషామహల్ నియోజకవర్గం గంఫౌంౖడి డివిజన్ ఈసమియా బజార్ లో వున్న డంప్ యార్డ్ ను తొలగించాలని లేని పక్షములో డస్ట్ బిన్ డబ్బాలను ఏర్పాటు చేయాలనీ వినపించిన వెంటనే సంబంధిత అడిషనల్ కమీషనర్ ని వెళ్లి ఇన్స్పెక్షన్ చేసి తగు చర్యలు తీసువాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది అని తెలిపిన బద్దం సతీష్ గౌడ్ కన్వీనర్ గోషామహల్ నియోజకవర్గం డెవలప్మెంట్ ఫోరమ్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. రాధా క్రిష్ణ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది

# తెలంగాణ జాతిపిత కె.సి.ఆర్ జన్మదిన సంబురాలు



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 17 ఫిబ్రవరి 2025**తెలంగాణ జాతి మొత్తం ప్రజలను జాగృతం చేసిన జననేత, దశాబ్దాల స్వరాష్ట్ర కలలను సాకారం చేసిన జాతిపిత, పదేళ్ల పాలన స్వర్ణయుగంగా పాలించిన, ప్రతి పథకం దేశానికే ఆదర్శంగా, రూపకల్పనలో వినూత్నంగా, ఆచరణలో అద్వితీయంగా, అమలులో విప్లవాత్మకంగా విరజిల్లిన రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి భారత రాష్ట్ర సమితి పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన శుభ సందర్భముగా మణికొండలోని పంచవటి కాలనీ రోడ్ నెంబర్ 10 లో గల శివాలయంలో పూజా, పైప్ లైన్ రోడ్ లో ఉన్న రేణుక ఎల్లమ్మ గుడి దగ్గరలో టపాకాయలు పేల్చడం, కేక్ కటింగ్, మిఠాయితో కూడిన అన్న ప్రసాద వితరణ గావించడమైనది, ఇట్టి కార్యక్రమాలలో మణికొండ స్థానిక ప్రజానీకం, పార్టీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు సీతారాం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, పట్లోళ్ల రూపా రెడ్డి, అందె లక్ష్మణ్ రావు, ఉపేందర్నాథ్ రెడ్డి, గోరుకంటి విఠల్, ఏర్పుల శ్రీకాంత్, సంఘం శ్రీకాంత్, బుద్దోలు బాబు, బండమీది మల్లేశ్, రాఘవేందర్, మాల్యాద్రి నాయుడు, రాజేంద్ర ప్రసాద్, రామసుబ్బా రెడ్డి, భాను చందర్, షేక్ ఆరిఫ్, సందీప్, దిలీప్, యాలాల కిరణ్ శ్రీబాబు, సుమనళిని, బొడ్డు శ్రీధర్, జై, మహేశ్, రాజు, జైరమేష్, మంజు, రవి సాగర్, రేఖ, సంధ్య తది తరులు పాల్గొన్నారు.

# గీతంలో డిజిటల్ హ్యూమానిటీస్ పై అధ్యాపక వికాస కార్యక్రమం ప్రారంభం

## పాల్గొంటున్న గీతం మూడు ప్రాంగణాల అధ్యాపకులు,ఆకట్టుకుంటున్న నిపుణుల ప్రసంగాలు .... ప్రొఫెసర్ మాయా పూణే ఫ్లేమ్ విశ్వవిద్యాలయం.



**సంగారెడ్డి ఫిబ్రవరి 17 ప్రజ బలం ప్రతినిధి:** గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లో 'డిజిటల్ హ్యూమానిటీస్'పై నాలుగు రోజుల అధ్యాపక వికాస కార్యక్రమాన్ని సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ఆంగ్లం, ఇతర భాషల విభాగం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం, పాల్గొనేవారిని డిజిటల్ హ్యూమానిటీస్ యొక్క శక్తివంతమైన రంగానికి పరిచయం చేయడం, విద్యావేత్తలు, పరిశోధకుల మధ్య బలమైన బోధనా పద్ధతి, సంభాషణను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది.

కీలకమైన డిజిటల్ హ్యూమానిటీస్ లో సమకాలీన ధోరణులను అన్వేషించడానికి, వారి బోధన, పరిశోధన పద్ధతులను మెరుగుపరచడానికి అవసరమైన సాధనాలు, పద్ధతులతో వారిని సన్నద్ధం చేయడానికి ఈ కార్యక్రమం తోడ్పడుతోంది. వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ విభాగంలో పలు అంతర్దృష్టులు, నైపుణ్యాన్ని పంచుకునేలా విభిన్న వక్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని, గీతం అధ్యాపకులకు మార్గదర్శనం చేస్తున్నారు.

ప్రారంభ కార్యక్రమంలో పూణేలోని ఫ్లేమ్ విశ్వవిద్యాలయం నుంచి ప్రొఫెసర్ మాయా కీలక ప్రసంగం చేశారు. 'భారతదేశంలో కొత్త చరిత్రను గుర్తించడం: డిజిటల్ ఆర్కైవ్స్, పబ్లిక్ హిస్టరీ'పై లోతైన అవగాహనను కల్పించడమే గాక, భారతదేశంలో డిజిటల్ హ్యూమానిటీస్ యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. నిశాంత్ షాను ఉటంకిస్తూ, 'దేశంలో డిజిటల్ ఆధునికత విస్తృతంగా వైవిధ్య భరితంగా, అసమానంగా వస్తున్న నేపథ్యంలో జీవన పరిస్థితులు, శ్రమ, భాష ఎలా వేగంగా మారుతున్నాయో ప్రశ్నించడానికి, వాటి మ్యాప్ చేయడానికి డిజిటల్ హ్యూమానిటీస్ ను ఒక అవకాశంగా చూడాలి' అని ఆమె పేర్కొన్నారు. మౌలిక సదుపాయాలను చర్చించడంలో, దాని చుట్టూ ఉన్న చర్చను తిరిగి మానవీకరించడంలో డిజిటల్ హ్యూమానిటీస్ ద్వంద్వ పనితీరును ప్రొఫెసర్ మాయ వివరించారు. మానవీయ శాస్త్రాలు, డిజిటల్, డేటా యొక్క భావనలు, ఈ రంగంలో డిజిటల్ ఆర్కైవ్ ల కీలక పాత్రను చర్చించారు. డిజిటల్ సాధనాల లభ్యతను నొక్కి చెబుతూ, అవి డిజిటల్ ఆర్కైవ్ ల సృష్టిని ఎలా సులభతరం చేస్తాయో, పరిశోధకులు, విద్యావేత్తలను ఎలా శక్తివంతం చేస్తామో డాక్టర్ మాయ వివరించారు.



ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆంగ్ల విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్ డాక్టర్ డీ.ఆర్.పీ. చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. సదస్యులను స్వాగతించి, అతిథికి మొక్కను బహుకరించారు. గీతం మూడు ప్రాంగణాల నుంచి వచ్చిన అధ్యాపకులంతా ఈ అధ్యాపక వికాస కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొనాలని ప్రోత్సహించారు. ఆంగ్లం, ఇతర భాషల విభాగాధిపతి డాక్టర్ సయంతన్ మండల్ ఈ కార్యక్రమ భావన, లక్ష్యాలను వివరించారు.

మరో మూడు రోజుల పాటు కొనసాగే ఈ కార్యక్రమంలో న్యూఢిల్లీలోని ఆసియా ఆర్ట్ ఆర్కైవ్ నుంచి డాక్టర్ నూపూర్ దేశాయ్ 'డిజిటల్, ఆర్కైవింగ్'పై, గీతం అధ్యాపకులు డాక్టర్ సయంతన్, డాక్టర్ జోంధలే రాహుల్ హిరామాన్ లు 'క్రిటికల్ డిజిటల్ హ్యూమానిటీస్'పై, ఐఐటీ ఇండోర్ ప్రొఫెసర్ నిర్మలా మీనన్ 'బోధన, పద్ధతి' గురించి చర్చించనున్నారు.

# కృషి, పట్టుదల, క్రమశిక్షణ విజయానికి సోపానాలు

## కష్టపడి బాగా చదువుకొని బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం





**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఫిబ్రవరి 17:**అనుకున్నవిధంగా, అనుకూలంగా పరిస్థితులు లేకున్నప్పటికి చదువును నిర్లక్ష్యం చేయకుండా, మీరు ఏర్పరచుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి కష్టపడి బాగా చదువుకొని బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని పదవ తరగతి విద్యార్థినులకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం విద్యార్థులకు హితవు తెలిపారు.

సోమవారం మేడ్చెల్ మండలంలోని కిష్టాపూర్ లో ఉన్న తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్ / జూనియర్ కాలేజీ (బాలికలు)ని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం తనిఖీ చేసారు.ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ఉన్నత స్థాయికి చేరుకోవడానికి ఇది మొదటి మెట్టు అని, పరిస్థితులు ఎలా ఉన్నప్పటికి కష్టపడి చదువుకోవాలని, చదువే మంచి భవిష్యత్తును అందిస్తుందని పదవ తరగతి విద్యార్థినులకు సూచించారు. కృషి, పట్టుదల, క్రమశిక్షణతో పదవ తరగతిలో విజయం సాధించి భవిష్యత్తులో ఏమి చదవాలి అనే లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆదిశగా ముందుకు వెళ్లాలని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం విద్యార్థులకు తెలిపారు. పదవ తరగతిలోని ప్రతి విద్యార్థితో ముచ్చటించారు. భవిష్యత్తులో ఏమి చదువుతారని, ఏగ్రూపు తీసుకుంటారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తు విద్యకై అవసరమైన సలహాలను కలెక్టరు విద్యార్థులకు వివరించారు. కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని, విద్యతోనే భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు. సిలబస్ పూర్తైందా అని, రివిజన్ ఎలా జరుగుతుందని, స్కూల్లో వసతులు ఏలా ఉన్నాయని, భోజనం ఎలా ఉంటుందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భోజనశాలలో టేబుల్లు, కుర్చీలు విద్యార్థులకు సరిపడా ఏర్పాటు చేయాలని కలెక్టరు ప్రిన్సిపల్ కు సూచించారు. మెను ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నారని అడిగి తెలుసుకొని, మెను చార్టును పరిశీలించారు. ఈరోజు మెనులో ఏమి వండారని అడిగి, వంటలను పరిశీలించారు. స్కూలు కాలేజీ కలిపి మొత్తం ఎంత మంది విద్యార్థులున్నారని, ఇంటర్ లో ఏఏ గ్రూపులు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు.

స్కూల్ ప్రిన్సిపల్ లలిత, జోనల్ ఆఫిసర్ రజిత స్కూలులో ఉన్న మేజర్, మైనర్ రిపేర్లకు నిధులు కావాలని కలెక్టరు దృష్టికి తీసుకురాగా, కలెక్టరు పరిశీలించి కొత్త డ్రైనేజీ పైప్ లైన్, కూలిపోయిన ప్రహరీ గోడ నిర్మాణం, వసతి గృహం, స్కూలులోని ఫ్యాన్లు, లైట్లు, వైరింగ్ వంటి ఎలక్ట్రిసిటి మరమ్మత్తులు, టాయిలెట్ల రిపేర్లు, దోమల నివారణకు మెష్, ఫ్లోరింగ్ వంటి పనులకు అయ్యే ఖర్చుల అంచనాల ప్రతిపాదనలు పంపాలని సూచించారు. ఖాళీగా ఉన్న స్థలంలో మొక్కలను పెంచాలని కలెక్టరు సూచించారు.

ఈ కార్యక్రమంలో మేడ్చల్ తహాసీల్దార శైలజ, ఉపాధ్యాయులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### కృష్ణలంకలో అగ్ని ప్రమాదం

విజయవాడ కృష్ణలంకలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. కృష్ణలంకలోని నిర్మల శిశు భవన్ వద్ద మూడు పోర్షన్ల తాటాకుల ఇల్లు అగ్నికి ఆహుతి అయింది. ఆదివారం రాత్రి 12:30 గంటల సమయంలో ఘటన జరిగినట్లు సమాచారం. మూడు పోర్షన్ లలో ఒక కుటుంబం అద్దెకు ఉంటుండగా ఆ ఇంట్లో తొలుత అగ్నిప్రమాదం జరిగింది. ఆ మంటలు క్రమేనా మిగతా రెండు పోర్షన్లకు సైతం అంటుకోవడం వలన మంటలు చెలరేగి ప్రమాదం జరిగింది. సంఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది గంటపాటు శ్రమించి ఫైర్ ఇంజన్ సహాయంతో మంటలను అదుపు చేశారు. మూడు పోర్షన్లలోని సామాన్లు దగ్ధమయ్యాయి ప్రాణ నష్టం జరుగ లేదు.

## నాలాలపై పైకప్పులు ఉన్న దగ్గర హేవీ వెయికల్స్ అధిక లోడు లారీలను అనుమతించవద్దు

# గోషామహల్ సీపీయం జోన్‌కన్వీనర్ పీ.నాగేశ్వర్



**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:**గోషామహల్ నియోజక వర్గంలోని చాక్నావాడి నాలాకప్పు తరుచు కూలడం సర్వసాధారణమయిపోయినది.ఈ నాలా పై కప్పుపై ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.సంబంధిత అధికారులు కాంట్రాక్టర్లతో కుమ్మకై నాణ్యతా లోపాలను పట్టించుకోక పోవడం ఇన్ని సార్లు కూలిన అధికారులపై చర్యతీసుకోకపోవడం అధికారులకు కాంట్రాక్టర్లకు మధ్య ఉన్న సంబంధం ఏమిటీ అని ప్రజలు అనుకుంటున్నారు.ఇంకో రకమైన ఆరోపణ చుట్టు పక్కల ఉన్న ట్రాన్స్‌పోర్ట్ ఓనర్లతో అధికారుల సత్సంబంధాలు మరియు ఆ చుట్టు పక్కల ఉన్న వ్యాపారవేత్తల ఒత్తిడికి లోంగి హేవి వేయికిల్స్ & అధిక లోడుగల లారీలను అనుమతించడం దేనికి నిదర్శనమని అడుగుతున్నారు ప్రజలు.స్వయానా సీఎం పరిధిలోఉన్న మంత్రిత్వశాఖ లోని ఈ విధంగా జరుగుతుంటే అధికారులు నిమ్మకు నిరెత్తనట్టు వ్యవహరిస్తున్నారు.ఈ సమస్యను గోషామహల్ నియోజక వర్గ స్థానిక ప్రజలు సీపీఎం పార్టీ దృష్ఠికి తీసుకెళ్ళాగా సీపీఎం గోషాయహల్ జోన్ కన్వీనర్ పా.నాగేశ్వర్ డిప్యూటీ కమీషనర్‌కు వినతి పత్రం ఇచ్చినారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గోషామహల్ నియోజక వర్గంలోని నాలాల పై కప్పు నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా చూడాలని నాలాలపై పైకప్పులు ఉన్న దగ్గర హేవీ వెయికల్స్ అధిక లోడు లారీలను అనుమతించవద్దని డియాండ్ చేశారు.లేని పక్షంలో గోషామహల్ సీపీయం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449 Email;prajaabalamnews@gmail.com